RNI No. APTEL/2008/23088

తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తులసి గోల్డ్ లోన్
ఫ్రాంచైజీ ఇవ్వబడును.
మీ సొంత బిజినెస్ కు అద్భుత అవకాశం
9247758597, 9666688146

EDITOR :BOORLA VENKATESHAN KARIMNAGAR VOLUME:18 ISSUE:129 MONDAY ,OCTOBER 19,2026 PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :129 సోమవారం, అక్టోబర్ 19, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

రష్యా ఇంధన కొనుగోళ్ల పై ఆంక్షల నుంచి భారత్‌కు తాత్కాలిక మినహాయింపు

60 రోజుల పాటు మినహాయింపు ఇస్తున్నట్టు ప్రకటించిన ట్రంప్ ప్రభుత్వం
భారత్ ఒక్కసారిగా మారడం కష్టమని అమెరికా వ్యాఖ్య
భవిష్యత్తులో టారిఫ్‌ల ముప్పు పూర్తిగా తొలగిపోలేదని సంకేతాలు



2

హెచ్-1బీ వీసాదారుల పై చేసిన ‘బానిసలు’ వ్యాఖ్యలపై వాన్స్ వివరణ

-నా మాటలు సరికావు, ఆ తప్పు తనదేనని అంగీకరించిన వైనం
-భారత్ నుంచి తీవ్ర అభ్యంతరం వ్యక్తమైన తర్వాత ఉపాధ్యక్షుడి స్పందన
-తన విమర్శ కంపెనీల విధానాలపైనే కానీ, ఉద్యోగులను ఉద్దేశించి కాదని స్పష్టీకరణ



2

ఉరుములు, మెరుపులతో తెలంగాణలో వర్షాలు..!

నేడు, రేపు పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ



తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణలోని పలు జిల్లాల్లో సోమవారం ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఉమ్మడి వరంగల్, రంగారెడ్డి, నల్గొండ, ఖమ్మం, మహబూబ్‌నగర్, హైదరాబాద్, కరీంనగర్ జిల్లాల్లో అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశం ఉందని స్పష్టం చేసింది. మంగళవారం, బుధవారాల్లో కూడా పలు జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. ఉత్తర తమిళనాడు, దక్షిణ కోస్తాంధ్ర మీదుగా ఏర్పడిన ఉపరితల మిగతా12లో

ఆకాశంలో ధరలు.. అగాధంలో బడ్జెట్..!



•సన్నబియ్యం ధరల పరుగులు..
సామాన్యుడికి గుబులు!
•పప్పులు, నూనెలు.. ప్రతిదీ భారమే!
•వాతావరణ మార్పుల ప్రభావం ఎంత?
•ఉచిత రేషన్ ఉన్నా.. అదనపు ఖర్చులకు పరిష్కారమేదీ?
•ధరల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి
•పండుగ ఆనందం ఖర్చులకే పరిమితం కావొద్దు!

పండుగ పూట పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక ఇబ్బందులు..!
ఆందోళనలో వినియోగదారులు

తెలంగాణ పత్రిక ప్రత్యేక కథనం :పండుగ వచ్చిందంటే ప్రతి ఇంట్లో ఆనందం వెల్లివిరియాలి. కొత్త బట్టలు, పిండి వంటలు, కుటుంబ సభ్యుల కలయికతో ఇల్లంతా సందడిగా ఉండాలి. కానీ ప్రస్తుతం నిత్యావసర వస్తువుల ధరలను చూస్తుంటే సామాన్య కుటుంబాల్లో పండుగ ఆనందం కంటే ఖర్చుల ఆందోళనే ఎక్కువగా కనిపిస్తోంది. ఒకవైపు కుటుంబ అవసరాలు.. మరోవైపు పెరుగుతున్న ధరలు.. వెరసి మధ్యతరగతి, పేద కుటుంబాల నెలవారీ బడ్జెట్ తలకిందులవుతోంది. బియ్యం కొనాలన్నా, పప్పులు తెచ్చుకోవాలన్నా, వంటనూనె సీసా తీసుకోవాలన్నా జేబులో డబ్బులు సరిపోవడం లేదని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పండుగల వేళ అదనపు ఖర్చులు తోడవడంతో కుటుంబ ఆర్థిక పరిస్థితి మరింత భారంగా మారుతోంది. ఆదాయం మాత్రం అంతంతమాత్రంగానే ఉండగా, ఖర్చులు మాత్రం రోజురోజుకూ పెరుగుతున్నాయనే ఆందోళన సామాన్యుల్లో వ్యక్తమవుతోంది. మిగతా12లో

ఎంవీఎస్ఆర్ ఇంజనీరింగ్ కాలేజ్ ఘటన.. బాధితులకు సీఎం రేవంత్ భరోసా



తెలంగాణ పత్రిక :

నాదర్గుల్‌లోని ఎంవీఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ఆయన ఆదేశాల మేరకు మెరుగైన చికిత్స కోసం యశోద ఆస్పత్రికి తరలించారు. కాగా.. హైదరాబాద్ శివారులోని నాదర్‌గుల్ ఎంవీఎస్ఆర్ మిగతా2లో

హైదరాబాద్‌లో బతుకమ్మ వేడుకలు.. పాల్గొన్న సీతక్క

నగరంలోని రాష్ట్ర సచివాలయం సమీపంలో అమరజ్యోతి ప్రాంగణం వద్ద బతుకమ్మ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. 2

శబరిమల నూతన ప్రధాన అర్చకుడిగా అరీక్కర సుబ్రహ్మణ్యన్ శంకర నంబూద్రి ఎంపిక..!



మలికప్పురం మేల్‌శాంతిగా దామోదరన్ నంబూద్రి..

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్ :

శబరిమల అయ్యప్పస్వామి దేవాలయానికి కొత్త ప్రధాన అర్చకుడిని ఎంపిక చేశారు. ట్రా విధానంలో తిరువాంకూ ర్ దేవస్వం బోర్డు ఈ ఎంపికను నిర్వహించింది. 12లో

తెలంగాణ ప్రాజెక్టులపై ఏపీ అభ్యంతరాలను తోసిపుచ్చిన గోదావరి బోర్డు



2

అనుమతులు పొందిన ప్రాజెక్టులను పునఃసమీక్షించే అధికారం లేదని స్పష్టీకరణ
ఈ నెల 30న జరగనున్న బోర్డు సమావేశం
నిధులు, టెలిమెట్రీ కేంద్రాల ఏర్పాటు పై అజెండాలో చర్చ

జర్మనీ ఉద్యోగాల పేరిట టోమ్‌కామ్ భారీ మోసానికి పాల్పడిందన్న హరీశ్ రావు

70 మంది యువకుల నుంచి ఒక్కొక్కరి దగ్గర రూ.4.5 లక్షల వరకు వసూలు
రెండేళ్లు గడిచినా ఒక్కరికీ ఉద్యోగం రాలేదని, ఇంటర్వ్యూ కూడా జరగలేదని ఆరోపణ
బాధితులకు నష్టపరిహారం ఇచ్చి, సీఐడీ విచారణ జరపాలని బీఆర్ఎస్ డిమాండ్
టోమ్‌కామ్ ఫీజులు, ఇచ్చిన ఉద్యోగాల పై శ్వేతపత్రం విడుదల చేయాలని విజ్ఞప్తి



2

జీతాలు తగ్గిస్తూ ఇచ్చిన జీవో 1195ను రద్దు చేయాలని కవిత డిమాండ్



తెలంగాణ పత్రిక: నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగుల జీతాలను తగ్గిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 1195పై తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది అత్యంత అన్యాయమైన చర్య అని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే జోక్యం చేసుకుని ఈ నిర్ణయాన్ని సమీక్షించాలని ఆమె డిమాండ్ చేశారు. – మిగతా2లో

జూబ్లీహిల్స్‌లోని ఫోర్ ఫాదర్స్ పబ్ పై చర్యలు



తాగునీటి దుర్వినియోగం పై జలమండలి కఠిన చర్యలు
పబ్ వాటర్ కనెక్షన్‌ను తొలగించి, ట్యాంకర్ల సరఫరా నిలిపివేత
నీటి వృథాపై ఫిర్యాదు చేయాలని ప్రజలకు జలమండలి పిలుపు

తెలంగాణ పత్రిక:హైదరాబాద్ మహానగరంలో తాగునీటి దుర్వినియోగాన్ని అరికట్టే దిశగా జలమండలి కఠిన చర్యలకు ఉపక్రమించింది. ఇందులో భాగంగా జూబ్లీహిల్స్ లోని ఓ ప్రముఖ పబ్‌పై భారీ జరిమానా విధించడంతో పాటు, నీటి కనెక్షన్‌ను తొలగించి తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. నీటి వృథా విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ మిగతా2లో

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్

ఎంవీఎస్ఆర్ ఇంజనీరింగ్ కాలేజ్ ఘటన.. బాధితులకు సీఎం రేవంత్ భరోసా

నాదర్గుల్‌లోని ఎంవీఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ఆయన ఆదేశాల మేరకు మెరుగైన చికిత్స కోసం యశోద ఆస్పత్రికి తరలించారు. కాగా.. హైదరాబాద్ శివారులోని నాదర్‌గుల్ ఎంవీఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం నిర్వహించిన డాండియా వేడుకల్లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. విద్యుత్ దీపాలతో అలంకరించిన భారీ ఆర్చ్ ఒక్కసారిగా కూలిపోవడంతో ప్రథమ సంవత్సరం బీటెక్ విద్యార్థిని నారాయణదాసు సోనా (18) మృతి చెందగా.. మరో 14 మంది విద్యార్థులు గాయపడ్డారు. మృతురాలి సోదరి మీనా కూడా ఈ ఘటనలో గాయపడినట్లు సమాచారం.

పోలీసుల బందోబస్తు.. దర్యాప్తు ప్రారంభం..

ప్రమాద నేపథ్యంలో ఎంవీఎస్ఆర్ కాలేజీ వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి.. ఘటనాస్థలికి ఎవరూ వెళ్లకుండా ఆంక్షలు విధించారు. వేడుకల నిర్వహణ బాధ్యతలను ప్రైవేట్ ఈవెంట్ మేనేజ్‌మెంట్‌కు అప్పగించినట్లు తెలుస్తోంది. భారీ ఆర్చ్ ఏర్పాటులో భద్రతా ప్రమాణాలు పాటించారా, తగిన అనుమతులు తీసుకున్నారా అనే కోణంలో ఆదిభట్ల పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనకు సంబంధించి ఇప్పటికే ఈవెంట్ నిర్వాహకుడిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం, యాజమాన్యం మరియు నిర్వాహకుల నిర్లక్ష్యంపై విచారణ కొనసాగుతోంది.

జర్మనీ ఉద్యోగాల పేరిట టోమ్‌కామ్ భారీ మోసానికి పాల్పడిందన్న హరీశ్ రావు

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, ప్రభుత్వ ఆధ్వర్యంలోని టోమ్‌కామ్ (తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ) నిరుద్యోగ యువతను దోచుకునే ఓ పెద్ద రాకెట్‌గా మారిందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు సంచలన ఆరోపణలు చేశారు. జర్మనీలో ఉద్యోగాల పేరు చెప్పి 70 మందికి పైగా యువకుల నుంచి కోట్లాది రూపాయలు వసూలు చేసి, వారిని నట్టేట ముంచారని సోషల్ మీడియా వేదికగా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. హరీశ్ రావు ఆరోపణల ప్రకారం, సుమారు 15 జిల్లాల నుంచి 70–75 మంది నిరుద్యోగ యువకుల నుంచి టోమ్‌కామ్ ఒక్కొక్కరి దగ్గర రూ.4.10 లక్షల చొప్పున వసూలు చేసింది. పరీక్షలు, ఇన్సూరెన్స్, వీసా ఖర్చులతో కలిపి ఇది ఒక్కో అభ్యర్థికి దాదాపు రూ.4.5 లక్షలకు చేరిందని ఆయన వివరించారు. పేద రైతు కుటుంబాలకు చెందిన వారు తమ ఇంట్లోని మహిళల బంగారాన్ని తాకట్టు పెట్టి, అప్పులు చేసి ఈ డబ్బు కట్టారని, రెండేళ్లు గడిచినా ఉద్యోగాలు రాకపోవడంతో ఇంకా వడ్డీలు చెల్లిస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండేళ్లు దాటినా, బాధితుల్లో ఒక్కరిని కూడా ఒక్క జర్మన్ కంపెనీ కూడా ఇంటర్వ్యూ చేయలేదని హరీశ్ రావు తెలిపారు. జర్మన్ భాషలో బీ1 పరీక్ష పాసైన వారిని, ఇప్పుడు బీ2 పాస్ కావాలని చెప్పి కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. వీరిలో తొమ్మిది మంది జర్మనీకి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నారంటూ టోమ్‌కామ్ ప్రచారం చేసుకున్నా, ఒక్కరు కూడా వెళ్లలేదని స్పష్టం చేశారు. ఈ అభ్యర్థులతో కుదుర్చుకున్న ఒప్పందంలో ఏదైనా వివాదం తలెత్తితే 1,000 కిలోమీటర్ల దూరంలో ఉన్న లక్నో కోర్టులో తేల్చుకోవాలని నిబంధన పెట్టడం దారుణమని అన్నారు. టోమ్‌కామ్ ద్వారా ఇప్పటివరకు ఎంతమందికి ఉద్యోగాలు వచ్చాయో చెప్పాలని ఆర్టీఐ ద్వారా అడిగినా, గడువు ముగిసినా సమాధానం ఇవ్వడం లేదని విమర్శించారు. బాధితులు రెండేళ్లుగా ఎదురుచూస్తుంటే, ఈ ఏడాది జూన్‌లో కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి కొత్త టోమ్‌కామ్ బ్యాచ్‌ను ప్రారంభించి ఉద్యోగ హామీలు ఇవ్వడం బాధితులను అవమానించడమేనని హరీశ్ రావు దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన రెండు లక్షల ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్ ఏమయ్యాయని ఆయన ప్రశ్నించారు. ఈ మోసానికి పాల్పడిన టోమ్‌కామ్, ఫెయిర్‌స్ట్రీట్ ఇండియా సంస్థల నుంచి వసూలు చేసిన ప్రతి రూపాయిని బాధితులకు తిరిగి చెల్లించాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. వారు కోల్పోయిన రెండేళ్ల కాలానికి, వడ్డీ భారం, మానసిక వేదనకు నష్టపరిహారం అందించాలన్నారు. బాధితులందరికీ ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలని, ఈ వ్యవహారంపై తక్షణమే సీఐడీ లేదా జ్యుడీషియల్ విచారణ జరిపి, బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు. ఫీజుల వసూళ్లు, కల్పించిన ఉద్యోగాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని హరీశ్ రావు తన పోస్టులో స్పష్టం చేశారు.

జీతాలు తగ్గిస్తూ ఇచ్చిన జీవో 1195ను రద్దు చేయాలని కవిత డిమాండ్

నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగుల జీతాలను తగ్గిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 1195పై తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది అత్యంత అన్యాయమైన చర్య అని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే జోక్యం చేసుకుని ఈ నిర్ణయాన్ని సమీక్షించాలని ఆమె డిమాండ్ చేశారు. బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో ఎన్హెచ్ఎం ఉద్యోగ సంఘాల జేఏసీ నేతలతో కలిసి ఆమె మీడియాతో మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 17,000 మంది ఎన్హెచ్ఎం ఉద్యోగులు పనిచేస్తుండగా, తాజా జీవో కారణంగా కొందరి జీతాల్లో రూ.4,000 నుంచి రూ.5,000 వరకు కోత పడిందని కవిత ఆరోపించారు. ధరలు, ద్రవ్యోల్బణం పెరుగుతున్న ఈ క్లిష్ట సమయంలో జీతాలు తగ్గించడం ఎంతవరకు సమంజసమని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కొందరికి జీతాలు పెంచి, మరికొందరికి తగ్గించడంలో వివక్ష కనిపిస్తోందని ఆమె విమర్శించారు. కేంద్రం ఎన్హెచ్ఎం జీతాల కోసం నిధులు ఇస్తున్నా, రాష్ట్ర ప్రభుత్వం వాటిని సకాలంలో విడుదల చేయడం లేదని ఆరోపించారు. ఎన్నికల ముందు ఎన్హెచ్ఎం ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు వారికి న్యాయం చేయడం లేదని కవిత విమర్శించారు. కాంగ్రెస్ పాలిత హిమాచల్ ప్రదేశ్‌తో సహా ఏడు రాష్ట్రాలు ఇప్పటికే ఎన్హెచ్ఎం సిబ్బందిని పర్మినెంట్ చేశాయని గుర్తుచేశారు. పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా 30 శాతం జీతాలు పెంచి, వారిని క్రమబద్ధీకరించాలని అసెంబ్లీలో తీర్మానం చేసిందన్నారు. గ్రామీణ ఆరోగ్య వ్యవస్థ, వ్యాక్సినేషన్ కార్యక్రమాల్లో ఎన్హెచ్ఎం ఉద్యోగుల పాత్ర కీలకమని కవిత నొక్కి చెప్పారు. ఉద్యోగులు నిరసన తెలిపేందుకు అనుమతి నిరాకరించడం, ఆరోగ్య మంత్రి అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి జీతాలు పెంచడంతో పాటు, ఉద్యోగుల సర్వీసులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో, ఉద్యోగులకు మద్దతుగా తమ సంస్థ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు చేపడతామని ఆమె హెచ్చరించారు.

జూబ్లీహిల్స్‌లోని ఫోర్ ఫాదర్స్ పబ్ పై చర్యలు

హైదరాబాద్ మహానగరంలో తాగునీటి దుర్వినియోగాన్ని అరికట్టే దిశగా జలమండలి కఠిన చర్యలకు ఉపక్రమించింది. ఇందులో భాగంగా జూబ్లీహిల్స్ లోని ఓ ప్రముఖ పబ్‌పై భారీ జరిమానా విధించడంతో పాటు, నీటి కనెక్షన్‌ను తొలగించి తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. నీటి వృథా విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని ఈ చర్యల ద్వారా స్పష్టం చేసింది. జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 45లో ఉన్న 'ఫోర్ ఫాదర్స్ పబ్' తాగునీటిని విపరీతంగా దుర్వి నియోగం చేస్తున్నట్లు జలమండలికి ఫిర్యాదు అందింది. ఈ ఫిర్యాదుపై తక్షణమే స్పందించిన విజిలెన్స్ అధికారులు, క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టారు. పబ్‌లో నీటిని వృథా చేస్తున్నట్లు తనిఖీల్లో నిర్ధారణ కావడంతో, యాజమాన్యానికి రూ.20 వేల జరిమానా విధించారు. అంతటితో ఆగకుండా, ఆ పబ్ తాగునీటి కనెక్షన్‌ను శాశ్వతంగా తొలగించారు. అంతేకాక, జలమండలి ఫిల్లింగ్ స్టేషన్ల నుంచి కమర్షియల్ ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాను కూడా నిలిపివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు.

వేసవి దృష్ట్యా కఠిన చర్యలు.. ప్రజలకు విజ్ఞప్తి

వచ్చే ఏడాది వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని నగరంలో నీటి ఎద్దడి తలెత్తకుండా ఉండేందుకే ఈ కఠిన చర్యలు చేపట్టినట్లు జలమండలి స్పష్టం చేసింది. ప్రతి నీటి చుక్కనూ పొదుపుగా వాడుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేసింది. ముఖ్యంగా హోటళ్లు, రెస్టారెంట్లు, పబ్‌లు వంటి వాణిజ్య సంస్థలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, నీటి వృథాకు పాల్పడితే ఇలాంటి చర్యలే కొనసాగుతాయని హెచ్చరించింది. నీటి సంరక్షణలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని జలమండలి కోరింది. ఎక్కడైనా తాగునీటి దుర్వి నియోగం జరుగుతున్నట్లు గమనిస్తే, ఫొటోలు లేదా వీడియోలతో సహా పూర్తి వివరాలను వాట్సాప్ నంబర్ 99499 30003కు పంపాలని సూచించింది. లేదా కస్టమర్ కేర్ నంబర్ 155313కు కూడా ఫిర్యాదు చేయవచ్చని తెలిపింది. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చింది.

హెచ్-1బీ వీసాదారుల పై చేసిన 'బానిసలు' వ్యాఖ్యలపై వాన్స్ వివరణ

హెచ్–1బీ వీసాదారులను 'ఇండెంచర్డ్ సర్వెంట్స్' (ఒప్పంద బానిసలు) అని సంబోధిస్తూ తాను చేసిన వ్యాఖ్యలపై అమెరికా వైస్ ప్రెసిడెంట్ జేడీ వాన్స్ వెనక్కి తగ్గారు. తన వ్యాఖ్యలు వివాదాస్పదం కావడంతో ఆ పదప్రయోగం సరికాదని అంగీకరించారు. తన విమర్శ ఉద్యోగులను ఉద్దేశించి కాదని, అమెరికా కంపెనీలు అనుసరిస్తున్న వీసా విధానాలను లక్ష్యంగా చేసుకుని మాత్రమే అని స్పష్టం చేశారు. భారత్ నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైన నేపథ్యంలో ఆయన ఈ మేరకు వివరణ ఇచ్చారు. సీబీఎస్ నిర్వహించిన ఒక టౌన్‌హాల్ కార్యక్రమంలో జేడీ వాన్స్ మాట్లాడుతూ.. "నా మాటలు సరైనవి కావు, ఆ తప్పు నాదే" అని అంగీకరించారు. అమెరికన్లతో భర్తీ చేయలేని ఉద్యోగాలని చెప్పి, విదేశీ నిపుణులను నియమించుకుంటున్న కంపెనీల గురించే తాను మాట్లాడానని వివరించారు. వీసాపై ఆధారపడి పనిచేయడం వల్ల ఉద్యోగులు యాజమాన్యాల చేతిలో శక్తిహీనులుగా మారుతున్నారని, ఉద్యోగం పోతే తమ దేశానికి తిరిగి వెళ్లాల్సి వస్తుందన్న భయంతో వారు ఫిర్యాదు చేయడానికి కూడా సాహసించడం లేదని ఆయన పేర్కొన్నారు. ఈ బలహీనతను కంపెనీలు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నాయని వాన్స్ ఆరోపించారు. ఈ నెల ప్రారంభంలో వాన్స్ చేసిన వ్యాఖ్యలపై భారత విదేశాంగ శాఖ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. 'ఇండెంచర్డ్ సర్వెంట్స్' అనే పదం అత్యంత అవమానకరమని, దీని వెనుక బాధాకరమైన చారిత్రక, వలసవాద నేపథ్యం ఉందని భారత్ స్పష్టం చేసింది. భారతీయ నిపుణులు అత్యంత విద్యావంతులని, నైపుణ్యం కలవారని, వారు అమెరికా ఆర్థిక వ్యవస్థకు, ఆవిష్కరణలకు ఎనలేని సేవలందిస్తున్నారని విదేశాంగ శాఖ గుర్తుచేసింది. తరతరాలుగా వలస వచ్చిన వారి వల్లే అమెరికా చరిత్ర రూపుదిద్దుకుందన్న విషయాన్ని కూడా నొక్కి చెప్పింది. కొన్ని ఐటీ సంస్థలను గ్రీన్ కార్డ్ కార్యక్రమం నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించిన సందర్భంగా జేడీ వాన్స్ ఈ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. అమెరికన్ ఉద్యోగులను తొలగించి, వారి స్థానంలో తక్కువ జీతాలకు పనిచేసే విదేశీ నిపుణులను కంపెనీలు నియమించుకుంటున్నాయని ఆయన ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు భారత్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న భారత నిపుణుల్లో తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తించాయి. తాజాగా వాన్స్ వివరణతో ఈ వివాదం కొంత సద్దుమణిగినట్లు కనిపిస్తోంది.

హైదరాబాద్‌లో బతుకమ్మ వేడుకలు.. పాల్గొన్న సీతక్క

నగరంలోని రాష్ట్ర సచివాలయం సమీపంలో అమరజ్యోతి ప్రాంగణం వద్ద బతుకమ్మ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క పాల్గొన్నారు. ఆమె ఆధ్వర్యంలో ఇతర మహిళలతో కలిసి బతుకమ్మ పాటలు పాడారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క పూలను అందంగా పేర్చి.. బతుకమ్మను సిద్ధం చేశారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతితో మమేకమైన జీవనశైలికి ప్రతీకగా నిలిచే ఈ బతుకమ్మ పండుగను వారంతా సంప్రదాయబద్ధంగా జరుపుకున్నారు. దీంతో అమరజ్యోతి ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది. తెలంగాణ సంస్కృతి, మహిళల ఐక్యతను చాటిచెప్పే బతుకమ్మ వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ బతుకమ్మ వేడుకలకు నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి మహిళలు భారీ ఎత్తున తరలివచ్చారు. తెలంగాణలో బతుకమ్మ పండుగకు ప్రత్యేకమైన సాంస్కృతిక ప్రాధాన్యం ఉన్న సంగతి తెలిసిందే. ప్రకృతిని ఆరాధిస్తూ, వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చి, మహిళలు సమూహాలుగా ఏర్పడి పాటలు పాడుతూ ఈ పండుగను జరుపుకుంటారు. ఈ బతుకమ్మ పండుగ తెలంగాణ జీవన విధానాన్ని ప్రతిబింబిస్తుంది. మహిళల మధ్య ఐక్యత, ఆత్మీయతను పెంపొందించడంలోనూ ఈ పండుగ కీలక పాత్ర పోషిస్తుంది.

తెలంగాణ ప్రాజెక్టుల పై ఏపీ అభ్యంతరాలను తోసిపుచ్చిన గోదావరి బోర్డు

తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న ప్రాజెక్టుల పై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యక్తం చేసిన అభ్యంతరాలను గోదావరి నదీ యాజమాన్య బోర్డు (జీఆర్ఎంబీ) తోసిపుచ్చింది. ఇప్పటికే అన్ని అనుమతులు పొందిన ప్రాజెక్టుల గురించి మళ్లీ చర్చించే అధికారం తమకు లేదని బోర్డు స్పష్టం చేసింది. ఈ మేరకు ఏపీ అభ్యంతరాలను పక్కన పెడుతూ నిర్ణయం తీసుకుంది. కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ), టెక్నికల్ అడ్వైజరీ కమిటీ (టీఏసీ)ల నుంచి అనుమతులు పొందిన ప్రాజెక్టులను పునఃసమీక్షించ లేమని గోదావరి బోర్డు తేల్చిచెప్పింది. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రాజెక్టుల పై ఏపీ వ్యక్తం చేసిన అభ్యంతరాలను బోర్డు పరిగణనలోకి తీసుకోలేదు. మరోవైపు, ఈ నెల 30వ తేదీన జరగనున్న బోర్డు సమావేశానికి సంబంధించిన అజెండాను ఉభయ రాష్ట్రాలకు పంపింది. గత 17వ సమావేశపు మినిట్స్‌ను ఆమోదించడం, బోర్డు నిర్వహణకు తెలుగు రాష్ట్రాలు నిధులు కేటాయించడం, ప్రాజెక్టుల వద్ద నీటి లభ్యతను కొలిచేందుకు టెలిమెట్రీ కేంద్రాల ఏర్పాటు వంటి కీలక అంశాలను అజెండాలో చేర్చారు. వీటితో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని ప్రాజెక్టుల మదింపు పురోగతిపైనా ఈ సమావేశంలో చర్చించనున్నారు. అయితే, తెలంగాణ ప్రాజెక్టులకు సంబంధించిన ఏపీ అభ్యంతరాలకు అజెండాలో చోటు కల్పించకపోవడం గమనార్హం.

రష్యా ఇంధన కొనుగోళ్ల పై ఆంక్షల నుంచి భారత్‌కు తాత్కాలిక మినహాయింపు

భారత్ అమెరికాకు అత్యంత ముఖ్యమైన మిత్రదేశమని, ఇంధన అవసరాల కోసం రష్యాపై ఆధారపడటాన్ని ఒక్క రోజులో మార్చుకోవడం కష్టమని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో వ్యాఖ్యానించారు. రష్యా నుంచి భారీగా ఇంధనాన్ని దిగుమతి చేసుకుంటున్న భారత్‌కు అమెరికా తాత్కాలిక ఊరట కల్పిస్తూ అమెరికా నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో రుబియో ఈ వ్యాఖ్యలు చేశారు. రష్యాపై విధించిన ఆంక్షల చట్టం నుంచి భారత్ సహా కొన్ని దేశాలకు 60 రోజుల పాటు మినహాయింపు ఇస్తున్నట్లు అమెరికా ప్రకటించింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శుక్రవారం 'లిండ్సే ఓ గ్రాహం శాంక్షనింగ్ రష్యా అండ్ ఇరాన్ యాక్ట్' కింద ఈ వెయివర్‌పై సంతకం చేశారు. ఈ చట్టం ప్రకారం, రష్యా నుంచి అధిక మొత్తంలో చమురు, గ్యాస్ కొనుగోలు చేసే టాప్ 5 దేశాల (భారత్, చైనా సహా) నుంచి అమెరికాకు దిగుమతి అయ్యే వస్తువులపై 100 శాతం వరకు టారిఫ్‌లు విధించే అధికారం ఉంది. అయితే, జాతీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ట్రంప్ ఈ నిబంధనలను తాత్కాలికంగా నిలిపివేశారు. శనివారం వాషింగ్టన్‌లో విలేకరులతో మాట్లాడిన మార్కో రుబియో, ఈ నిర్ణయం వెనుక గల కారణాలను వివరించారు. "ఈ ఆంక్షలు కేవలం రష్యాపైనే కాదు. భారత్ వంటి ఇతర దేశాలపైనా టారిఫ్‌ల రూపంలో ప్రభావం చూపుతాయి. అందుకే అధ్యక్షుడు 60 రోజుల సమయం తీసుకుని, ప్రపంచ, అమెరికా ఆర్థిక వ్యవస్థలపై పడే ప్రభావాన్ని అధ్యయనం చేయాలని భావిస్తున్నారు" అని తెలిపారు. భారత్ ఇంధన వనరులను వైవిధ్యపరుచుకుంటున్నప్పటికీ, రష్యా నుంచి ఇంకా గణనీయమైన మొత్తంలో ఇంధనాన్ని కొనుగోలు చేస్తోందని, ఇది ఒక్కరోజులో మారే ప్రక్రియ కాదని ఆయన స్పష్టం చేశారు. ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత రష్యా నుంచి చౌకగా ముడి చమురు లభించడంతో భారత్ భారీగా దిగుమతులను పెంచుకుంది. ప్రస్తుతం భారత్‌కు రష్యానే అతిపెద్ద చమురు సరఫరాదారుగా ఉంది. అయితే, తమ ఇంధన భద్రత కోసం వివిధ దేశాల నుంచి మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా కొనుగోళ్లు జరుపుతామని భారత్ ఇప్పటికే పలుమార్లు స్పష్టం చేసింది. ప్రస్తుతం ఉజ్బెకిస్థాన్, భారత్ పర్యటనలో ఉన్న రుబియో, భారత విదేశాంగ మంత్రి జైశంకర్‌తో సమావేశమై, జామ్‌నగర్‌లోని రిఫైనరీని సందర్శించనున్నారు. ఈ 60 రోజుల అధ్యయనం తర్వాత అమెరికా తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ప్రస్తుతానికి ఈ మినహాయింపు భారత్‌కు ఉపశమనం కలిగించినప్పటికీ, భవిష్యత్తులో టారిఫ్‌ల ముప్పు పూర్తిగా తొలగిపోలేదని విశ్లేషకులు భావిస్తున్నారు.

మొగుళ్ల పల్లి మండల కేంద్రంలో సర్పంచ్ చాట్ల విజయ

- రవీందర్ ఆధ్వర్యంలో బతుకమ్మ విగ్రహం ఘనంగా ప్రారంభోత్సవం..

-ముఖ్యఅతిథిగా పాల్గొని విగ్రహాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి

(తెలంగాణ పత్రిక) అక్టోబర్ 18



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండల కేంద్రం లో సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద సర్పంచ్ చాట్ల విజయ రవీందర్– ఆధ్వర్యంలో బతు కమ్మ విగ్రహా ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహిం చారు ముఖ్యఅతిథిగా జయశంకర్ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాటా డుతూ, దుర్గామాత కృపతో తెలంగాణ ప్రజలు మరి యు భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలు, మొగుళ్ళపల్లి మండల ప్రజలు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యా లతో పాడిపంటలతో వర్ధిల్లాలని దుర్గామాతను వేడుకున్నట్లు తెలిపారు.మరియు ఏ లీనివో ప్రభావం ఉన్నందున రైతులు రైతులు వేసంగి పంటలు వేయ ద్దని నీటి కొరత బాగా ఏర్పడుతుందని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చాట్ల – విజయరవీందర్, ఉప సర్పంచ్ హిమబిందు కోటేశ్వ రరావు , వార్డు సభ్యులు,మండల కాంగ్రెస్ పార్టీ రఫీ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తక్కలపల్లి రాజు, జిల్లా నాయకులు పోలినేని లింగారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి సుదర్శన్ గౌడ్, మండల వివిధ గ్రామాల సర్పంచులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నవరాత్రులు ప్రారంభం.. ఒక్కోరోజు ఒక్కో రూపంలో జగన్మాత







పెద్దపల్లి,ప్రతినిధిఅక్టోబర్ 18(తెలంగాణపత్రిక)

విజయ దశమి, దసరాగా పిలవబడే ఈ పర్వదినం ముందు తొమ్మిది రాత్రులు దేవిని అత్యంత భక్తిశ్రద్ధ లతో పూజిస్తారు. శరన్నవరాత్రుల్లో అమ్మవారిని ఒక్కోరోజు ఒక్కో రూపంలో అలంకరించి పూజిస్తారు. తొలి మూడు రోజులు పార్వతిగా, తర్వాతి మూడు రోజులు లక్ష్మీగా, చివరి మూడు రోజులు సరస్వతిగా ఆరాధిస్తారు. నవరాత్రుల్లో మొదటిరోజు అమ్మవారు త్రిశూల ధారిణి అయిన హిమవంతుని కుమార్తెగా, శైలపుత్రిగా నంది వాహనంపై భక్తులకు దర్శనమి స్తుంది. శైలపుత్రీదేవికి పాడ్యమి రోజు విశేషంగా సమర్పించే నైవేద్యం పులగం. తొలి రోజు భక్తిశ్రద్ధ లతో అమ్మను పూజించి పులగం నివేదించిన వారికి ఆ తల్లి సకల శక్తి సామర్థ్యాలనూ, యశస్సునూ అంది స్తుంది

రెండో రోజు– బాలాత్రిపుర సుందరీ

రెండో రోజు పరాశక్తి బాలాత్రిపుర సుందరీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిస్తుంది. త్రిపుర సుందరీదేవి శ్రీ చక్రంలోని త్రిపురాత్రయంలో మొదటి దేవత. షోడశ విద్యకు అధిష్టాన దేవత. అందుకే ఉపాసకులు త్రిపురసుందరీదేవి అనుగ్రహం కోసం బాలార్చన చేస్తారు. అందుకే ఈ రోజున రెండు నుంచి పదేళ్లలోపు బాలికలను అమ్మవారి స్వరూ పంగా భావించి కుమారి పూజచేస్తారు. త్రిశతీ పారాయణం గావిస్తారు. మనస్సు, బుద్ధి, చిత్తం, అహంకారం త్రిపుర సుందరీదేవి అధీనంలో ఉంటా యి. సత్సంతానాన్ని అనుగ్రహిస్తుంది. అభయహస్త ముద్రతో, అక్షమాల ధరించిన జగన్మాతను ఆరాధిస్తే మనోవికారాలు తొలిగిపోతాయి

మూడో రోజు– గాయత్రీదేవి

వేద స్వరూపం గాయత్రీదేవి. అన్ని మంత్రాలకు మూలశక్తి గాయత్రీ మంత్రం. మూడో రోజు ముక్త, విద్రుమ, హేమ, నీల, ధవళ వర్ణాలు కలిగిన ఐదు ముఖాలతో.. శంఖం, చక్రం, గద, అంకుశం ధరించి దర్శనమిస్తుంది. గాయత్రీ ఉపాసానతో మంత్రసిద్ధి, బ్రహ్మ జ్ఞానం కలుగుతాయి. గాయత్రీ మంత్ర జపంతో చతుర్వేద పారాయణ ఫలితం లభిస్తుంది. 'ఓం భూర్భువస్వః తత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్' అనే మంత్రాన్ని జపిస్తూ అమ్మను ధ్యానించాలి. త్రిపురాత్రయంలో లలితాదేవి రెండో శక్తి. దేవీ ఉపాసకులకు ముఖ్య దేవత. త్రిగుణాతీతమైన కామేశ్వర స్వరూపంలో ఐదో రోజున దర్శనమిస్తుంది. లక్ష్మీ సరస్వతులు ఇరువైపు లా నిలబడి వింజామరలు వీస్తుండగా శ్రీచక్ర అధిష్ఠాన శక్తిగా కొలువుదీరుతుంది. చెరుకుగడ, విల్లు, పాశాంకుశాలను ధరించి భక్తులకు వరాలి స్తుంది. లలితాదేవి విద్యా స్వరూపిణి. మాంగల్య సౌభాగ్యాన్ని ప్రసాదిస్తుంది. దేవి అనుగ్రహం కోసం సువాసినీ పూజ చేయాలి. సమస్త సుఖాలు ప్రసాదించే శక్తి స్వరూపిణి లలితాదేవి.

ఐదో రోజు– సరస్వతీదేవి

శరన్నవరాత్రుల్లో మూలా నక్షత్రానికి చాలా విశిష్టత ఉంది. జగన్మాత చదువుల తల్లి సరస్వతీ రూపంలో దర్శనమిచ్చే రోజు. బ్రహ్మ చైతన్య స్వరూపిణిగా సరస్వతీని పురాణాలు అభివర్ణించాయి. శ్వేతపద్మాన్ని ఆసనంగా అధిష్ఠించి, వీణ, దండ, కమండలం, అక్షమాల ధరించి, అభయముద్రతో భక్తుల అజ్ఞాన తిమిరాలను దూరం చేస్తుంది. త్రిశక్తి రూపాల్లో సరస్వతి మూడో శక్తి రూపం. సంగీత సాహిత్యాలకు అధిష్ఠాన దేవత. ఈ తల్లిని ఆరాధించడం వల్ల బుద్ధి వికాసం, విద్యాలాభం కలుగుతాయి.

ఆరో రోజు– అన్నపూర్ణాదేవి

ఐదో రోజు అమ్మవారిని అన్నపూర్ణాదేవిగా అలంకరిస్తారు. ప్రాణికోటికి జీవనాధారం అన్నం. అందుకే అన్నం పరబ్రహ్మ స్వరూపం అంటారు. సాక్షాత్తు పరమేశ్వరుడికే భిక్షపెట్టిన దేవత అన్నపూర్ణాదేవి. ఈ తల్లిని ధ్యానిస్తే ధనధాన్యవృద్ధి, ఐశ్వర్య సిద్ధి కలుగుతాయి. అన్నపూర్ణాదేవి ధరించిన రసపాత్ర అక్షయ శుభాలను అందిస్తుంది.

ఏడో రోజు– మహాలక్ష్మీ

రెండు చేతులలో మాలలను ధరించి, అభయవరద హస్త ముద్రలను ప్రదర్శిస్తూ, గజరాజు సేవిస్తుండగా శ్రీమహాలక్ష్మిగా రూపంలో అమ్మవారు దర్శనమిస్తారు. మహాలక్ష్మీ సర్వమంగళకారిణి, ఐశ్వర్యప్రదాయిని. అష్టలక్ష్ముల సమష్టి రూపమే మహాలక్ష్మీ. డోలాసురుడు అనే రాక్షసుడిని వధించింది. శక్తి త్రయంలో మధ్య శక్తి. మహాలక్ష్మీని ఉపాసిస్తే ఫలితాలు త్వరితంగా కలుగుతాయి. యాదేవీ సర్వభూతేషు లక్ష్మీరూపేణ సంస్థితా అంటే అన్ని జీవలలోనూ ఉండే లక్ష్మీస్వ రూపం దుర్గాదేవని చండీసప్తసతి చెబుతోంది. శరన్నవరాత్రులలో మహాలక్ష్మిని పూజిస్తే సర్వ మంగళ మాంగల్యాలు కలుగుతాయి.

ఎనిమిదో రోజు– దుర్గాదేవి

దుర్గతులను నివారించే పరాశక్తి దుర్గాదేవిగా దర్శనమిస్తుంది. ఈ అవతారంలో దుర్గముడనే రాక్ష సుడిని అమ్మవారు సంహరించినట్లు పురాణాలు చెబు తున్నాయి. పంచ ప్రకృతి మహాస్వరూపాల్లో మొదటిది దుర్గారూపం. భవబంధాలలో చిక్కుకున్న మానవుడిని అనుగ్రహించి మోక్షాన్ని ప్రసాదించే మాత. కోటి సూర్యప్రభలతో వెలిగొందే అమ్మను అర్చిస్తే శత్రుపీడ నం తొలగిపోతుంది. సర్వత్రా విజయం ప్రాప్తిస్తుంది. ఎర్రని వస్త్రం సమర్పించి, ఎర్రటి అక్షతలు, ఎర్రటి పుష్పాలతో అమ్మను పూజించాలి.

తొమ్మిదో రోజు– మహిషాసురమర్దినీదేవి


నవ అవతారాల్లో మహిషాసురమర్దినిని మహోగ్రరూ పంగా భావిస్తారు. మహిషాసురుని సంహరించిన అ శ్వయుజ శుద్ధ నవమిని 'మహర్నవమి'గా జరుపుకుం టారు. సింహవాహనాన్ని అధిష్ఠించి ఆయుధాలను ధరించిన చండీ సకల దేవతల అంశలతో మహాశక్తి స్వరూపంగా దర్శనమిస్తుంది. ఈ తల్లిని పూజిస్తే సకల దేవతల అనుగ్రహం కలుగుతుంది. మహిషాసు రమర్దిని ఆరాధన వల్ల భయాలన్నీ తొలగిపోతాయి. సర్వకార్యాల్లో విజయం సిద్ధిస్తుంది.

పదో రోజు– రాజరాజేశ్వరీదేవి

శరన్నవరాత్రుల్లో అమ్మవారి చివరి అలంకారం రాజరాజేశ్వరీదేవి. భువన బ్రహ్మాండాలకు ఆరాధ్య దేవత. మహాత్రిపుర సుందరిగా పూజలు అందుకుం టుంది. 'అపరాజితాదేవి'గా భక్తులు ఆరాధిస్తారు. పరమేశ్వరుడి అంకం ఆసనంగా.. ఇచ్ఛా, జ్ఞాన, క్రియా శక్తులను భక్తులకు అనుగ్రహిస్తుందీ తల్లి. యోగమూర్తిగా.. మాయామోహిత మానవ చైతన్యాన్ని ఉద్దీపనం చేస్తుంది. అనంత శక్తి స్వరూపమైన శ్రీ చక్రానికి ఈ తల్లి అధిష్ఠాన దేవత. లలితా సహస్రనామ పారాయణం, కుంకుమార్చన చేయాలి.

అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎంపీపీ సి ఎల్ శ్రీనివాస్ యాదవ్

కల్వకుర్తి అక్టోబర్ 18 తెలంగాణ పత్రిక



దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఈరోజు తలకొండపల్లి మండల కేంద్రంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో దుర్గామాత అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు మాజీ ఎంపీపీ సి యల్ శ్రీనివాస్ యాదవ్ ఆయన మాట్లాడుతూ దుర్గామాత అమ్మవారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజల అందరిపై ఉండాలని ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో సిరి సంపదలతో వర్ధిల్లాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు రాష్ట్రంలో సుభిక్షంగా వర్షాలు కురిసి రైతులు సంతోషంగా ఉండాలని అమ్మవారి వేడుకున్నట్లు తెలిపారు ఫ్రెండ్స్ యూత్ సభ్యులు శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ సభ్యులు స్థానిక యువకులు తదితరులు పాల్గొన్నారు

ప్రకృతిని దైవంగా పూజించే గొప్ప పండుగ బతుకమ్మ

-తెలంగాణ ఆడబిడ్డలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు.

-బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) 18 అక్టోబర్



తెలంగాణ ఆడబిడ్డలందరికీ బీఆర్ ఎస్ పార్టీ ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ ప్రకృతిని దైవంగా పూజించే గొప్ప పండుగ అని పేర్కొన్నారు. తరతరా లుగా మహిళల సామూహిక శక్తికి, ఐక్యతకు బతుకమ్మ పండుగ అద్దం పడుతోందన్నారు. తెలంగాణ ప్రజల జీవన విధానం, ఆచార సంప్రదాయాలు, ప్రకృతితో ముడిపడిన అనుబంధానికి బతుకమ్మ ప్రతీకగా నిలుస్తోందని తెలిపారు. సాయుధ రైతాంగ పోరాటంలోనూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన సాంస్కృతిక ఉద్యమంలోనూ బతుకమ్మ అన్ని వర్గాల ప్రజల అస్తిత్వ ఆకాంక్షలకు వేదికగా నిలిచిందని గుర్తు చేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో బతుకమ్మ పండుగ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. సద్దుల బతుకమ్మ పండుగను మహిళలందరూ కుటుంబ సభ్యులతో కలిసి ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ పండుగ ప్రతి ఇంటా సంతోషం, సౌభాగ్యం, ఐక్యతను నింపాలని కోరుకుంటూ తెలంగాణ ఆడబిడ్డలం దరికీ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.

మొగుళ్ళ మండల ప్రజలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన సొసైటీ మాజీ చైర్మన్ పోలినేని లింగారావు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి: (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 18



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో సద్దుల బతుకమ్మ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న మొగుళ్ళపల్లి సొసైటీ మాజీ చైర్మన్ పోలినేని లింగారావు, ఈ సందర్భంగా ఆయన మొగుళ్లపల్లి మండల ప్రజలకు సద్దుల బతుకమ్మ దసరా శుభాకాంక్షలు తెలిపారు దుర్గామాత కృపతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో పాడి పంటలతో అష్టైశ్వర్యాలతో తులతూగాలని దుర్గమతాను వేడుకున్నట్లు తెలిపారు. మరియు ముఖ్యంగా రైతులు ఎలినివో ప్రభావం ఉన్నందున మండల రైతులు వేసంగిలో పంటలు వేయద్దని అన్నారు.

చిన్నారుల ఆధ్వర్యంలో అన్నదాన సేవ

-శ్రీ దుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో మహా అన్నవితరణ..

-పాత్రికేయులకు సన్మానం

-అమ్మవారిని దర్శించుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్‌రెడ్డి

రాయికల్ మండల అక్టోబర్ 18(తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని అశోక్‌నగర్ వీధిలో చిన్నారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం మహా అన్నవితరణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహిం చారు. దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్‌రెడ్డి మున్సిపల్ చైర్మన్ రవికుమార్, అమ్మవారిని దర్శించుకున్నారు. ఉత్సవాల నిర్వహణ, చిన్నారుల ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేపట్టడం పలువురిని ఆకట్టుకున్నాయి. దుర్గాదేవిని దర్శించుకున్న పాత్రికేయ మిత్రులను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మ్యాకల ప్రశాంత్, చింతల సాయి మణిదీప్, అంకం సాయి హర్ష, కామోజీ భువన్, కుందారపు అరవింద్, ఎద్దండి శ్రీవత్స,వర్షిత్, అంకం నిహాన్, అందె శంకర్, జిల్లాల మల్లారెడ్డి, అడ్డగట్ల మనీష్, కలికోట శ్రవణ్, అనుమండ్ల శశాంక్, మహిళలు, భవాని దీక్ష స్వాములు, తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బలం

మొట్లపల్లి గ్రామ ప్రభంజనం

-క్రికెట్ టోర్నమెంట్ లో ద్వితీయ బహు మతిని గెలుచుకున్న గ్రామ విద్యార్థులు..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి : (తెలంగాణ పత్రిక) అక్టోబర్, 18



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో నీళ రాజు కురుమ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ పోటీలు నిర్వహించగా మొట్లపల్లి గ్రామం నుండి క్రికెట్ టోర్నమెంట్ లో విద్యార్థులు పాల్గొనగా ద్వితీయ బహుమతిని గెలుచుకున్నారు. గ్రామ సర్పంచ్ నర హరి వెంకట్ రెడ్డి వీరిని అభినందించి ఇంకా ఎన్నో విజయాలు సాధించి గ్రామానికి పేరు తీసుకురావాలని అన్నారు. గ్రామ ప్రజలు విరికి శు భాకాంక్షలు తెలిపారు.

హిందూ విరాట్ యూత్ దుర్గామాత మండపం వద్ద కుంకుమార్చన



కామారెడ్డి ,అక్టోబర్ 18, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలం కొంపల్లి గ్రామంలో ఇందు విరాట్ యూత్ ఆధ్వర్యంలో దుర్గ మాత మండపం వద్ద కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. దుర్గాదేవి నవరాత్రులల్లో మహిళలు కుంకుమార్చన ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వేద పురోహితుడు ప్రభు మాట్లాడుతూ ప్రతిరోజు హిందూవిరాట్ యూత్ ఆధ్వర్యంలో ఉదయం సాయంత్రం. ప్రత్యేక పూజలతో పాటు మాలాదారులు . కంకణదారులతో ప్రత్యేక గణపతి పూజ. నవగ్రహ పూజ. పంచామృత అభిషేకాలు నిర్వహిస్తున్నారు ఇందులో భాగంగా కౌమారీ పూజలు. ప్రత్యేక దీపాలంకరణ. శ్రీ లక్ష్మీ సమేత సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలతో పాటు కుంకుమ పూజ కార్యక్రమం నిర్వహించారు మంగళ హారతి. మహా నైవేద్యం అన్నప్రసాద వితరణ చేశారు పిల్లాపాపలను పాడిపంటలు చల్లగా చూడమ్మా అంటూ దుర్గమ్మ తల్లిని వేడుకున్నారు. గైని పద్మ. గైని లావణ్య. సుంకరి నవనిత. గైని రంజిత. సుంకరి రాజమణి. గైని వనమాల. సుంకరి సప్న గైని అనసూయ. సుంకరి సాయవ్వ. గైని అమల సుంకరి సుగుణ గైని రసజ్ఞ సుంకరి రాణి. గైని లావణ్య. సుంకరి లక్ష్మి.మేకల సువాసిని. సుంకరి గౌతమి. గైని శాంత. తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక పారదర్శకంగా జరగాలి

-లింగంపల్లి గ్రామ ప్రజల వినతి



కామారెడ్డి, అక్టోబర్ 17, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం లింగంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికను ప్రభుత్వ నిబంధనల ప్రకారం, పారదర్శకంగా నిర్వహించి నిజమైన అర్హులకు న్యాయం చేయాలని కోరుతూ గ్రామ ప్రజలు మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.అర్హులైన పేద, ఇల్లు లేని కుటుంబాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, దరఖాస్తుదారుల అర్హతలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, రాజకీయ లేదా వ్యక్తిగత ప్రభావాలకు తావు లేకుండా ఎంపిక చేపట్టాలని కోరారు. అర్హులైన వారికి అన్యాయం జరగకుండా లబ్ధిదారుల జాబితాను పునఃపరిశీలించి, ఫిర్యాదులపై విచారణ జరపాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పసుపు రాజు,వడ్ల శ్రీనివాస్, అమృత రాజేందర్, చిన్నబీర రవికుమార్, వంగరి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు ఉచిత కంటి శస్త్రచికిత్సలు చేసిన ఎమ్మెల్యే సంజయ్

జగిత్యాల, అక్టోబర్ 18 (తెలంగాణ పత్రిక):



జగిత్యాల పట్టణంలోని పావని కంటి ఆసుపత్రిలో (ఆపి) రోటరీ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో జగిత్యాల నియోజకవర్గానికి చెందిన 9 మంది నిరుపేదలకు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఉచితంగా కంటి శస్త్రచికిత్సలు నిర్వహించారు. శస్త్రచికిత్సలు చేయించుకున్న నిరుపేదలకు ఉచితంగా కంటి అద్దాలు మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీవీ సూర్యం డాక్టర్ విజయ్ ఆసుపత్రి సిబ్బంది నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ జన్మదిన వేడుకలు

-బిఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు కలగూర రాజ్ కుమార్

భీమారం, అక్టోబర్ 18, తెలంగాణ పత్రిక :





భీమారం మండల కేంద్రంలో చెన్నూరు మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్, మాజీ మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ బాల్కా సుమన్ జన్మదిన వేడుకలను ఆదివారం రోజున బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు కలగూర రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కలగూర రాజ్ కుమార్ మాట్లాడుతూ.... చెన్నూరు నియోజకవర్గంలో అభివృద్ధి బాల్క సుమన్ అయంలో జరిగిందని చెన్నూరు రూపురేఖలు మార్చిన ఏకైక వ్యక్తి బాల్క సుమన్ అని ఆయన ఎల్లప్పుడూ సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆయన జీవితంలో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో ధర్మారం గ్రామ సర్పంచ్ దాసరి మణిదీపక్, దాంపూర్ మాజీ సర్పంచ్ దాసరి మదనయ్య, తెలంగాణ ఉద్యమకారులు చింతం తిరుపతి, జలంపల్లి సమ్మయ్య,దుర్గం లాజర్, చంద్రమౌళి, నక్క మల్లేశ్, బబ్లూకుమ్రే , సతీష్, పవన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఏరియాలో పర్యటించిన డైరెక్టర్(ఆపరేషన్స్) ఎల్.వి సూర్యనారాయణ

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక అక్టోబర్ 18





సింగరేణి సంస్థ డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ ఈ ఆదివారం కొత్తగూడెం ఏరియాలో పర్యటించారు. వారు రుద్రంపూర్ కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ (ఆర్ సి ఎస్ పి)ను కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ సిహెచ్ వెంకటరమణ తో కలిసి సంబంధిత అధికారులతో వారు క్షేత్రస్థాయిలో విస్తృతంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డైరెక్టర్ రోజు వారి బొగ్గు ఉత్పత్తి రవాణా వివిధ అంశాలను కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ సిహెచ్ వెంకటరమణ ని అడిగి తెలుసుకున్నారు. తరువాత డైరెక్టర్ మాట్లాడుతూ ఉత్పత్తితో పాటు భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి. వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్లాంట్‌లోని బొగ్గు నిల్వలు, క్రషింగ్, లోడింగ్ వ్యవస్థలు కన్వేయర్ బెల్ట్ నిర్వహణ తీరును ఆయన పరిశీలించారు. ప్లాంట్‌లోని వివిధ విభాగాల పనితీరు, బొగ్గు రవాణా వివరాలను ఇంజనీరింగ్ అధికారులతో కలిసి మ్యాప్‌లు, రికార్డుల ద్వారా సమీక్షించారు. నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోవడంతో పాటు ప్రతి దశలోనూ కార్మికుల రక్షణ భద్రతా ప్రమాణాలకు (సేఫ్టీ స్టాండర్స్) మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. అలాగే రాబోయే రోజుల్లో వినియోగదారుల అవసరాలకు తగినట్లుగా ఎటువంటి నాణ్యతా లోపాలు లేకుండా, అధిక నాణ్యత గల బొగ్గును సరఫరా చేసేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ సి.హెచ్. వెంకటరమణ, ఎస్ఓ టు జి.ఎం గోవిందరావు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ముక్కపాటి వెంకటేశ్వరరావు, ఏరియా ఇంజనీర్ వి.రామకృష్ణ వికేసీఎం ప్రాజెక్ట్ ఆఫీసర్ జి.శంకర్, ఆర్.సి.హెచ్.పి ఇన్‌చార్జ్ ఇంజనీర్ జే.లింగ, సెక్యూరిటీ అధికారి అఖిలాష్, ఇంజనీర్ యేశాస్వి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఈ దేశ ఆరోగ్యానికి వెన్నుముక ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు

-టాస్క్ జిల్లా కన్వీనర్,టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర బాధ్యులు డాక్టర్ బాలు

కామారెడ్డి ,అక్టోబర్ 18,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా నేషనల్ హెల్త్ మిషన్ కాంట్రాక్టు మరియు ఔట్ సోర్సింగ్ ఏజెన్సీల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరవధిక దీక్షకు సంఘీభావాన్ని టాస్క్ జిల్లా కన్వీనర్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర బాధ్యులు డాక్టర్ బాలు తెలిపి వారి న్యాయబద్ధమైన సమస్యలను పరిష్కరించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమంలో డాక్టర్ బాలు మాట్లాడుతూ ఈ దేశ ఆరోగ్యానికి వెన్నుముక ఎన్ హెచ్ ఎమ్ ఉద్యోగులు అని వారికి శాశ్వత ఉద్యోగులతో సమానంగా అన్ని సదుపాయాలను కల్పించాల్సిన అవసరం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందని అన్నారు.పేదలకు అన్నివేళలా అండగా ఉంటూ ప్రభుత్వ వైద్యశాలల పట్ల నమ్మకం ప్రజల్లో కలిగే విధంగా నిర్విరామంగా కృషి చేస్తున్న వీరి సేవలకు తగిన వేతనాలను సదుపాయాలను కల్పించాలని అన్నారు. ఈ దేశ ఆరోగ్య అభివృద్ధికి కారణమైన ఈ ఉద్యోగుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి సరికాదని,పోరాట బాటతోనే సమస్యల పరిష్కారం ఉంటుందనే విషయాన్ని ఉద్యోగులు గుర్తుంచుకోవాలని అన్నారు.

తల సేమియా వ్యాధి చిన్నారులకు రక్తాన్ని అందజేసి వారి ప్రాణాలను కాపాడండి

-కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర కి వినతి

కామారెడ్డి ,అక్టోబర్ 17, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా నిర్వహించే రక్తదాన శిబిరాలలో తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు కావలసిన రక్తాన్ని అందజేసి వారి ప్రాణాలను కాపాడాలని జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ ఎస్పీ రాజేష్ చంద్ర గారికి విజ్ఞప్తి చేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయ సభ్యులు డాక్టర్ బాలు,తెలంగాణ రాష్ట్ర ఫార్మ కౌన్సిల్ సభ్యులు చిలువేరి మారుతి లు తెలియజేయడం జరిగింది. తల సేమియా బాధిత చిన్నారులకు జీవితాంతం ప్రతి 15 రోజులకు ఒక యూనిట్ రక్తం అవసరం ఉంటుందని,అలాంటి చిన్నారులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 6 వేలకు పైగా ఉన్నారని,ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో 200 పైగా చిన్నారులు ఈ వ్యాధితో బాధపడుతున్నారని వారి ప్రాణాలను కాపాడాలంటే సకాలంలో రక్తాన్ని అందజేయాల్సిన అవసరం ఉంటుందని,ఈ వ్యాధి చిన్నారులు వారి తల్లిదండ్రులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను జిల్లా ఎస్పీ గారికి వివరించడం జరిగింది.తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు కావలసిన రక్తాన్ని అందజేయడానికి జిల్లా పోలీసు శాఖ తరపున సహకరిస్తామని ఎస్పీ తెలియజేయడం జరిగింది జిల్లా ఎస్పీ కి తల సేమియా బాధిత చిన్నారుల కుటుంబాల తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేసిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్





బీరుపూర్, అక్టోబర్ 18 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల్ కొల్వాయి గ్రామంలో బీర్పూర్ ప్రీమియర్ లీగ్ సీజన్ 11 క్రికెట్ ఫైనల్ మ్యాచ్ ముగింపు కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ హాజరై విన్నర్ టీమ్ లగాన్, రన్నర్ టీమ్ లెజెండ్స్ లకు బహుమతులను ప్రదానం చేశారు. కొల్వాయి గ్రామంలో రైతుల వినతి మేరకు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ చొరవతో ఏర్పాటు చేసిన 100 కేవీ డీటీఆర్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. చిన్న కొల్వాయి గ్రామంలో గోదావరి పుష్కరాల సందర్భంగా పుష్కర ఘాట్ ప్రాంతాన్ని స్థానిక నాయకులతో కలసి పరిశీలించారు. భక్తులకు రవాణ సౌకర్యం విద్యుత్ పారిశుధ్యం ఇతర మౌలిక సదుపాయాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండ చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు అర్షకోట రాజగోపాల్ రావు సర్పంచులు రంగు లక్ష్మణ్ ఇస్రూ శేఖర్ చిక్రం మారుతి తోట శ్రీనివాస్ సృజన ఏనుమట్ల హరీష్ బోడ సాగర్ నాయకులు నారపాక రమేష్ మహిపాల్ రెడ్డి గుండ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం

-డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

ఖమ్మం ప్రతినిధి: ఏన్కూర్ అక్టోబర్ 18 (తెలంగాణ పత్రిక)

ఆలయాల అభివృద్ధి ప్రజా సంక్షేమమే ఇంద్రమ్మ ప్రభుత్వం లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రాష్ట్రంలో 2,500 కోట్లతో ఆలయాల అభివృద్ధి, గోదావరి పుష్కరాల పరివాహక ప్రాంతాల భక్తి క్షేత్రాలకు 2,000 కోట్లు భద్రాచలం దేవస్థానం అభివృద్ధికి 276 కోట్లు, బాసర సరస్వతీ అమ్మవారి ఆలయానికి 354 కోట్లు మంజూరు చేశామని తెలిపారు. 90 వేల కోట్లతో రాష్ట్రవ్యాప్తంగా ఆర్ అండ్ బి రహదారుల నిర్మాణం చేపట్టామని అన్నారు. 44 కోట్లతో ఎన్కూర్ నుండి నాచారం వరకు అద్భుత వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని అనుసంధానం చేస్తూ నిర్మిస్తున్న రోడ్డు అభివృద్ధికి ఆదివారం ఆయన భూమి పూజ చేశారు. ఆలయాల అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, సీపీ సునీల్ దత్, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ లతో కలిసి ఏన్కూరు నుండి నాచారం వరకు బీటీ రోడ్డు పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. ఆపదమొక్కులవాడు, అడిగిన కోరికలు తీర్చే అద్భుత వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి భవిష్యత్తులో లక్షలాది మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున, వారి రవాణా సౌకర్యార్థం బీటీ రోడ్డు విస్తరణ, అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. ఈ రహదారి నిర్మాణంతో భక్తుల రాకపోకలతో పాటు స్థానికంగా హోటళ్లు, వ్యాపారాలు పెరిగి ఆదాయ వనరులు పెంపొందుతాయని తెలిపారు. ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న ప్రముఖ దేవాలయాల అభివృద్ధికి దాదాపు 2,500 కోట్లు వెచ్చిస్తోందన్నారు. ప్రతి ఇంటికి రూ. 5 లక్షల ఆర్థిక సాయంతో మొదటి



విడతలో 4.5 లక్షల ఇళ్లు, రెండవ విడత తో మొత్తంగా 8 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణాన్ని చేపడుతున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 27 లక్షల మంది విద్యార్థులకు ఉదయం వేడివేడి అల్పాహారం ఇడ్లీ, పూరీ, ఉప్మా, పాలు/రాగి జావ అందిస్తున్నామన్నారు. ప్రపంచస్థాయి ప్రమాణాలతో పోటీపడేలా ప్రతి నియోజకవర్గానికి రూ. 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తున్నామన్నారు. సూపర్ ఎల్నినో ప్రభావం వల్ల వర్షాభావ పరిస్థితులు ఏర్పడి భూగర్భ జలాలు తగ్గుముఖం పడుతున్నాయని, వచ్చే ఏడాది జూలై వరకు నీటి కొరత ఏర్పడే ప్రమాదం ఉన్నందున, ప్రజలు, రైతులు ప్రతి నీటి చుక్కను పొదుపుగా వాడుకోవాలని డిప్యూటీ సీఎం విజ్ఞప్తి చేశారు. నీటి సంరక్షణపై గ్రామీణ ప్రాంతాల్లో కళా బృందాలు, అధికారుల ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత కరెంట్, రైతు భరోసా, రైతు రుణమాఫీ, సన్నబియ్యం పంపిణీ వంటి అనేక పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున పేద ప్రజలకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అందిస్తున్నామని తెలిపారు. త్వరలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఖమ్మం, వరంగల్, నల్గొండ పట్టభద్రులు నవంబర్ 6వ తేదీ లోపు తమ ఓట్లను విధిగా నమోదు చేసుకోవాలని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో కంటే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేయడం జరుగుతోందని, ప్రజలంతా ఈ ప్రభుత్వాన్ని ఆదరించాలని ఎంపీ కోరారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, ప్రాంత అభివృద్ధిలో రహదారుల నిర్మాణం అత్యంత కీలకమని, రహదారులు మెరుగైతే అన్ని రకాల అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతమవుతాయని అన్నారు. మారుమూల గ్రామాల వరకు అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ, ఏ ప్రాంతంలోనైనా రోడ్డు వసతి మెరుగైతే అన్ని రకాల అభివృద్ధి పనులు వేగవంతమవుతాయన్నారు. ఇది పోలీసింగ్ సేవల నిర్వహణకు, శాంతిభద్రతల పరిరక్షణకు, బందోబస్తు చర్యలకు ఎంతో సహాయపడుతుందని తెలిపారు. ఏన్కూరులో తెలంగాణ పబ్లిక్ స్కూల్, ఐటిఐ, గోడౌన్ల మంజూరుతో పాటు ఈ ప్రాంతానికి కావలసిన రోడ్లను కూడా ప్రభుత్వం మంజూరు చేసిందని ఎమ్మెల్యే తెలిపారు. నాచారం నుండి జూలూరుపాడు వరకు రోడ్డు మంజూరు చేయాలని, అన్నారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు న్యూస్ సత్యనారాయణ నాయుడు సత్యం కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, టీజీఎన్పీడిసీఎల్ డైరెక్టర్ మోహన్ రావు, సిఈ సురేందర్, ఎస్ఈ శ్రీనివాసా చారి, ఆర్ అండ్ బి ఎస్ఈ యుగంధర్ రావు, పిఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, స్థానిక సర్పంచ్ అజ్మీరా సురేష్, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు

జానపద కళాకారులకు ప్రభుత్వ ప్రోత్సాహం అందించాలి

-తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ ఆవిర్భావ వేడుకలకు కేకే మహేందర్ రెడ్డికి ఆహ్వానం

తెలంగాణ పత్రిక సిరిసిల్ల అక్టోబర్ 18

తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ ఆవిర్భావ వేడుకలను విజయవంతం చేసేందుకు సహకరించాలని కోరుతూ, సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డిని తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రోగ్రాం కన్వీనర్ ఎం.డి. సత్తార్ బాయ్ ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం శనివారం రాత్రి ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసింది. నవంబర్ 1వ తేదీ ఆదివారం సిరిసిల్లలో నిర్వహించనున్న తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ ఆవిర్భావ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని కేకే మహేందర్ రెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.

జానపద రంగానికి అండగా నిలవాలి:

ఈ సందర్భంగా జానపద కళాకారులు ఎదుర్కొంటున్న ఆర్థిక, సాంకేతిక సమస్యలను ప్రతినిధి బృందం ఆయన దృష్టికి తీసుకెళ్లింది. నేటి



జానపద కళాకారులు సినిమా రంగానికి దీటుగా నాణ్యమైన పాటలను రూపొందిస్తూ తమ ప్రతిభను చాటుకుంటున్నారని వివరించారు. అయితే పాటల నిర్మాణానికి అవసరమైన పెట్టుబడులు విపరీతంగా పెరగడంతో కళాకారులు ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సినిమా రంగానికి ప్రభుత్వం ఏ విధంగా ప్రోత్సాహం అందిస్తుందో, అదే విధంగా జానపద కళారంగానికి కూడా తగిన ప్రోత్సాహం అందేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. జానపద కళాకారులకు ప్రభుత్వ సహకారం లభిస్తే మరింత నాణ్యమైన పాటలను రూపొందించడంతోపాటు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

సిరిసిల్లలో వేడుకలు నిర్వహించడం గర్వకారణం:

ప్రతినిధి బృందం విజ్ఞప్తిపై కేకే మహేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా సిరిసిల్ల నియోజకవర్గంలో తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ ఆవిర్భావ వేడుకలు నిర్వహించడం సిరిసిల్లకు గర్వకారణమని కొనియాడారు. ఈ కార్యక్రమానికి తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రం లోని ప్రముఖ జానపద కళాకారులు, టెక్నీషియన్లు, నిర్మాతలు కలిసి నిర్వహిస్తున్న ఈ వేడుకలకు తప్పకుండా హాజరవుతానని తెలిపారు. తెలంగాణ జానపద కళారంగ అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు.

హాజరైన ప్రతినిధులు:

ఈ కార్యక్రమంలో తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రోగ్రాం కన్వీనర్ ఎం.డి. సత్తార్ బాయ్, ప్రచార కార్యదర్శి ఆకునూరి దేవయ్య, ప్రతినిధులు నక్క శ్రీకాంత్, శ్రీరాముల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రతి ఆదివారం అంబేద్కర్ స్మరణ కార్యక్రమం

జగిత్యాల, అక్టోబర్ 18 (తెలంగాణ పత్రిక):

అంబేద్కర్ భావజాలాన్ని విస్తరించాలని డిక్కీ జిల్లా కో-ఆర్డినేటర్ నల్ల శ్యామ్ జగిత్యాల జిల్లా కేంద్రంలో ప్రబుద్ధ ఇంటర్నేషనల్ డిక్కీ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డా. బాబాసాహెబ్ అంబేద్కర్ నామస్మరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆల్ ఇండియా అంబేద్కర్ యూత్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షుడు ఎలుక కమలాకర్ హాజరై మాట్లాడుతూ డా. అంబేద్కర్ కొద్ది మందికి మాత్రమే పరిమితం కాదని దేశంలోని ప్రతి ఒక్కరికీ ఆయన ఆదర్శప్రాయుడని ప్రజలకు తెలియజేసేందుకు ఈ అవగాహన కార్యక్రమం



చేపడుతున్నట్లు తెలిపారు. పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు సమాన హక్కులు చదువును అందించడానికి ఆయన రాజ్యాంగం ద్వారా చేసిన సేవలను ప్రతి ఒక్కరూ ప్రతి రోజూ ఆయనను స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ జీవితాంతం పోరాటం చేశారని అన్నారు. బడుగు బలహీన వర్గాలు విద్య ద్వారా ముందుకు రావాలని ఆయన ఎప్పటికప్పుడు ప్రోత్సహించారని అంబేద్కర్ ఆశయాలు ఆలోచనలు భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అనంతుల కాంతరావు కంటి అంజయ్య ముద్దమల్ల ప్రవీణ్ కుమార్ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు చిత్తూరి ప్రభాకర్ బక్కురి రాజశేఖర్ ధూమాల గంగరామ్ కండ్ల లక్ష్మణ్ రుద్ర మనోహర్ దాసన్ల కమలాకర్ కట్ట శ్రీనివాస్ గుడిసెల అశోక్ రాజ్ బొల్లం ప్రభాకర్ దాసరి లచ్చయ్య దాసరి రవి సుంకరి బలరాం తదితరులు పాల్గొన్నారు.

చంద్రధన గ్రామ యూత్ కాంగ్రెస్ బిసి ఎస్సి సెల్ నూతన కార్యవర్గాల ఎన్నిక

కల్వకుర్తి అక్టోబర్ 18 తెలంగాణ పత్రిక

తలకొండపల్లి మండలం చంద్రధన గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాల ఎన్నిక నిర్వహించారు గ్రామ యూత్ కాంగ్రెస్ బిసి సెల్ ఎస్సీ సెల్ లకు నూతన కార్యవర్గాలను ఎన్నుకున్నారు యూత్ కాంగ్రెస్ నూతన కార్యవర్గం అధ్యక్షుడిగా ఆదర్శ యాదవ్ ఉపాధ్యక్షులుగా మైసగళ్ల శివుడు సాయి రెడ్డి సోషల్ మీడియా ఇన్చార్జిగా టీ మనీష్ కోశాధికారి గ అమృత్ గౌడ్ ప్రధాన



సలహాదారునిగా వి చెన్నయ్య యాదవ్ మైసగళ్ల భరత్ బీసీ సెల్ నూతన కార్యవర్గం అధ్యక్షుడిగా నాగుల విష్ణు కుమార్ ఉపాధ్యక్షుడిగా బొమ్మ అజయ్ కుమార్ ఎస్సీ సెల్ నూతన కార్యవర్గం అధ్యక్షుడిగా ఎం కృష్ణ ఉపాధ్యక్షుడిగా కె రామకృష్ణ ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ నాయకులు నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు శుభాకాయాక్షలు తెలిపారు పార్టీ బలోపేతానికి యువతను కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లో బాగా స్వాములను చేయడానికి నూతన కమిటీలు కృషి చేయాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం, అన్నప్రసాద వితరణ



రాయికల్ మండల అక్టోబర్ 18(తెలంగాణ పత్రిక):



జగిత్యాల జిల్లా రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలో శ్రీ దుర్గాదేవి సేవా సమితి ఆధ్వర్యంలో దుర్గా మండపంలో వేద పండితులు చెరుకు రాజేశ్వర శర్మ, చెరుకు మహేశ్వర శర్మ వేదమంత్రోచ్చరణలతో అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా శ్రీ పార్వతి రాజరాజేశ్వర కళ్యాణ మహోత్సవం జరుపగా కళ్యాణము తిలకించడానికి గ్రామ ప్రజలు భక్తులు దీక్షా స్వాములు పాల్గొని శ్రీ పార్వతీ పరమేశ్వరుల ఆశీర్వచనాలు పొంది ఆనందోత్సాహాల్లో అమ్మవారి నామస్మరణలతో మారుమ్రోగాయి. కళ్యాణం అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

బతుకమ్మ దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి

జగిత్యాల, అక్టోబర్ 18 (తెలంగాణ పత్రిక):



జగిత్యాల ప్రాంత ప్రజలతో పాటు యావత్ తెలంగాణ రాష్ట్ర ఆడబిడ్డలందరికి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి బతుకమ్మ పండుగ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ ప్రజల జీవన విధానంలో బతుకమ్మ పండుగకు ప్రత్యేక స్థానం ఉందని ప్రకృతిని ప్రేమిస్తూ పూలను పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణ సొంతమని అన్నారు. బతుకమ్మ పండుగ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీకని పూలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధించే గొప్ప సంస్కృతికి బతుకమ్మ పండగని తెలిపారు. పూలను దైవ స్వరూపంగా భావించి గౌరమ్మను కొలిచే విశిష్టమైన సంప్రదాయం తెలంగాణ ఆడవిడ్డలదని పేర్కొన్నారు. జమ్మి చెట్టు విజయానికి చిహ్నం అందరి జీవితాల్లో సుఖ సంతోషాలు వెల్లి విరియాలనీ మనస్ఫూర్తిగా కోరుకుంటూ జగిత్యాల ప్రాంతమంతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ బతుకమ్మ దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

అగ్రిసెట్‌లో రాష్ట్ర స్థాయిలో 9వ ర్యాంక్ సాధించిన ప్రజ్ఞావాహినికి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అభినందనలు

జగిత్యాల, అక్టోబర్ 18 (తెలంగాణ పత్రిక):



జగిత్యాల అర్బన్ మండలం దరూర్ గ్రామానికి చెందిన ఊరే లతరమేష్ దంపతుల కుమార్తె ప్రజ్ఞావాహిని ఇటీవల నిర్వహించిన (అగ్రిసెట్)లో రాష్ట్ర స్థాయిలో 9వ ర్యాంక్ సాధించిన సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రజ్ఞావాహిని మరియు కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. జగిత్యాల పొలాస వ్యవసాయ కళాశాలలో అగ్రికల్చర్ డిప్లొమా పూర్తి చేసి అగ్రిసెట్‌లో రాష్ట్ర స్థాయి 9వ ర్యాంక్ సాధించడం అభినందనీయమని అన్నారు. ప్రజ్ఞావాహిని ఉన్నత విద్యలో మరింతగా రాణించి వ్యవసాయ రంగంలో మంచి భవిష్యత్తుకు చేరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ కోలుగూరి దామోదర్ రావు ఉప సర్పంచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

భూక్యా భారత్‌కు బీజేవైఎం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బాధ్యతలు

-యువతను సంఘటితం చేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తా: భూక్యా భారత్

సూర్యాపేట జిల్లా

సూర్యాపేట ॥ తెలంగాణ పత్రిక ॥ జిల్లా ప్రతినిధి భట్టు సంతోష్ తోళా నాయక్



తిరుమలగిరి: భారతీయ జనతా యువమోర్చా (బీజేవైఎం) సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా భూక్యా భారత్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా భూక్యా భారత్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో జిల్లా ప్రధాన కార్యదర్శి బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. యువతను సంఘటితం చేస్తూ, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. యువత ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి అవగాహన కల్పిస్తానని తెలిపారు. యువత అభివృద్ధి, సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తానని భూక్యా భారత్ స్పష్టం చేశారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని ఆయన తెలిపారు.

బతుకమ్మ సంబరాల్లో పద్మాదేవేందర్‌రెడ్డి.

-మహిళలతో కలిసి పూలు పేర్చి.. పాటలు పాడి సందడి..



మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 18

మెదక్ పట్టణంలో బతుకమ్మ వేడుకల్లో ఆదివారం మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మాదేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు. మున్సిపల్ కౌన్సిలర్ మాయ గంగామణి మల్లేశం, న్యాయవాది మాయ వెంకటేశం కుటుంబ సభ్యులతో కలిసి బతుకమ్మ సంబరాల్లో పాలుపంచుకున్నారు.మహిళలతో కలిసి వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, పాటలు పాడుతూ సందడి చేశారు. సంప్రదాయబద్ధంగా సాగిన వేడుకల్లో మహిళలతో మమేకమై పండుగ ఉత్సాహాన్ని పంచుకున్నారు.

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ని కలిసిన పాలకుర్తి భాజపా నాయకులు



పాలకుర్తి అక్టోబర్ 18(తెలంగాణ పత్రిక):



కరీంనగర్ మహాశక్తి అమ్మవారి ఆలయంలో రాష్ట్ర నాయకులు శ్రీలేగ రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతి సంవత్సరం 11 రోజులు దీక్షలో ఉండి పలు ఆధ్యాత్మిక, భక్తి కార్యక్రమాలు నిర్వహిస్తూ దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు నిర్వహించడం జరుగుతోంది. ఈ సందర్భంగా వారిని కలిసి పాలకుర్తి అభివృద్ధి కార్యక్రమాలపై , సమస్యలపై మాట్లాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్ రెడ్డి, ఉపాధ్యక్షులు రంగు రాములు, జనగామ జిల్లా కార్యదర్శి దుంపల సంపత్, జిల్లా ఎస్టి మోర్చా అధ్యక్షులు లకావత్ రవి, జిల్లా ఎండోమెంట్ కన్వీనర్ ఈర్ల రాజు,మండల అధ్యక్షులు భాస్కర్, భాస్కరాచారి, గట్టు రాంబాబు, మండల ప్రధాన కార్యదర్శి దేవరాజ్, బీజేవైఎం నాయకులు గొనె అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ దుర్గాదేవి అలంకరణలో అమ్మవారు

పాలకుర్తి, అక్టోబర్ 18(తెలంగాణ పత్రిక):



శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఎనిమిదవ రోజు శ్రీ దుర్గాదేవి అలంకరణలో చండి అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. అర్చకులు అమ్మవారికి పంచామృత అభిషేకం,కుంకుమార్చన, చండీ హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో భాగం లక్ష్మీ ప్రసన్న, ఆలయ అర్చకులు,సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

గోవింద పల్లి తండా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మెగావత్ రాములుకు మాతృవియోగం

-బీఆర్ఎస్ రాష్ట్ర మీడియా ప్యానలిస్టు లక్ష్మీ నర్సింహ రెడ్డి, మండల అధ్యక్షుడు పరమేష్ నివాళి

కల్వకుర్తి అక్టోబర్ 18 తెలంగాణ పత్రిక

బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మెగావత్ రాములు మాతృమూర్తి మెగావత్ నామాలి నిన్న మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మీడియా ప్యానలిస్టు లక్ష్మీ నర్సింహ రెడ్డి, స్థానిక మండల పార్టీ అధ్యక్షుడు కంబాల పరమేష్ గోవిందపల్లి తండాకు చేరుకుని ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మెగావత్ రాములు కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, వారికి మనోధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ ఎంపీటీసీ లచ్చి రామ్ నాయక్,మాజీ సర్పంచ్ రాములు నాయక్, మాజీ ఉపసర్పంచ్ ఎల్ల గౌడ్,శ్రీనివాస్ గౌడ్ నాయకులు పాల్గొన్నారు.

మెదక్ జిల్లా స్వీప్ పోర్టల్ లో కొనసాగుతున్న గత కలెక్టర్ ఫోటోలు

-జిల్లా స్వీప్ పోర్టల్ లో లెని కలెక్టర్ ప్రతిమాసింగ్ పాల్గొన్న ఫోటోలు


-అదనపు కలెక్టర్ గా బాధ్యతలు నిర్వహింస్తున్న మెంచు నగేష్ ఫోటో

-మధ్యలో రాహుల్ రాజ్ రెండు సంవత్సరాలు కలెక్టర్ గా ఉన్నారు.

-2023 నుండి నవీకరణ కు నోచుకొని 'స్వీప్' పోర్టల్

-ఇప్పటికైనా నవీకరణ అవుతుంధా!





మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 18 అక్టోబర్

ప్రభుత్వం చాల పకడ్బందీగా నిర్వహి స్తున్నా ఓటర్ నమోదు కార్యక్రమములు,ఓటర్ అవగాహన కార్యక్రమలు, ఎన్నికలలో ఓటర్ భాద్యతలు తధితర అంశాల పై ప్రస్తుత జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఉత్సాహంగా అమలు చేస్తున్నారు.జిల్లా అధికార పోర్టల్ లో మాత్రమే గతములో కలెక్టర్ గా పని చేసిన రాజర్షి షా అప్పుడూ ఓటర్కు సంబందించి పాల్గొన్న ఫోటో లు 'స్వీప్'పోర్టల్ లో కనిపిస్తున్నాయి.కలెక్టర్ రాజర్షి షా బదలీ పై వెళ్లిన తర్వత రాహుల్ రాజ్ కలెక్టర్ గా రెండు సంవత్స రాల పైగా ఉన్నారు.ప్రస్తుతం ప్రతిమా సింగ్ ఫిబ్రవరి 27 నుండీ కలెక్టర్ గా ఉన్నారు. 'స్వీప్' కు సంబందించిన పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.అదే విదంగా జిల్లా అధికార పోర్టల్ లో అదనపు కలెక్టర్ గా బాధ్యతలు నిర్వహింస్తున్న మెంచు నగేష్ ఫోటో కూడ అప్‌లోడ్ కాకపోవటం 'తెలంగాణ స్టెట్' అనే పదాన్ని కాకుండ తెలంగాణ రాష్ట్రం అనే పదాన్ని కూడా గూగుల్ లో గతములో నవికరణ చేయవలసింది ఉందీ అని 'తెలంగాణ పత్రిక " ద్వార తెలియజేయడం జరిగింది. చదివుకున్న,ఇంటర్నెట్ అవగాహన ఉన్న సామాన్య ప్రజలు ఎక్కువగా తెలుసుకునే పోర్టల్లో ఎప్పటికప్పుడు ఈ పోర్టల్ లో నవికరణ చేస్తే ఉపయోగంగా ఉంటుంది.

రోడ్డు గుంతను తప్పించబోయి పొలాల్లోకి దూసుకెళ్లిన కారు

-తృటిలో తప్పిన ప్రమాదం.. డ్రైవర్‌కు గాయాలు కాకపోవడంతో ఊపిరి పీల్చుకున్న స్థానికులు

సూర్యాపేట జిల్లా ।। అక్టోబర్ 18 ।। తెలంగాణ పత్రిక ।। జిల్లా ప్రతినిధి భట్టు సంతోష్ తోళా నాయక్



సూర్యాపేట జిల్లాలో రోడ్డు ప్రమాదం తృటిలో తప్పింది. గరిడేపల్లి మండలం పొనుగోడు--మర్రికుంట గ్రామ పరిధిలో రోడ్డుపై ఉన్న గుంతను తప్పించబోయిన కారు అదుపుతప్పి పక్కనే ఉన్న పొలాల్లోకి దూసుకెళ్లింది. అలింగాపురం నుంచి సూర్యాపేట వైపు వెళ్తున్న క్రమంలో ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు తెలిసింది. కారులో ఒక్క వ్యక్తి మాత్రమే ఉండగా, ఈ ఘటనలో అతనికి ఎలాంటి గాయాలు కాకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. స్థానికులను అడిగి వివరాలు సేకరించారు. రోడ్డుపై గుంతల కారణంగా వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని, రహదారులపై ప్రయాణించేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని వాహనదారులు సూచిస్తున్నారు.

పట్టణ చిరు వ్యాపారులకు రూ.5 లక్షల వడ్డీలేని రుణాలు అందించాలి

-పేద కార్మికులకు ఇళ్ల స్థలాలు, గృహాలు కల్పించాలి: ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్

సూర్యాపేట ।। అక్టోబర్ 18 ।। తెలంగాణ పత్రిక ।। జిల్లా ప్రతినిధి భట్టు సంతోష్ తోళా నాయక్



హుజూర్‌నగర్: రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల్లో రోడ్ల పక్కన చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న చిరు వ్యాపారులకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే రూ. 5 లక్షల వడ్డీలేని రుణాలు అందించాలని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్ డిమాండ్ చేశారు. అలాగే పేద కార్మికులకు ఇళ్ల స్థలాలు కేటాయించి, గృహాలు నిర్మించి ఇవ్వాలని కోరారు. ఆదివారం హుజూర్‌నగర్‌లోని వర్తక సంఘం మీటింగ్ హాల్‌లో మద్దం నాగేందర్ ముదిరాజ్ అధ్యక్షతన పట్టణ చిరు వ్యాపారుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎరగాని నాగన్న గౌడ్ మాట్లాడుతూ, గతంలో పేద చిరు వ్యాపారులకు రుణాలు అందించే పథకాలు అమలయ్యాయని గుర్తు చేశారు. ప్రస్తుతం పెరుగుతున్న ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని చిరు వ్యాపారులకు రూ. 5 లక్షల వడ్డీలేని రుణాలు మంజూరు చేసి, వారి జీవనోపాధికి ప్రభుత్వం తోడ్పాటు అందించాలని కోరారు. అదేవిధంగా అర్హులైన పేద కార్మికులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో రామస్వామి గట్టు వద్ద ఇళ్లు ఇప్పించేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు. అనంతరం యూనియన్ సభ్యత్వ నిధులను సభ్యులకు అందజేశారు. ఈ సమావేశంలో బెల్లంకొండ గురవయ్య, చిట్యాల అమర్నాథరెడ్డి, చింతకాయల రాము, లక్క వెంకన్న, రబ్బాని, మోహిను భాష, రమణ, రూప, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలపరచిన తెలంగాణ ఆర్టీసీ వర్కర్స్ యూనియన్ ఘనవిజయం

-మెదక్ రీజియన్ లో (ఉమ్మడి మెదక్ జిల్లా ఆర్టీసీ డిపోలలో)

-అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్రావు

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 18



మెదక్ రీజియన్ లో (ఉమ్మడి మెదక్ జిల్లా ఆర్టీసీ డిపోలలో) కాంగ్రెస్ పార్టీ బలపరిచిన తెలంగాణ ఆర్టీసీ వర్కర్స్ యూనియన్ కు గుర్తింపు లభించింది. తెలంగాణ ఆర్టీసీ యూనియన్ ఎన్నికల ఫలితాలను శనివారం సాయంత్రం ప్రకటించారు ఈ ఎన్నికల్లో తెలంగాణ ఆర్టీసీ వర్కర్స్ యూనియన్ (ఐఔఖ) రీజియన్ లో మెజార్టీ యూనియన్ గా నిలిచి గుర్తింపును దక్కించుకుంది. మెదక్ రీజన్ లో మొత్తం 1'808 ఓట్లు పోలవ్వగా తెలంగాణ వర్కర్స్ యూనియన్ కు 888 ఓట్లు లభించాయి దీనితో ఉమ్మడి జిల్లాలో గల తొమ్మిది డిపోలలో మెజారిటీ యూనియన్ గా గుర్తింపు పొందడం వల్ల మెదక్ డిపోలో ఆర్టీసీ కార్మికుల సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కానుగు రాధిక భూపతి రాజు మరియు మెదక్ పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, మెదక్ డిపో ఆర్టీసీ గౌరవ అధ్యక్షులు మందు గుల. గంగాధర్ పాల్గొని కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రభుత్వం ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన నిలబడుతుందని ఆర్టీసీలో ప్రభుత్వం విలీనం మా ధ్యేయమని గౌరవ ముఖ్యమంత్రి గారి పాలనలో కార్మికులకు ఎటువంటి అన్యాయం జరగదని గుర్తు చేశారు. ఈ సంబరాల కార్యక్రమంలో బాణాసంచాలు కాల్చి మిఠాయిలు పంచుకొని సంబరాలు చేశారు పాల్గొన్నవారు తెలంగాణ వర్కర్స్ యూనియన్ రీజనల్ ఇన్చార్జ్ ఎం. ఆర్. కె. రావు, రాష్ట్ర కార్యదర్శి, శాఖయ్య, పి. ఎస్. రెడ్డి, సుబ్బారావు, మెదక్ డిపో నాయకులు, నర్సింలు, సంగమేశ్వర్, ఎజాజుద్దీన్, ఈశ్వర్, శ్రీధర్ రాజు, సత్యం,, సమీర్, శేఖర్, యాదగిరి, ముజీబ్ గ్యారేజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాదాయి పల్లి లో భక్తిశ్రద్ధలతో దుర్గాదేవి యజ్ఞం మహోత్సవం

-ముఖ్య అతిథి లుగా హాజరైన మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్. వెల్జల్ సర్పంచ్ వారనాసి వెంకటేష్

-అమ్మవారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు

కల్వకుర్తి అక్టోబర్ 18 తెలంగాణ పత్రిక



తలకొండపల్లి మండలం మాదాయిపల్లి గ్రామంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి. నవరాత్రుల్లో భాగంగా ఎనిమిదో రోజు దుర్గాదేవి అమ్మవారు విశేష అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో సందడిగా మారింది. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో మహా యజ్ఞాన్ని భక్తిపూర్వకంగా నిర్వహించారు. వేదమంత్రాల నడుమ జరిగిన యజ్ఞ కార్యక్రమం భక్తులను ఆధ్యాత్మిక భావనలో ముంచెత్తింది. గ్రామ ప్రజలు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ మహా యజ్ఞ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్ యాదవ్ వెల్ జాల్ గ్రామ సర్పంచ్ వారనాసి వెంకటేష్ హాజరై దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుధాకర్, ఉప సర్పంచ్ ఆంజనేయులు, మాజీ జిల్లా కో-ఆప్షన్ సభ్యుడు ముజీబుర్ రెహమాన్. ప్రొద్దుటూరు రాజు. మాదవులు. శ్రీను. దశరథం. తదితరులు పాల్గొన్నారు.

ఏడుపాయల్లో దుర్గాదేవిగా వనదుర్గమ్మ..

-కన్నుల పండువగా సాగుతున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు
-అమ్మను దర్శించి తరిస్తున్న భక్తజనం
-నేడు మహిషాసుర మర్దిని దేవిగా వన దుర్గమ్మ దర్శనం





పాపన్నపేట, అక్టోబర్ 18:(తెలంగాణ పత్రిక)

మంజీరా నది ఏడుపాయలుగా చీలి ప్రవహిస్తున్న ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పాపన్నపేట మండలం ఏడుపాయల వనదుర్గాదేవి క్షేత్రంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండువగా కొనసాగుతున్నాయి. ఎనిమిదో రోజైన ఆదివారం అష్టమిని పురస్కరించుకొని వన దుర్గామాతను దుర్గాదేవి (మహా గౌరీ) రూపంలో ఎరుపు రంగు చీర, వివిధ రకాల పుష్పాలతో సుందరంగా అలంకరించారు. ఆలయ అర్చకులు వేకువ జామునే అమ్మవారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించి, ఎరుపు రంగు చీరతో పాటు వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అమ్మవారి దర్శనం కల్పించారు. జిల్లాలోని నలుమూలల నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని తరిస్తున్నారు. మొక్కులు చెల్లించుకొని.. చల్లంగా చూడమ్మా.. వనదుర్గమ్మ తల్లి అంటూ భక్తులు వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

-నేడు మహిషాసుర మర్దిని దేవిగా వనదుర్గమ్మ దర్శనం

దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిదో రోజైన సోమవారం వనదుర్గామాత మహిషాసుర మర్దిని దేవి రూపంలో, మెరున్ రంగు వస్త్రాలతో భక్తులకు దర్శనమివ్వనున్నారని ఆలయ కార్య నిర్వహణ అధికారి వీరేశం, అర్చకులు తెలిపారు.

ఆగామోత్కూర్ లో అస్తవ్యస్తంగా డ్రైనేజీ వ్యవస్థ..

-డెంగ్యూ, మలేరియా ముప్పుతో వణికిపోతున్న గ్రామస్తులు!
-నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్న గ్రామ పంచాయతి పాలకవర్గం, అధికారులు
-మురికి కూపాలుగా మారిన డ్రైనేజీ వ్యవస్థ





మాడ్గులపల్లి//నల్గొండ//అక్టోబర్18:(తెలంగాణ పత్రిక):-

మాడ్గులపల్లి మండలంలోని ఆగామోత్కూర్ గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తంగా తయారైంది గ్రామంలో మురుగునీటి పారుదల సక్రమంగా లేకపోవడంతో ప్రధాన వీధులన్నీ మురుగుమయంగా మారాయి ఎక్కడ చూసినా నిలిచిపోయిన మురుగునీటితో దుర్వాసన వస్తుండటంతో పాటు, ఈగలు, దోమలు విపరీతంగా విజృంభిస్తున్నాయి. గ్రామంలో నెలకొన్న ఈ దుస్థితి వల్ల ప్రజలు తీవ్ర ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా దోమల బెడద ఎక్కువ కావడంతో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి ప్రాణాంతక జ్వరాలు ప్రబలే ప్రమాదం పొంచి ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ముప్పుపై స్థానిక వైద్యాధికారులు సైతం పలుమార్లు హెచ్చరించినప్పటికీ, పంచాయతీ పాలకవర్గం మరియు సంబంధిత అధికారులు మాత్రం ఎటువంటి చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇది అధికారుల మరియు పాలకవర్గం నిర్లక్ష్యమ తెలియదు కానీ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు అని గ్రామస్తులు మండి పడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు పంచాయతీ రాజ్ శాఖ అధికారులు స్పందించి, తక్షణమే పాములపాడు గ్రామంలో డ్రైనేజీలను శుభ్రం చేయించి, బ్లీచింగ్ పౌడర్ చల్లాలని, ఫాగింగ్ చేయించాలని గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు.

పురాతన దేవాలయాలకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తా







-దుర్గంగట్టు ఆలయాల పరిరక్షణకు అండగా ఉంటా
-దేవాలయాల ఉనికిని కాపాడుతున్న భక్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు: ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

తెలంగాణ పత్రిక -- దమ్మపేట, అక్టోబర్ 18

దమ్మపేట: అశ్వారావుపేట నియోజకవర్గంలోని దమ్మపేట మండలం గుర్వాయిగూడెం, పెద్దగొల్లగూడెం, చిన్నగొల్లగూడెం గ్రామాల సమీపంలోని దుర్గంగట్టు ప్రాంతంలో ఉన్న కాకతీయుల కాలం నాటి పురాతన దేవాలయాలకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు తనవంతు కృషి చేస్తానని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తెలిపారు. పురాతన ఆలయాల పరిరక్షణకు ప్రభుత్వం తరఫున అవసరమైన సహకారం అందించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

కాకతీయుల కాలం నాటి చారిత్రక ఆలయాలు

రెండవ ప్రతాపరుద్రుడి కాలంలో కాకతీయ సామ్రాజ్యంతో అనుబంధం కలిగిన చారిత్రక నేపథ్యం ఉన్న శంకరగిరి దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయం, వనదేవత కనకదుర్గమ్మ ఆలయాలు ఎంతో ప్రాచీనమైనవని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కాలక్రమేణా ఈ దేవాలయాలకు ఆదరణ తగ్గినప్పటికీ, స్థానిక గ్రామాల ప్రజలు భక్తిశ్రద్ధలతో వాటి ఉనికిని కాపాడుతూ వస్తుండటం అభినందనీయమన్నారు.

చరిత్ర, సంస్కృతికి ప్రతీకలు దేవాలయాలు

పురాతన దేవాలయాలు మన చరిత్రకు, సంస్కృతికి, ఆధ్యాత్మిక సంప్రదాయాలకు ప్రతీకలని, వాటిని పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని జారె ఆదినారాయణ అన్నారు. ఎన్నో ఏళ్లుగా ఆలయాల ఉనికిని కాపాడుతూ, పూజా కార్యక్రమాలను కొనసాగిస్తున్న భక్తులకు, స్థానిక గ్రామాల ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వ సహకారంతో అభివృద్ధికి కృషి

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఎమ్మెల్యేగా తన బాధ్యతను నిర్వర్తిస్తూ, ఈ పురాతన దేవాలయాలకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ప్రభుత్వ సహకారంతో ఆలయాల అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా ప్రయత్నిస్తానన్నారు. చారిత్రక ప్రాధాన్యం కలిగిన ఈ దేవాలయాలను భావితరాలకు అందించడం తన బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు.


ఆలయాల్లో పూజలు.. పరిసరాల పరిశుభ్రత

ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు, భక్తులతో కలిసి ఎమ్మెల్యే పురాతన దేవాలయాలను సందర్శించారు. ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, దేవాలయాల అభివృద్ధి సజావుగా సాగాలని ప్రార్థించారు. అనంతరం ఆలయ పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో గుర్వాయిగూడెం సర్పంచ్ ఈశ్వరప్రగడ నాగభూషణం, పెద్దగొల్లగూడెం సర్పంచ్ యాట్ల రాందాసు, రావుల సహదేవుడు, గుర్రం మల్లయ్య, రావుల అప్పారావు, యాట్ల మంగరావు, పాశం ప్రసాద్, మచ్చల వెంకటేష్, నారం మురళీ, యాట్ల శివ, కౌలూరి రాము, పూచి గోపి, ముత్తిన రామకృష్ణ, జక్కా వెంకటేష్, మచ్చల నాగరాజు, ఉయ్యాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మొక్కు తీర్చుకునేందుకు అమ్మవారి సన్నిధికి పాదయాత్ర

ఎల్ నినో ప్రభావం నుంచి ప్రజలను కాపాడాలని జ్ఞాన సరస్వతి అమ్మవారికి ప్రత్యేక పూజలు

ముధోల్:అక్టోబర్(18తెలంగాణ పత్రిక):



బైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి లభించడంతో మొక్కు తీర్చుకునేందుకు మార్కెట్ కమిటీ చైర్మన్, దుర్గాదేవి దీక్ష స్వామి తుమోల్ల దత్తు పాదయాత్ర చేపట్టారు. ఆదివారం బైంసా పట్టణం నుంచి బాసరలోని శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయానికి పాదయాత్రగా బయలుదేరారు. జై భవాని దీక్ష స్వీకరించిన తుమోల్ల దత్తుతో పాటు కౌన్సిలర్లు, భక్తులు ఈ పాదయాత్రగా కొనసాగించారు. బైంసా నుంచి ప్రారంభమైన పాదయాత్ర మండల కేంద్రమైన ముధోల్‌కు చేరుకోవడంతో ముధోల్ పాత్రికేయులు పాదయాత్ర బృందాని కి పాలు, పండ్లు, అల్పాహారం అందజేశారు. అనంతరం అమ్మవారి నామస్మరణలు, భక్తి గీతాల మధ్య పాదయాత్రగా బాసరలోని శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయానికి చేరుకున్న తుమోల్ల దత్తు, కౌన్సిల ర్లు, భక్తులకు ఆలయ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. దీంతో అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా తుమోల్ల దత్తు మాట్లాడుతూ ఈ ఏడాది ఎల్ నినో ప్రభావం నుంచి ప్రజలను రక్షించి, నియో జకవర్గ ప్రజలందరూ ఆయు రారోగ్యాలతో సుఖసం తోషాలతో జీవించాలని, పాడిపంటలతో ఉండాలని జ్ఞాన సరస్వతి అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ పాదయాత్రలో బైంసా మార్కెట్ కమిటీ కౌన్సిలర్లు, భక్తులు పాల్గొన్నారు.

మొట్లపల్లి గ్రామంలో సర్పంచ్ నరహరి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు..



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి: (తెలంగాణ పత్రిక) అక్టోబర్, 18

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలం మొట్ల పల్లి గ్రామంలో సర్పంచ్ నరహరి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ వేడుకలు మహిళలు ఘనంగా జరుపుకున్నారు. మహిళలు తిరొక్క పువ్వులతో బతుకమ్మలను పేర్చి గ్రామ చివరలో ఉన్న వాగు వద్ద బతుకమ్మలను తీసుకువచ్చి అన్ని ఒక కాడ పెట్టి ఆనంద ఉత్సవాలతో ఆటలు ఆడుచు పాటలు పడుతూ మహిళలు ఒకరినొకరు ఆప్యాయంగా పరామర్శించుకున్నారు. గ్రామ సర్పంచ్ నరహరి వెంకట్ రెడ్డి బతుకమ్మ ఆడే మహిళలకు మరియు గ్రామ ప్రజలకు సద్దుల బతుకమ్మ మరియు దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

దేవి నవరాత్రి ఉత్సవాల్లో ఉత్తమ మండపాలకు రేపు సన్మానం


-తొలి స్థానం తుంకిమెట్లకు.. ద్వితీయ స్థానం మెట్లకుంటకు
-జై హనుమాన్ ఉత్సవ కమిటీ



బొంరాస్‌పేట్ (అక్టోబర్ 18) తెలంగాణ పత్రిక ప్రతినిధి:

మండలంలోని గ్రామాల్లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను హిందూ సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలకు అనుగుణంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఉత్సవ కమిటీలను ప్రోత్సహించేందుకు జై హనుమాన్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నవరాత్రి ఉత్సవాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించిన మండపాలను పరిశీలించి సన్మానం కు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా తుంకిమెట్ల గ్రామంలోని దుర్గామాత మండపానికి ప్రథమ స్థానం, మెట్లకుంట గ్రామంలోని దుర్గామాత మండపానికి రెండో స్థానం లభించాయి. హిందూ సంప్రదాయాలు, భక్తిభావానికి ప్రాధాన్యమిస్తూ దేవి నవరాత్రి ఉత్సవాలను నిర్వహించిన కమిటీలను అభినందించడంతో పాటు, ఇతర గ్రామాల్లోనూ సంప్రదాయబద్ధమైన వేడుకలకు ప్రోత్సాహం కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని కమిటీ పేర్కొంది. ఈ మేరకు తుంకిమెట్ల, మెట్లకుంట గ్రామాల ఉత్సవ కమిటీలను రేపు రాజారాం రెడ్డి ఆధ్వర్యంలో సన్మానించనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో హిందూ సంప్రదాయాలు, సంస్కృతి, భక్తిభావాన్ని మరింతగా ప్రోత్సహించాలని నిర్వాహకులు భావిస్తున్నారు.

సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న బిజెపి పార్టీ మొగుళ్లపల్లి మండల అధ్యక్షులు మోరే వేణుగోపాల్ రెడ్డి..



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి : (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 18

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొట్లపల్లి గ్రామంలో సద్దుల బతుకమ్మ వేడుకలుమహిళలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మొగుళ్లపల్లి మండల అధ్యక్షులు పాల్గొని సందడి చేశారు. బతుకమ్మ ఆడే మహిళలకు గ్రామ ప్రజలకు మండల ప్రజలకు అధికారులకు ప్రజా ప్రతినిధులకు సద్దుల బతుకమ్మ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామ ప్రజలు మరియు మండల ప్రజలు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, పాడి పంటలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

సమాచార హక్కు చట్టం వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియామకం

కామారెడ్డి అక్టోబర్ 18, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

సమాచార హక్కు చట్టం సాధన కమిటీ కామారెడ్డి నియోజకవర్గపు కార్యనిర్వాక అధ్యక్షులుగా దోమకొండకు చెందిన బొడ్డు నరేష్ కుమార్ నియామకమయ్యారు. సాధన కమిటీ జాతీయ అధ్యక్షుడు చంటి ముదిరాజ్ ఆయనకు నియామకపు పత్రాన్ని అందజేశారు. ఈ నియామకానికి సహకరించిన సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయిరాం కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

సూర్యనాయక్ తండాలో ఘనంగా దేవి నవరాత్రి పూజలు



బొంరాస్‌పేట్ (అక్టోబర్ 18) తెలంగాణ పత్రిక ప్రతినిధి:

బొంరాస్ పేట్ మండలంలోని సూర్యనాయక్ తండాలో దేవి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా కొనసాగుతున్నాయి. నవరాత్రుల సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు, యువతులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి నామస్మరణతో తండాలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామస్తులంతా కలిసి నవరాత్రి ఉత్సవాలను సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్నారు. నవరాత్రి వేడుకల్లో భక్తుల భాగస్వామ్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

74 లక్షల 50 వేలు నగదు స్వాధీనం.

-ఆరుగురు పై కేసు నమోదు.

-కోటగిరి ఎస్సై శ్రీనివాస్ యాదవ్ వెల్లడి.

కోటగిరి తెలంగాణ పత్రిక అక్టోబర్ 18.



పోతంగల్ మండల కేంద్రంలో శనివారం నాడు ఉదయం సిపి సాయి చైతన్య ఆదేశాల మేరకు, కోటగిరి పోలీసులు మూడు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి సుమారు 10 ప్రాంతాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో రూ.74 లక్షల 50 వేల నగదుతో పాటు పలు ప్రామిసరీ నోట్లు స్వాధీనం చేసుకున్నట్లు కోటగిరి ఎస్సై శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. పోలీసులు స్వాధీనం చేసుకున్న నగదు, ప్రామిసరీ నోట్లను స్టేషన్‌కు తరలించి సంబంధిత వ్యక్తులను విచారించిస్తూ , ఈ ఘటనకు సంబంధించి ఆరుగురి వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. చీటింగ్, మనీ లెండింగ్ చట్టానికి సంబంధించిన కేసులు నమోదు చేసి తదుపరి విచారణ కొనసాగిస్తున్నట్లు కోటగిరి ఎస్సై శ్రీనివాస్ యాదవ్ తెలిపారు.

బండి సంజయ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన నిట్టు శ్రీశైలం



ఇబ్రహీంపట్నం అక్టోబర్ 18 (తెలంగాణ పత్రిక):-

కరీంనగరంలోని చైతన్యపురి కాలనీలో ప్రసిద్ధ మహాశక్తి దేవాలయంలో భవాని దీక్షలో ఉన్న కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు,కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ని ఆదివారం బిజెపి రాష్ట్ర నాయకులు నిట్టు శ్రీశైలం మర్యాదపూర్వకంగా కలిశారు.బీజేపీ రాష్ట్ర నాయకులతో కలిసి నిట్టు శ్రీశైలం మహాశక్తి ఆలయంలో కొలువై ఉన్న అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం,దీక్షా శిబిరంలో ఉన్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కి నవరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పలు రాజకీయ,సామాజిక అంశాలతో పాటు పార్టీ బలోపేతం,ప్రజా సమస్యలపై కేంద్ర మంత్రితో నిట్టు శ్రీశైలం సుదీర్ఘంగా చర్చించారు.జిల్లా ప్రగతికి సంబంధించిన పలు విషయాలను బండి సంజయ్ దృష్టికి తీసుకెళ్లగా,వారు సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

"తెలంగాణ పత్రిక" ఎఫెక్ట్

బతుకమ్మ నిమజ్జనం మరియు దసరా ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్



-"బతుకమ్మలు మల్లం చెరువులో వేసేదెల"

-"మెదక్ మున్సిపల్ కమిషనర్ కి మహిళా సూటి ప్రశ్న"

-అనే వార్త "తెలంగాణ పత్రిక"లో వచ్చిన వార్తకు స్పందన

-బతుకమ్మ నిమజ్జనం మరియు దసరా ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 18



"బతుకమ్మలు మల్లం చెరువులో వేసేదెల" "మెదక్ మున్సిపల్ కమిషనర్ కి మహిళా సూటి ప్రశ్న" అనే వార్త "తెలంగాణ పత్రిక"లో వచ్చిన వార్తకు స్పందించిన మున్సిపల్ కమిషనర్ బతుకమ్మ నిమజ్జనం, దసరాను సందర్భంగా శనివారం మెదక్ లోని పట్టణంలోని పలూ చెరువులు వార్డ్ లలోపర్యటించారు. పట్టణంలోని బంగ్లా చెరువు వద్ద బతుకమ్మ నిమజ్జనం గురించి చేపడుతున్న శానిటేషన్, లైటింగ్ మొదలగు ఏర్పాట్లను మరియు ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో దసరా పండుగ రోజున జరగనున్న దసరా సంబరాల గురించి సిద్ధం చేయుచున్న వివిధ ఏర్పాట్లను అనగా శానిటేషన్, లైటింగ్, స్టేజ్ ఏర్పాట్లు మరియు ఇతర ఏర్పాట్లను పరిశీలించి సంబంధిత సిబ్బందికి మున్సిపల్ కమిషనర్ గారు సూచనలు జారీ చేయడం జరిగింది. అంతేకాకుండా వార్డ్ నెంబర్ 5 లో జంబి చెట్టు ప్రాంతంలో శానిటేషన్ మరియు లైటింగ్ పనులను పర్యవేక్షించినారు. ఈ పర్యవేక్షణలో గౌరవ కమిషనర్ శ్రీ వై నవీన్ గారి వెంట సంబంధిత మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

-ఆటపాటలతో మార్మోగిన ఆత్మకూరు.. పూల పండుగలో మహిళల సందడి

ఆత్మకూరు, అక్టోబర్ 18 (తెలంగాణ పత్రిక):



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ వేడుకలు ఆత్మకూరు మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో శనివారం ఘనంగా జరిగాయి. తెలంగాణ ఆడపడుచులు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలు పండుగ వాతావరణానికి ప్రత్యేక శోభను తీసుకొచ్చాయి.

పూల సోయగాలతో బతుకమ్మల వైభవం

మహిళలు తంగేడు, గునుగు తదితర పూలతో పాటు వివిధ రకాల రంగురంగుల పుష్పాలను సేకరించి, సంప్రదాయబద్ధంగా బతుకమ్మలను పేర్చారు. ఒక్కో బతుకమ్మను అందంగా అలంకరించి, కుటుంబ సభ్యులతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. బతుకమ్మలను చేతబట్టి ఊరేగింపుగా బోనాల వద్దకు, నిర్ణీత ఆటస్థలాలకు తరలివచ్చారు. మహిళల కోలాహలం, పూల అందాలు గ్రామాల్లో పండుగ శోభను నింపాయి.

కోలాటాలు.. పాటలతో సందడి

బతుకమ్మ ఆటస్థలాల్లో మహిళలు సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ, చప్పట్లు కొడుతూ బతుకమ్మల చుట్టూ వలయాకారంలో తిరుగుతూ ఆటపాటలతో సందడి చేశారు. కోలాటాలు, జానపద గీతాలు, ముత్యాల పాటలు, డీజే పాటలు వేడుకలకు మరింత ఉత్సాహాన్ని అందించాయి. చిన్నారులు, యువతులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆనందోత్సాహాల మధ్య బతుకమ్మ సంబరాలను జరుపుకున్నారు.

తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా పూల పండుగ

ప్రకృతిని ఆరాధిస్తూ, పూలను పూజిస్తూ మహిళలు జరుపుకునే బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మగౌరవానికి, సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తోంది. సద్దుల బతుకమ్మ సందర్భంగా మహిళలు సంప్రదాయాలను కొనసాగిస్తూ ఐకమత్యం, సోదరభావాన్ని చాటారు. ఆత్మకూరు మండల కేంద్రంతో పాటు గ్రామాల్లోనూ పండుగ సందడి నెలకొనడంతో పరిసర ప్రాంతాలన్నీ బతుకమ్మ పాటలతో మార్మోగాయి.

బొట్లవానీ తండాలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

-దుర్గామాత మండపం వద్ద అన్నదాన కార్యక్రమం

-బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు నెహ్రూ నాయక్

బొంరాస్ పేట్ (అక్టోబర్ 18) తెలంగాణ పత్రిక ప్రతినిధి:



బొంరాస్‌పేట్ మండలం బొట్లవానీ తండా, దేవుల నాయక్ తండా గ్రామపంచాయతీ పరిధిలో సద్దుల బతుకమ్మ వేడుకలను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ఆడపడుచులు, మహిళలు, యువతులు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మలను అందంగా పేర్చి, సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సాహంగా వేడుకలు నిర్వహించారు. బతుకమ్మల చుట్టూ మహిళలు, యువతులు ఆటపాటలతో సందడి చేయడంతో తండాలో పండుగ వాతావరణం నెలకొంది. అనంతరం దుర్గామాత మండపం వద్ద భక్తులు, గ్రామస్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన భక్తులు, ప్రజలకు నిర్వాహకులు అన్నప్రసాదాన్ని అందించారు. సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా గ్రామంలో సంప్రదాయాలు, ఆధ్యాత్మికత ఉట్టిపడేలా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాలు నాయక్, మాజీ ఎంపీటీసీ మోతీబాయి, బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు నెహ్రూ నాయక్, ఉప సర్పంచ్ రవి నాయక్, కాలు నాయక్, నాని, సుభాష్ నాయక్, రవి నాయక్, వినోద్, దేశ్యా నాయక్, రమేష్, సురేష్, నార్య నాయక్, రెడ్డి, కిషన్, కిషన్ నాయక్, సునీల్, హనుమంతు, లాలూ నాయక్, ఆకేష్ తదితరులు పాల్గొన్నారు.

సద్దుల బతుకమ్మ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

-గుడెప్పాడులో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే.. మహిళలకు పండుగ శుభాకాంక్షలు

ఆత్మకూరు, అక్టోబర్ 18 (తెలంగాణ పత్రిక):





తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ వేడుకలు ఆత్మకూరు మండలంలోని గుడెప్పాడు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి హాజరై బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనగా, మహిళలు వివిధ రకాల రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించారు. బతుకమ్మల చుట్టూ చేరి సంప్రదాయ పాటలు పాడుతూ, కోలాటాలు ఆడుతూ ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి వేడుకలకు హాజరుకావడంతో గ్రామంలో సందడి నెలకొంది. తెలంగాణ ఆడపడుచులు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే బతుకమ్మ పండుగ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. మహిళలందరికీ సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే బతుకమ్మ వేడుకలు గ్రామీణ ప్రాంతాల్లో సంప్రదాయాల పరిరక్షణకు, ప్రజల మధ్య ఐకమత్యానికి ప్రతీకగా నిలుస్తున్నాయి.

భక్తిశ్రద్ధలతో దుర్గాష్టమి వేడుకలు

- హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు

ఆత్మకూరు: అక్టోబర్ 18, (తెలంగాణ పత్రిక):



మండల కేంద్రంలోని హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో దుర్గాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని అమ్మవారికి పురహితులు రాంపల్లి ప్రవీణ్ కుమార్ ఆచార్య నేతృత్వంలో ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దుర్గామాతను వివిధ పుష్పాలతో అలంకరించి, వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక అర్చనలు, హారతులు సమర్పించి లోకకల్యాణం, ప్రజల సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని భక్తులు ప్రార్థించారు. దుర్గాష్టమి సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు తరలివచ్చి భక్తిపారవశ్యంలో పూజల్లో పాల్గొన్నారు. అమ్మవారి అనుగ్రహంతో సకల శుభాలు కలగాలని, సమాజంలో ధర్మం, శాంతి, సౌభాగ్యం వెల్లివిరియాలని భక్తులు ఆకాంక్షించారు. హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం భక్తుల్లో భక్తిభావాన్ని, ధార్మిక చింతనను మరింత పెంపొందించింది. ఈ కార్యక్రమంలో సమితి నిర్వాహకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అమెరికాలో అట్టహాసంగా వెటా ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ సంబరాలు







-తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను చాటిచెప్పిన వేడుకలు -మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిన కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి

-వెటా ఫౌండర్ అండ్ చైర్మన్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు

పాలకుర్తి అక్టోబర్ 18(తెలంగాణ పత్రిక):

సాన్ రామన్, అమెరికా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సంబరాలు అమెరికాలోని సాన్ రామన్‌లో ఘనంగా జరిగాయి. విండిమియ్యార్ రాంచ్ మిడిల్ స్కూల్‌లో వెటా (ఔజుూూ -- ఔశీఎవఅ జుఎజూశీఎషవతీఎవత్ శీట ఎవశ్రీబస్త్రబ ూూంంశీఎఱఅశీఅ) ఆధ్వర్యంలో నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా సాగాయి. వెటా ఫౌండర్ ఉ చైర్మన్ శ్రీమతి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు అమెరికాలో నివసిస్తున్న తెలుగు ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై బతుకమ్మ సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతిని ఆరాధించే సంప్రదాయానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను విదేశీ గడ్డపై సైతం అదే సంప్రదాయబద్ధమైన ఉత్సాహంతో నిర్వహించడం విశేషం. రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలు, సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొన్న మహిళలు, బతుకమ్మ పాటలు, ఆటపాటలతో కార్యక్రమ ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. తెలంగాణ సంస్కృతీ వైభవాన్ని ప్రతిబింబించేలా సాగిన ఈ వేడుకలు ప్రవాస తెలుగు ప్రజల్లో ఆనందోత్సాహాలను నింపాయి. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రం నుంచి ముఖ్య అతిథిగా కోదాడ శాసనసభ్యురాలు శ్రీమతి ఉత్తమ్ పద్మావతి రెడ్డి గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతూ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. విదేశాల్లో నివసిస్తున్నప్పటికీ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను మరిచిపోకుండా వాటిని భావితరాలకు అందించేందుకు ప్రవాస తెలంగాణ మహిళలు చూపిస్తున్న ఆసక్తి, అభిమానం ప్రశంసనీయమని ఈ వేడుకలు చాటిచెప్పాయి.

విదేశీ గడ్డపై తెలంగాణ సంస్కృతికి ఘనమైన వేదిక

తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపుగా నిలిచే బతుకమ్మ పండుగకు ప్రపంచవ్యాప్తంగా విశేష ఆదరణ లభిస్తోంది. ముఖ్యంగా అమెరికాలో స్థిరపడిన తెలంగాణ ప్రజలు తమ పండుగలను సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తూ స్వరాష్ట్రంతో తమ అనుబంధాన్ని కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో వెటా ఆధ్వర్యంలో నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకలు ప్రవాస తెలంగాణ ప్రజలను ఒకే వేదికపైకి తీసుకువచ్చాయి. వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న తెలుగువారిని ఒక్కచోట చేర్చి, వారి మధ్య సాంస్కృతిక ఐక్యతను బలోపేతం చేయడంలో వెటా కీలక పాత్ర పోషిస్తోంది. బతుకమ్మ వంటి సంప్రదాయ పండుగల ద్వారా మహిళలకు ఆత్మీయ వేదికను కల్పించడంతో పాటు, తెలంగాణ సంస్కృతిని అంతర్జాతీయ స్థాయిలో పరిచయం చేసే ప్రయత్నం చేస్తోంది.

మహిళల ఐక్యతకు, సాంస్కృతిక వారసత్వ పరిరక్షణకు ప్రతీక

వెటా ఫౌండర్ ఉ చైర్మన్ శ్రీమతి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలు తెలంగాణ మహిళల ఐక్యతను, సాంస్కృతిక వారసత్వంపై వారికున్న అభిమానాన్ని చాటిచెప్పాయి. పూల పండుగ బతుకమ్మను సంప్రదాయబద్ధంగా జరుపుకోవడం ద్వారా తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతను, ఆనందాన్ని విదేశీ గడ్డపై ప్రతిబింబించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు కేవలం రాష్ట్రానికే పరిమితం కాకుండా ప్రపంచవ్యాప్తంగా విస్తరించాలనే లక్ష్యంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం విశేషం. ముఖ్యంగా విదేశాల్లో పెరుగుతున్న తెలుగు యువతరానికి తమ మూలాలు, సంప్రదాయాలు, పండుగల ప్రాముఖ్యతను పరిచయం చేయడంలో ఈ వేడుకలు దోహదపడుతున్నాయి. సాన్ రామన్‌లో నిర్వహించిన సద్దుల బతుకమ్మ సంబరాలు పూల పరిమళంతో, పాటల సందడితో, మహిళల ఉత్సాహంతో పండుగ వాతావరణాన్ని నింపాయి. తెలంగాణ సంస్కృతి వైభవాన్ని అమెరికాలో ఘనంగా చాటిచెప్పిన ఈ వేడుకలు ప్రవాస తెలుగు ప్రజలకు మధుర జ్ఞాపకంగా నిలిచాయి.

బొంరాస్‌పేటలో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

-బతుకమ్మల చుట్టూ మహిళల కోలాటాలు..
పాటలతో మార్మోగిన పల్లె వాతావరణం

బొంరాస్‌పేట(అక్టోబర్ 18) తెలంగాణ పత్రిక ప్రతినిధి:

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ వేడుకలు బొంరాస్‌పేట మండలంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. పండుగ సందర్భంగా గ్రామాల్లో ఉదయం నుంచే సందడి నెలకొంది. మహిళలు, యువతులు సంప్రదాయ దుస్తులు ధరించి రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి ప్రత్యేకంగా అలంకరించారు. సాయంత్రం వేళ మహిళలు బతుకమ్మలను గ్రామంలోని ప్రధాన కూడళ్ల వద్దకు తీసుకువచ్చి ఒకచోట చేర్చారు. అనంతరం బతుకమ్మల చుట్టూ వలయంగా తిరుగుతూ సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడారు. కోలాటాలు, ఆటపాటలతో పండుగ వాతావరణం ఉత్సాహంగా మారింది. చిన్నారులు, యువతులు సైతం పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ సంబరాల్లో సందడి చేశారు. పూలతో పేర్చిన బతుకమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మహిళలు భక్తిశ్రద్ధలతో బతుకమ్మకు పూజలు నిర్వహించి తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతను చాటుకున్నారు. అనంతరం బతుకమ్మలను ఊరేగింపుగా తీసుకెళ్లి సంప్రదాయబద్ధంగా నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా మహిళల బతుకమ్మ పాటలు, కోలాటాలతో గ్రామాల్లో పండుగ శోభ సంతరించుకుంది. సద్దుల బతుకమ్మ సందర్భంగా మహిళలు పరస్పరం సద్దులు, పండుగ వంటకాలను పంచుకుంటూ ఆత్మీయతను చాటుకున్నారు. తరతరాలుగా వస్తున్న బతుకమ్మ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం పండుగ ప్రత్యేకతగా నిలిచింది. బొంరాస్‌పేట మండలంలోని పలు గ్రామాల్లో సద్దుల బతుకమ్మ వేడుకలు వైభవంగా జరగడంతో పల్లెలన్నీ పండుగ కళను సంతరించుకున్నాయి. తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే బతుకమ్మ పండుగను సంప్రదాయబద్ధంగా నిర్వహించడం ద్వారా మన సంస్కృతి, ఆచారాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ఉందని పలువురు పేర్కొన్నారు. మహిళలంతా ఐక్యంగా పాల్గొని బతుకమ్మ సంబరాలను విజయవంతం చేయడంతో బొంరాస్‌పేటలో సద్దుల బతుకమ్మ వేడుకలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.




ఎంవీఎస్ఆర్ కాలేజీ ఘటనపై సమగ్ర విచారణ జరపాలి

-ఎంవీఎస్ఆర్ కాలేజీ ఘటనపై సమగ్ర విచారణ జరపాలి
-మృతిచెందిన విద్యార్థిని కుటుంబానికి రూ.50 లక్షలకు పైగా ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి
-గాయపడిన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలి
-డిబిఎస్ రంగారెడ్డి జిల్లా నాయకుల డిమాండ్

రంగారెడ్డి అక్టోబర్ 18 (తెలంగాణ పత్రిక):-

నాదర్‌గుల్‌లోని ఎంవీఎస్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో కార్యక్రమం సందర్భంగా స్టేజీ కూలిపోవడంతో విద్యార్థిని మృతిచెందడం, మరికొంద రు విద్యార్థులు తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఘటన అత్యంత బాధాకరమని దళిత బహుజన స్టూడెంట్స్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.విద్యార్థుల భద్రతను నిర్ధారించాల్సిన కళాశాల ప్రాంగణంలో ఇలాంటి ప్రమాదం చోటుచేసుకోవడం ఆందోళన కరమని పేర్కొన్నారు.స్టేజీ నిర్మాణం,విద్యుత్ స్తంభాలు, భద్రతా ఏర్పాట్ల విషయంలో నిర్లక్ష్యం జరిగిందా అనే అంశంపై అధికారులు సమగ్ర విచారణ జరిపి,బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన విద్యార్థిని కుటుంబం తీరని శోకంలో మునిగిపోయిందని,ఆ కుటుంబానికి అండగా నిలవాల్సిన బాధ్యత ప్రభుత్వంతో పాటు కళాశాల యాజమాన్యంపై ఉందని తెలిపారు.మృతిచెందిన విద్యార్థిని కుటుంబానికి రూ.50 లక్షలకు పైగా ఎక్స్‌గ్రేషియా ప్రకటించి,కుటుంబానికి తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.అలాగే,ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని,వారి వైద్య ఖర్చులను కళాశాల యాజమాన్యం భరించాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా విద్యాసంస్థల్లో స్టేజీలు,విద్యుత్ పరికరాలు, ఇతర నిర్మాణాల భద్రతపై అధికారులు కఠినమైన తనిఖీలు నిర్వహించాలని సూచించారు.విద్యార్థుల ప్రాణాలకు భద్రత కల్పించడం ప్రతి విద్యాసంస్థ బాధ్యత అని,ఈ ఘటనపై ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిబిఎస్ఏ నాయకులు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా డిబిఎస్ఏ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి జోగు శంకర్,వంగల విష్ణువర్ధన్ జిల్లా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ,విద్యార్థిని కుటుంబానికి న్యాయం జరిగే వరకు బాధితుల పక్షాన నిలుస్తామని తెలిపారు.



ఇల్లంతకుంట మండలంలో అంగరంగ వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

ఇల్లంతకుంట, అక్టోబర్ 18 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం సద్దుల బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.తొమ్మిది రోజులు ఘనంగా జరుపుకున్న బతుకమ్మ పండుగలో చివరి రోజైన సద్దుల బతుకమ్మ రోజు మహిళలు రంగురంగుల చీరలలో ముస్తాబై, గునుగు, తంగేడు, బంతి పూలతో బతుకమ్మలను అందంగా పేర్చారు. వాడవాడలా, వీధి వీధిలో ఒకచోట చేరి బతుకమ్మల చుట్టూ చేరి ఆడిపాడారు.అనంతరం మండల కేంద్రంలోని వాగు ప్రాంతంలో సర్పంచ్ మామిడి రాజు, ఉపసర్పంచ్ మూగు నాగరాజు శర్మ, ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తుల సౌకర్యార్థం విద్యుత్ దీపాలు, లైటింగ్ ఏర్పాటు చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మలను వాగులో నిమజ్జనం చేశారు.



జల్లాపల్లి ఫారంలో సద్దుల బతుకమ్మ వేడుకలు.

-తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు రితిక బతుకమ్మ...



కోటగిరి, తెలంగాణ పత్రిక అక్టోబర్ 18.

తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాల కు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలు పోతంగల్ మండలంలోని జల్లాపల్లి ఫారంలో స్థానిక సర్పంచ్ దస్తగిరి ఉప సర్పంచ్ సునీత రవి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. బతుకమ్మ పండుగను పురస్కరించుకుని మహిళలు, యువతులు రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. బతుకమ్మ పాటలు పాడుతూ సంప్రదాయ బద్ధంగా ఆటపాటలతో సందడి చేశారు.పూలతో పేర్చిన బతుకమ్మల చుట్టూ మహిళలు వలయంగా తిరుగుతూ ఆడిన ఆటలు, ఆలపించిన జానపద గీతాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పత నాన్ని చాటి చెప్పారు ప్రకృతిని ఆరాధిస్తూ, పూలను పూజిస్తూ జరుపుకునే బతుకమ్మ పండగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు దస్తగిరి రాజు ఉపసర్పంచ్ సునీత రవి గ్రామ మహిళలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ధర్మసాగర్ రిజర్వాయర్ వద్ద ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు



ధర్మసాగర్, అక్టోబర్ 18 (తెలంగాణ పత్రిక):

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని ధర్మసాగర్ రిజర్వాయర్ వద్ద బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన మహిళలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మలను పేర్చి, ఆటపాటలతో ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలు రిజర్వాయర్ పరిసరాల్లో పండుగ వాతావరణాన్ని నింపాయి.ఉత్సవాలకు హాజరైన గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్రామపంచాయతీ పాలకవర్గం అన్ని ఏర్పాట్లు చేసింది. ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తూ వేడుకలు ప్రశాంతంగా, సజావుగా జరిగేలా చర్యలు చేపట్టింది. గ్రామపంచాయతీ పాలకవర్గం చేసిన ఏర్పాట్లపై గ్రామస్తులు సంతృప్తి వ్యక్తం చేశారు.

రాజన్న ఆలయ గోశాల, వేద పాఠశాలలో నాగుపాముల కలకలం

-రెండు నాగుపాములను పట్టుకున్న స్నేక్ క్యాచర్ జగదీష్

వేములవాడ, అక్టోబర్, 18, తెలంగాణ పత్రిక.

వేములవాడ రాజన్న ఆలయ గోశాల, వేద పాఠశాలలో ఆదివారం నాగుపాములు ప్రత్యక్షం కావడంతో కలకలం రేగింది.గోశాలలో పాము సంచరిస్తుండటాన్ని గమనించిన సూపరింటెండెంట్ అరుణ్ కుమార్ వెంటనే స్నేక్ క్యాచర్ మాదాసు జగదీష్ కు సమాచారం అందించారు. హుటాహుటిన చేరుకున్న జగదీష్ గోశాలలోని కోడెలకు, సిబ్బందికి ఇబ్బంది కలగకుండా చాకచక్యంగా నాగుపామును బంధించి సురక్షిత ప్రాంతంలో వదిలిపెట్టారు.అనంతరం వేద పాఠశాలలో కూడా కోడె నాగు ఉన్నట్లు సమాచారం రావడంతో అక్కడకు వెళ్లి మరో పామును కూడా పట్టుకుని అడవిలో వదిలారు.సకాలంలో స్పందించి ప్రమాదాన్ని తప్పించిన స్నేక్ క్యాచర్ జగదీష్ ను గోశాల సిబ్బంది, విద్యార్థులు, స్థానికులు అభినందించారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినె

ఫాజుల్ నగర్ లో వ్యక్తి ఆత్మహత్య



వేములవాడ రూరల్, అక్టోబర్,18, తెలంగాణ పత్రిక.

వేములవాడ రూరల్ మండలం ఫాజుల్ నగర్ గ్రామానికి చెందిన గడ్డం దేవయ్య తండ్రి కొమురయ్య వయస్సు (53)సంవత్సరాలు అనే వ్యక్తి ఉరి వేసుకొని మరణించినాడు అని భార్య సరోజన ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు.వివరాలు.. మృతుడు దేవయ్య కూలీ పని చేస్తూ వచ్చిన డబ్బుతో అతిగా మద్యం సేవిస్తూ, డబ్బులు వృధా ఖర్చు చేస్తుండేవాడని కుటుంబసభ్యులు అలా చేయకు అని చాలా సార్లు చెప్పిన కూడా వినకుండా మద్యానికి బానిసై నిన్న రాత్రి అధికంగా మద్యం సేవించి మద్యం మత్తు లో ఇంట్లో నుండి బయటకు వెళ్లి వట్టెంల శివారులో టేకు చెట్టు కు లుంగీ తో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు వేములవాడ రూరల్ ఏ ఎస్ ఐ మజీద్ తెలిపారు.

లోతుకుంట తండాలో వైభవంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

-తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా బతుకమ్మ వేడుకలు..

పూల పండుగతో మార్మోగిన తండా



బొంరాస్ పేట్ (అక్టోబర్ 18) తెలంగాణ పత్రిక ప్రతినిధి:



బొంరాస్ పేట్ మండలం లోతుకుంట తండాలో సద్దుల బతుకమ్మ వేడుకలు సంప్రదాయబద్ధంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలు, ఆడపడుచులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని పూల పండుగను వైభవంగా జరుపుకున్నారు. వివిధ రకాల రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి ప్రత్యేక ఆకర్షణగా నిలిపారు. పండుగ వాతావరణంతో తండాలో సందడి నెలకొంది. మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మల చుట్టూ చేరి పాటలు పాడుతూ, చప్పట్లు కొడుతూ వేడుకల్లో పాల్గొన్నారు. తెలంగాణ జానపద పాటలు, బతుకమ్మ ఆటలతో పండుగకు ప్రత్యేక శోభ చేకూరింది. బతుకమ్మ పండుగ మహిళల ఐక్యతకు, ప్రకృతిపై ప్రేమకు, తెలంగాణ సంస్కృతిపై అభిమానానికి ప్రతీకగా నిలుస్తుంది. తరతరాలుగా వస్తున్న ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ మహిళలు భక్తిశ్రద్ధలతో బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. పూలతో అలంకరించిన బతుకమ్మల మధ్య మహిళల సందడి పండుగకు మరింత అందాన్ని తీసుకొచ్చింది. గ్రామీణ జీవనశైలిలో భాగమైన బతుకమ్మ పండుగ ప్రజల మధ్య ఆత్మీయతను పెంపొందించడంతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో కీలక పాత్ర పోషిస్తోంది. లోతుకుంట తండాలో నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకలు తెలంగాణ ఆడపడుచుల సాంస్కృతిక వైభవాన్ని చాటిచెప్పాయి.

హిల్ కాలనీలో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

-తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను చాటిన మహిళలు

అక్టోబర్ 18, నాగార్జునసాగర్ టౌన్:

నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని హిల్ కాలనీలో ఆదివారం సద్దుల బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. హిల్ కాలనీలోని శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ఈ వేడుకల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలు భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, బతుకమ్మ పాటలు పాడుతూ సంప్రదాయబద్ధంగా వేడుకలను నిర్వహించారు. బతుకమ్మ పండుగ మహిళల ఐక్యతకు, తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. తరతరాలుగా వస్తున్న తెలంగాణ సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో ఇలాంటి వేడుకలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. మన బతుకమ్మ -- మన సంస్కృతి -- మన సంప్రదాయం అనే నినాదంతో వేడుకలు ఉత్సాహంగా సాగాయి.

తొమ్మిదవ రోజు అవాతరం మహిషాసురమర్దిని

-లెక్చరర్ ఉమాశేషారావు వైద్య

కామారెడ్డి ,అక్టోబర్ 18,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

దేవి అలంకరణ నవరాత్రి ఉత్సవాల్లో తొమ్మిదవ రోజును మహర్నవమిగాజరుపుకుంటారు. ఈపవిత్రమైనరోజునఅమ్మ వారు మహిషాసురమర్దిని దేవి గా భక్తులకు దర్శనమిస్తారు. సింహవాహనంపై అధిష్ఠించి, అనేక ఆయుధాలను ధరించిన అమ్మవారుదుష్టశిక్షణ,శిష్టరక్షణ కుప్రతీకగానిలుస్తారు.మహి షాసురుడనే రాక్షసుడినిసంహా రించి ధర్మాన్ని జగన్మాతను ఈ రోజున భక్తిశ్రద్ధలతో పూజిం చడం వల్ల ఆపదలు,భయాలు తొలగిసుఖశాంతులు,విజయా లు కలుగుతాయని భక్తుల వి శ్వాసం. సనాతన ధర్మ సంప్ర దాయంలో మహాకాళి, త్రిపుర సుందరి, దుర్గ, గౌరి, అన్నపూ ర్ణ,రాజరాజేశ్వరితదితరనామా లతో పూజలందుకునేఆదిపరా శక్తి సర్వజగత్తుకు అధిష్ఠాన దేవతగా, మోక్షప్రదాయినిగా, ఆనందదాయినిగా,శోకనాశినిగా, ఆర్తుల పాలిట అభయప్ర దాయినిగాకొలువుదీరుతుంది. మహిషాసురమర్దినితత్వంకేవలం ఒక రాక్షసుడిని సంహరిం చిన కథ మాత్రమేకాదుమనిషి లోని అజ్ఞానం, మూర్ఖత్వం, అహంకారం, కామం, క్రోధం, మోహం వంటి అంతర్గతదుర్గు ణాలను జ్ఞానమనే ఆయుధం తో జయించాలనే ఆధ్యాత్మిక సందేశాన్ని అందిస్తుంది. మహి షం అజ్ఞానానికి, జడత్వానికి ప్రతీకగా భావించబడుతుంది. చెడు, మంచి మధ్య విచక్షణ కోల్పోయి అహంకారంతో ప్ర వర్తించే మనస్తత్వాన్నిమహిషా సుర తత్వంగా అభివర్ణిస్తారు. అలాంటి అజ్ఞానంపై విజ్ఞానం సాధించేవిజయమేమహిషాసురమర్దిని ఆరాధనలోని అంత రార్థం. ఈ దేహంతో లోకంలో జీవిస్తున్న మనిషి లోకాన్ని తన స్వార్థంకోసంమాత్రమేవినియో గించుకోకుండా, సమాజానికి ఉపయోగపడే విధంగా జీవిం చాలనే సందేశాన్నికూడాఅమ్మ వారి ఆరాధన అందిస్తుంది. పురాణ కథనం ప్రకారం, దైత్య వంశంలోజన్మించినమహిషాసు రుడు మరణం లేని జీవితా న్ని కోరుకుంటూమేరుపర్వతం పై బ్రహ్మదేవుని కోసం ఘోరమై న తపస్సు చేశాడు.అతనితప స్సుకు మెచ్చిన బ్రహ్మదేవుడు ప్రత్యక్షమై వరం కోరుకోమని చెప్పగా, మహిషాసురుడు అమరత్వాన్ని ప్రసాదించమని



కోరాడు. అయితే జన్మించిన ప్రతి జీవికి మరణం తప్పదని వివరించిన బ్రహ్మదేవుడు, మరణానికి ఒక మార్గాన్ని విడిచిపెట్టి మరే వరమైనా కోరుకోవచ్చని తెలిపాడు. అప్పుడు మహిషాసురుడు స్త్రీని బలహీనురాలిగా భావిం చి, పురుషుల చేతిలో తనకు మరణం సంభవించకూడదని వరం కోరాడు. బ్రహ్మదేవుడు ఆ వరాన్ని అనుగ్రహించడంతో మహిషాసురుడు వరగర్వంతో దేవతలపై దండెత్తి వారిని ఓ డించి ఇంద్రపదవినిఆక్రమించా డు.దేవతలందరూత్రి మూర్తుల ను ఆశ్రయించగా, వారి తేజ స్సుల సమ్మేళనంతో మహాశక్తి స్త్రీరూపంలో అవతరించింది. శివుని తేజస్సు నుంచిముఖం, విష్ణువు తేజస్సు నుంచిబాహు వులు, బ్రహ్మదేవుని తేజస్సు నుంచి పాదాలు ఏర్పడినట్లు పురాణాలు వర్ణిస్తాయి. శివు డు త్రిశూలాన్ని, విష్ణువు సుద ర్శన చక్రాన్ని, ఇంద్రుడు వజ్రా యుధాన్ని, వరుణుడు పాశా న్ని, బ్రహ్మదేవుడు అక్షమాల ను, కమండలాన్ని, హిమవం తుడు సింహవాహనాన్ని సమర్పించారు. సర్వదేవతల ఆయుధాలను ధరించిన అమ్మవారు మహిషాసురుని సైన్యంతో భీకర యుద్ధం చేసి, అతని సేనాధిపతులను సంహా రించిన అనంతరం మహిషాసు రుడితో తలపడింది. మహిషా సురుడు మహిషరూపం,సింహ రూపం, మానవరూపం వంటి వివిధ రూపాలను ధరించి పోరాడినా చివరకు అమ్మవారి చేతిలో సంహరించబడ్డాడు. ఈ విధంగా ధర్మం అధర్మంపై సాధించిన విజయానికి ప్రతీ కగా మహిషాసురమర్దిని ఆరాధన ప్రసిద్ధి చెందింది. ఆశ్వయుజ శుద్ధ నవమి రోజున మహిషాసురమర్దిని దేవిని దర్శించుకుని పూజించ డం వల్ల శత్రుభయాలు తొలగి, సకల శుభాలు కలుగుతాయని భక్తులువిశ్వసిస్తారు.అమ్మవారి ఈ ఉగ్రరూపం దుష్టశక్తుల ను అణచివేసి, సజ్జనులను కాపాడే శక్తికి ప్రతీక. భక్తులకు ఆమె ఆనందాన్ని ప్రసాదిస్తే, అజ్ఞానం,బద్ధకం,అహంకారంతో జీవించేవారికి తన తత్వం ద్వారా క్రమశిక్షణ, ఆత్మపరిశీ లన అవసరాన్నితెలియజేస్తుం ది.అందుకేమహిషాసురమర్దిని ఆరాధనలోని పరమార్థం అజ్ఞా నంపై జ్ఞానం, చెడుపై మంచి, అధర్మంపై ధర్మం సాధించే వి జయమే. నవరాత్రుల్లోతొమ్మిద వ రోజున మహిషాసురమర్దిని దేవికి ప్రత్యేక పూజలు నిర్వ హించి, చండీ సప్తశతీ హోమం చేయడం సంప్రదాయంగా వ స్తోంది. అమ్మవారికి చిత్రాన్నం, గారెలు, వడపప్పు, పానకం నివేదనగా సమర్పిస్తారు. ఈ పర్వదినాన్నిపురస్కరించుకుని అనేక ప్రాంతాల్లో దసరా వేషాలు, పగటి వేషాలు వేసి ఇంటింటికీ తిరిగే సంప్రదాయం కూడా కొనసాగుతోంది. కొంద రు కళాకారులు, వివిధ వేష ధారణలు చేసే వారు తమ కళను ప్రదర్శిస్తూ గృహస్థుల నుంచి కానుకలు స్వీకరిస్తారు. గతంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులువిద్యార్థులను వెంటబెట్టుకుని ఇళ్లకు వెళ్లి మామూళ్లు స్వీకరించే ఆచా రం ఉండేది. విద్యార్థులు వెదురు కర్రలతో తయారు చేసిన, రంగు కాగితాలతో అలంకరించిన బాణాలను పట్టుకుని, రాగయుక్తంగా పాటలుపాడుతూఉపాధ్యాయుల వెంట నడిచేవారు. గృహస్థులు ఉపాధ్యాయులకు ధనరూపంలో, పిల్లలకు పప్పు బెల్లాల రూపంలో కానుకలు అందించేవారు.సంవత్సరమంతా సేవలందించిన వారికి దస రా సందర్భంగా కానుకలు ఇవ్వడాన్నిదసరామామూలుగా పిలుస్తారు. కొత్తగా వివా హమైన కుమార్తెను భర్తతో సహా ఇంటికి ఆహ్వానించి, నూతన వస్త్రాలు, కానుకలు అందించి సత్కరించడం కూడా అనేక కుటుంబాల్లో కొనసాగుతున్న సంప్రదాయం. ఇలా మహర్నవ మిఆధ్యాత్మిక తకు, భక్తికి,ధర్మ విజయానికి ప్రతీకగా నిలుస్తూ భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పరి రక్షణలో విశిష్ట స్థానాన్ని సంపాదించుకుంది. మహి షాసురమర్దిని దేవిని ఆరాధించి, అమ్మవారి అను గ్రహంతో సమాజంలో సుఖ శాంతులు, ధర్మబద్ధ మైన జీవనం, సర్వజ న శ్రేయస్సు నెలకొనాలని కోరుకుందాం.సర్వేజనో సుఖినోభవంతు

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

-మందుల పంపిణీకి రూ. 35వేల విరాళం అందించిన పాదురి కరుణ

మిర్యాలగూడ ప్రతినిధి//అక్టోబర్ 18:(తెలంగాణ పత్రిక):

ప్రజల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా మిర్యాలగూడ పట్టణంలోని నవజ్యోతి పాఠశాల ఆవరణలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్ గోపాలం శివన్నారాయణ పర్యవేక్షణలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సేవలు అందించారు. జీ.బి.ఆర్. ఫౌండేషన్ ఆధ్వర్యంలో, జన విజ్ఞాన వేదిక సహకారంతో నిర్వహించిన ఈ శిబిరం ద్వారా ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. శిబిరంలో మూర్ఛ, పక్షవాతం, బిపి షుగర్



రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా ఇచ్చారు. వర్ధంతి సందర్భంగా భర్త జ్ఞాపకార్థం రూ. 35 వేల విరాళం కీర్తిశేషులు పాదురి రామ్ సుందర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన సతీమణి పాదురి కరుణ ఈ ఉచిత వైద్య శిబిరంలో మందుల పంపిణీ ఖర్చుల నిమిత్తం రూ. 35,000ఆర్థిక సహాయం అందించారు. ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించడంతోపాటు అవసరమైన మందులను పంపిణీ చేయడం ఈ శిబిరం ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. ఆరోగ్య సమస్యల పట్ల నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, వైద్యుల సూచనలను పాటించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, డాక్టర్ సాహితీ, డాక్టర్ హితేష్, పాదూరి రమణారెడ్డి, కోలా శ్రీనివాస్, సత్యనారాయణ రావు, బక్కా శ్రీనివాస చారి, మోర్తాల శ్రీనివాసరెడ్డి, కోటా నాయక్ కేశవులు నక్క శ్రీనివాస్ , బొచ్చు కోటి రెడ్డి , శోభారాణి జయరాజు శ్రీనివాసరావు, కోటియా రవి తదితరులు పాల్గొన్నారు.

లింగాల శివాలయ నిర్మాణ పనులను పరిశీలించిన మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

-ఆలయ నిర్మాణాన్ని నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలి

సూర్యాపేట ॥ అక్టోబర్ 18 ॥ తెలంగాణ పత్రిక ॥

జిల్లా ప్రతినిధి భట్టు సంతోష్ తోళా నాయక్ ॥

సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండలంలోని లింగాల గ్రామంలో నిర్మాణంలో ఉన్న శివాలయాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి సందర్శించి, నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ పనులు ఎంతవరకు పూర్తయ్యాయి, ఇంకా చేపట్టాల్సిన పనులు ఏమున్నాయనే విషయాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. శివాలయ నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా పూర్తి చేయాలని, భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో ఆధ్యాత్మికతను పెంపొందించడంతో పాటు, ప్రజల విశ్వాసాలకు ప్రతీకలుగా నిలిచే దేవాలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పేర్కొన్నారు. శివాలయ నిర్మాణం పూర్తయితే గ్రామ ప్రజలకు ఆధ్యాత్మిక



ప్రశాంతతతో పాటు, భక్తులకు సౌకర్యవంతమైన దర్శన భాగ్యం కలుగుతుందని తెలిపారు. గ్రామ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఆలయ అభివృద్ధి పనులు కొనసాగాలని, ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామాల్లో ఐక్యతను, సోదరభావాన్ని మరింత పెంపొందిస్తాయని కొప్పుల వేణారెడ్డి అన్నారు.

దమ్మపేటలో అమ్మవారిని దర్శించుకున్న మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు





తెలంగాణ పత్రిక దమ్మపేట అక్టోబర్ 18

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా దమ్మపేట మండల కేంద్రంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాలను అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, భారత్ రాష్ట్ర సమితి పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు సందర్శించారు. దారా మల్లికార్జున రావు సముదాయం, గాంధీ బొమ్మ కేంద్రం, బంజారా కాలనీలలో వెలసిన అమ్మవారి మండపాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దారా మల్లికార్జున రావు సముదాయం వద్ద ఏర్పాటు చేసిన అన్నసమారాధన కార్యక్రమాన్ని మెచ్చా నాగేశ్వరరావు ప్రారంభించి, భక్తులకు స్వయంగా అన్నప్రసాదం వడ్డించారు. అనంతరం ఆయా మండపాల నిర్వహణ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపాధ్యక్షులు దారా మల్లికార్జున రావు, మాజీ ఉప సర్పంచ్ దారా యుగంధర్, వార్డు సభ్యులు దారా రాము, రూపా రాంబాబు, అబ్దుల్ జిన్నా, గాజుబోయిన యేసు, యార్లగడ్డ శ్రీనివాస్ రావు, శేషాద్రి, జలగం మనోజ్, వినోద్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో ఉన్న యువకుడికి పరామర్శ.. బాధిత కుటుంబాలకు భరోసా

– కష్టకాలంలో అండగా ఉంటానన్న మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

ఆత్మకూరు: అక్టోబర్ 18, (తెలంగాణ పత్రిక):





పరకాల మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకుడు చల్లా ధర్మారెడ్డి ఆత్మకూరు మండలంలో పర్యటించి అనారోగ్యంతో చికిత్స పొందుతున్న యువకుడిని పరామర్శించడంతో పాటు ఇటీవల మృతిచెందిన పలువురి కుటుంబాలను పరామర్శించారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. మండలంలోని కటాక్షపూర్ గ్రామ మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ నాయకుడు మచ్చిక యాదగిరి కుమారుడు సన్నీ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న చల్లా ధర్మారెడ్డి ఆయనను పరామర్శించారు. సన్నీ ఆరోగ్య పరిస్థితిని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం మండలంలోని హౌస్ బుజుర్గ్, కటాక్షపూర్, ఆత్మకూరు గ్రామాల్లో ఇటీవల మృతిచెందిన నీలం సారయ్య, వటుకుల నరసింహారెడ్డి, ఉప్పుల లింగమూర్తి కుటుంబాలను ఆయన పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటామని, కష్టకాలంలో వారికి తోడుగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. అనారోగ్యంతో బాధపడుతున్న సన్నీ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దసరా పండుగను ప్రశాంతంగా, సంతోషంగా జరుపుకోవాలి

–ప్రజల భద్రతకు పోలీస్ శాఖ నిరంతర పర్యవేక్షణ

–జిల్లా ఎస్పీ కె. నరసింహ

సూర్యాపేట ।। అక్టోబర్ 18 ।।తెలంగాణ పత్రిక ।। జిల్లా ప్రతినిధి భట్టు సంతోష్ తోళా నాయక్ ।।



సూర్యాపేట జిల్లా ప్రజలందరూ దసరా పండుగను సంతోషంగా, ఆనందోత్సాహాలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ కె. నరసింహ సూచించారు. పండుగ సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ నిరంతరం అప్రమత్తంగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పండుగ వేళ ప్రతి ఒక్కరూ మహిళలను గౌరవించాలని, ఇతరుల మనోభావాలను దెబ్బతీయకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. బెట్టింగ్‌లు, జూదం, గొడవలు, తగాదాలకు దూరంగా ఉండాలని, దసరా పండుగను సంప్రదాయబద్ధంగా, సోదరభావంతో జరుపుకోవాలని కోరారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రయాణాల్లో రహదారి భద్రతా నియమాలు పాటించాలి

దసరా సెలవుల్లో దూర ప్రాంతాలకు ప్రయాణించే వారు రహదారి భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని ఎస్పీ సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, అతివేగానికి దూరంగా ఉండాలని తెలిపారు. పండుగకు స్వగ్రామాలకు వచ్చే యువత గ్రామాల్లో శాంతియుత వాతావరణాన్ని కాపాడాలని, ఎలాంటి గొడవలకు తావివ్వకూడదని కోరారు.

ఇంటి భద్రతపై అప్రమత్తంగా ఉండాలి

దసరా సెలవుల్లో ఎక్కువ రోజులు ఇంటికి తాళం వేసి వెళ్లేవారు విలువైన వస్తువులను ఇంట్లో ఉంచకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రయాణ వివరాలను స్థానిక పోలీసులకు తెలియజేయాలని, ఇంటి భద్రత కోసం నిఘా కెమెరాలు, అలారం వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.

పిల్లల విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి

పండుగ సెలవుల్లో పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎస్పీ సూచించారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని, ప్రమాదకర ప్రాంతాల్లో ఆడుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రజల భద్రత కోసం పోలీస్ శాఖ నిరంతరం పర్యవేక్షణ చేపడుతుందని, ప్రజలందరూ పోలీసులకు సహకరించి దసరా పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు.

అత్యవసర సమయంలో సంప్రదించాల్సిన నంబర్లు

– పోలీస్ అత్యవసర సేవలు: 112

– సూర్యాపేట జిల్లా పోలీస్ నియంత్రణ గది: 8712686026, 8712686057

– లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలి.

కోటగిరిలో 3వ.రోజు వైభవంగా శ్రీ శత చండియాగం

దుష్టశిక్షణ.. శిష్టరక్షణకు ప్రతీక దుర్గాభవాని.

కోటగిరి తెలంగాణ పత్రిక అక్టోబర్ 18.





కోటగిరి మండల కేంద్రంలోని శ్రీ సార్వజనిక్ దేవి శరన్నవరాత్రిఎ 25వ రథోత్సవ వేడుకల్లో భాగంగా విఠలేశ్వర మందిరం వద్ద శ్రీ శత చండీయాగంలో మాజీ సర్పంచ్ పత్తి లక్ష్మణ్ దంపతులు, పోలా అశ్విని సేటు దంపతులు వివిధ జంటలు దంపతులు చండీయాగంలో పాల్గొన్నారు. దసరా శరన్నవరాత్రుల ముగింపు సందర్భంగా కోటగిరి ఉమ్మడి మండల కేంద్రాలతో పాటు వివిధ గ్రామాల్లో భక్తులు దుర్గాభవాని అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజిస్తున్నారు. మహిషాసురుడిని సంహరించి ధర్మాన్ని కాపాడిన ఆదిపరాశక్తిగా దుర్గాదేవిని కొలుస్తారు. పురాణాల ప్రకారం తొమ్మిది రోజులపాటు జరిగిన యుద్ధంలో మహిషాసురుడిని సంహరించిన అమ్మవారి విజయానికి గుర్తుగా శరన్నవరాత్రులు, విజయదశమి పండుగలను జరుపుకుంటారు. చెడుపై మంచి, అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి దుర్గాభవాని ప్రతీకగా నిలుస్తుంది. అమ్మవారి కృపతో ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, పాడిపంటల సమృద్ధి కలగాలని భక్తులు ప్రార్థిస్తున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సార్వజనిక్ శరన్నవరాత్రి కమిటీ సభ్యులు మాజీ సర్పంచ్ పత్తి లక్ష్మణ్ పోల అశ్విని సెట్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

లో వోల్టేజ్ సమస్యను ఎస్పై సనత్ రెడ్డి ఆదేశాలతో పరిష్కరించిన విద్యుత్ అధికారులు

ఓదెల తెలంగాణ పత్రికఅక్టోబర్ 18



ఓదెల మండలం పొత్కపల్లి పోలీస్ స్టేషన్‌లో నెలకొన్న లోవోల్టేజ్ సమస్యను ఎస్పై సనత్ కుమార్ చొరవతో విద్యుత్ శాఖ అధికారులు పరిష్కరించారు. సమస్యను విద్యుత్ శాఖ ఏడీఈ తౌటం రవీందర్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయించారు. సమస్యను త్వరితగతిన పరిష్కరించిన విద్యుత్ శాఖ అధికారులకు ఎస్పై కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఏడీఈ తౌటం రవీందర్‌తో పాటు సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వర్‌రావు, అసిస్టెంట్ లైన్‌మెన్ నవీన్ కుమార్, రాగిడి శ్రీనివాసరెడ్డి, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

డబ్ల్యూపిఎస్ - జిఏ వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కల్చరల్ మీట్ డిపార్ట్మెంటల్ పోటీలు.



భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక అక్టోబర్ 18

కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ సిహెచ్ వెంకటరమణ ఆదేశానుసారం కొత్తగూడెం ఏరియాలో డబల్యూపిఎస్ ఁ జిఏ వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ (డబ్ల్యూ పి ఎస్ఁ జిఏ) ఆధ్వర్యంలో ఆదివారం న కల్చరల్ మీట్ డెపార్ట్మెంటల్ పోటీలు ఆర్ సిఓఏ క్లబ్, రుద్రంపూర్, కొత్తగూడెం నందు ప్రారంభించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా డివైపిఎం జి.హరీష్ (హానరరీ సెక్రటరీ), ఎఐటియూసి ప్రతినిధి ఎం.మధుకృష్ణ , ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్ ప్రారంభించినారు. డివైపిఎం జి.హరీష్ మాట్లాడుతూ, కల్చరల్ మీట్ సంస్కృతి మరియు కళల ద్వారా సమాజం అనేక మార్పులకు అలాగే ప్రతి ఒక్కరి వ్యక్తిగత వికాసానికి తోడ్పడుతుందని అన్నారు. క్రీడాకారులందరూ క్రీడా స్ఫూర్తితో ఆటలు ఆడాలని, కొత్తగూడెం ఏరియాకి రీజనల్ లెవెల్, కంపెనీ లెవెల్, కోల్ ఇండియాలో పాల్గొన్ని అధిక సంఖ్యలో బహుమతులు గెలచి, కొత్తగూడెం ఏరియా ప్రతిభ చూపాలని క్రీడలో పాల్గొనుటకు వచ్చిన క్రీడాకారులకు ఈ సందర్భంగా తెలియజేశారు. యూనియన్ ప్రతినిధులు కల్చరల్ మీట్ లో ఆడుటకు వచ్చిన క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో డివైపిఎం జి.హరీష్ తో పాటు ఎఐటియూసి ప్రతినిధి ఎం. మధు కృష్ణ , ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, స్పోర్ట్స్ జనరల్ కాప్టెన్ రాజ శేఖర్ కల్చరల్ మీట్ లో పాల్గొన్న క్రీడాకారులు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

గంట్లకుంటలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

–గ్రామ సర్పంచ్ ముత్తినేని యాకలక్ష్మి సోమన్న ఆధ్వర్యంలో సంబరాలు



పెద్దవంగర , అక్టోబర్ 18 తెలంగాణ పత్రిక:

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ వేడుకలు గంట్లకుంట గ్రామంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ముత్తినేని యాకలక్ష్మి సోమన్న ఆధ్వర్యంలో మహిళలు, యువతులు, చిన్నారులు బతుకమ్మ సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. తంగేడు, గునుగు, బంతి, చేమంతి తదితర రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించి, సంప్రదాయ పాటలు పాడుతూ ఆటపాటలతో సందడి చేశారు. “పోయిరా బతుకమ్మ.. పోయిరావమ్మా.. మళ్లీ వచ్చే ఏడాది రావమ్మా.. మా పిల్లాపాపలను సల్లంగా చూడు తల్లీ..” అంటూ మహిళలు ఆలపించిన పాటలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. అనంతరం మహిళలు భక్తిశ్రద్ధలతో బతుకమ్మలను నిమజ్జనం చేసి, ఒకరికొకరు పసుపు, కుంకుమలు, ప్రసాదాలు అందించుకున్నారు. తొమ్మిది రోజులపాటు సంప్రదాయబద్ధంగా కొనసాగిన బతుకమ్మ సంబరాలు సద్దుల బతుకమ్మతో ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా సర్పంచ్ ముత్తినేని యాకలక్ష్మి సోమన్న మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఐక్యతకు, ప్రకృతి ఆరాధనకు, మన సంస్కృతి వైభవానికి ప్రతీక అని పేర్కొన్నారు. తెలంగాణ సంప్రదాయాలను భావితరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. గ్రామ ప్రజలకు, మహిళలకు సద్దుల బతుకమ్మ, విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

అశ్వాపురం గ్రామంలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎంపీపీ ముత్తినేని సుజాత



అక్టోబర్ 18 అశ్వాపురం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

అశ్వాపురం మండల కేంద్రంలోని రామాలయం వీధిలో నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో అశ్వాపురం మాజీ ఎంపీపీ ముత్తినేని సుజాత పాల్గొన్నారు. స్థానిక మహిళలతో కలిసి ఆమె బతుకమ్మ పూలను పేర్చి, ఆటపాటలతో సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళలందరికీ సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముత్తినేని సుజాత మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచుల గొప్ప పండుగ బతుకమ్మ అని, పూలతో బతుకమ్మను పేర్చి భక్తి శ్రద్ధలతో జరుపుకునే ఈ పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతీక అని అన్నారు. ఆడపడుచులందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో రామాలయం వీధి మహిళలు, చిన్నారులు, స్థానిక నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్

బతుకమ్మ పూలకు వెళ్లి ఎలుగుబంటి దాడిలో గాయపడ్డ వ్యక్తి

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్, 18, తెలంగాణ పత్రిక.



రుద్రంగి మండల కేంద్రానికి చెందిన వంకాయల లక్ష్మణ్ పై ఎలుగుబంటి దాడి చేసింది.బతుకమ్మ పండుగ సందర్భంగా తంగేడు పూల కోసం సమీపంలోని గుట్ట ప్రాంతానికి వెళ్లగా, అక్కడ మాటు వేసి ఉన్న ఎలుగుబంటి ఒక్కసారిగా దాడి చేసినట్లు సమాచారం. ఈ దాడిలో లక్ష్మణ్ కు తలపై తీవ్ర గాయాలయ్యాయి.స్థానికులు గమనించి వెంటనే అతన్ని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం చికిత్స పొందుతున్నట్లు తెలుస్తోంది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

సీఐటీయూ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



తెలంగాణ పత్రిక /దమ్మపేట /అక్టోబర్ 18



ప్రకృతి మానవాళికి అందించిన వాటిలో పువ్వులకు ప్రత్యేక స్థానం ఉందని, రంగురంగుల పువ్వులు సంతోషానికి చిహ్నాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ అన్నారు. తెలంగాణ సమాజం పువ్వులను ఆరాధిస్తూ తమ బాధలను, గాథలను చెప్పుకునే పండుగే బతుకమ్మ అని పేర్కొన్నారు. ఆదివారం సీఐటీయూ మండల కమిటీ ఆధ్వర్యంలో దమ్మపేటలోని సీఐటీయూ కార్యాలయం వద్ద బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిట్టల అర్జున్ మాట్లాడుతూ ప్రకృతిని, పూలను ఆరాధించే గొప్ప సంస్కృతి తెలంగాణ సొంతమని అన్నారు. మహిళలు ప్రధానంగా జరుపుకునే బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. పాలకులు మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తూ, వారి సంక్షేమం కోసం చిత్తశుద్ధితో కృషి చేసినప్పుడే బతుకమ్మ స్ఫూర్తిని కొనసాగించిన వారమవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ మురహరి రఘు, బాబురావు, సత్యవతి, వెంకటలక్ష్మి, ఈశ్వరమ్మ, పసుమర్తి కుమారి, అత్తులూరి కుమారి, గంగ అశ్విని తదితరులు పాల్గొన్నారు.

బొంరాస్ పేట్ మండలమంతా బతుకమ్మ సంబరాల సందడి

పూల పండుగతో పల్లెల్లో పండుగ శోభ.. సంప్రదాయ పాటలు, ఆటలతో మహిళల సందడి

బొంరాస్ పేట్ (అక్టోబర్ 18)తెలంగాణ పత్రిక ప్రతినిధి:

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ పండుగ బొంరాస్ పేట్ మండలంలోని పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. బొంరాస్ పేట్‌తో పాటు లోతుకుంట, సూర్య నాయక్ తండా, దేవుల నాయక్ తండా, మెట్లకుంట, తుంకిమెట్ల తదితర గ్రామాల్లో మహిళలు, ఆడపడుచులు ఉత్సాహంగా బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలు పండుగకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మల చుట్టూ చేరి పాటలు పాడుతూ, చప్పట్లు కొడుతూ ఉత్సాహంగా వేడుకలను జరుపుకున్నారు. గ్రామాల్లో ఎక్కడ చూసినా బతుకమ్మ పాటలు, మహిళల సందడితో పండుగ వాతావరణం నెలకొంది. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతిపై ప్రేమకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో ప్రత్యేకంగా జరుపుకుంటారు. పూలను పూజిస్తూ, సంప్రదాయాలను గౌరవిస్తూ మహిళలు ఈ వేడుకల్లో పాల్గొనడం పండుగ విశిష్టతను చాటిచెప్పింది. మండలంలోని వివిధ గ్రామాల్లో సద్దుల బతుకమ్మ వేడుకలు ఒకే సమయంలో ఉత్సాహంగా జరగడంతో పల్లెలన్నీ పండుగ శోభను సంతరించుకున్నాయి. తరతరాలుగా వస్తున్న తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించడం విశేషం. మహిళల ఐక్యతను చాటిచెప్పిన ఈ పూల పండుగ మండలవ్యాప్తంగా ఆనందోత్సాహాలను నింపింది.

ఆకాశంలో ధరలు.. అగాధంలో బడ్జెట్..!

తెలుగు రాష్ట్రాల్లో అనేక కుటుంబాలకు బియ్యం ప్రధాన ఆహారం. రోజువారీ జీవితంలో అత్యంత అవసరమైన ఈ బియ్యం ధరలు పెరిగితే దాని ప్రభావం ప్రతి ఇంటిపైనా పడుతుంది. గతంలో కిలో సన్నబియ్యం సుమారు రూ.50కు లభించేదని, ఇప్పుడు కొన్ని ప్రాంతాల్లో నాణ్యత, రకం, విక్రయ కేంద్రాన్ని బట్టి రూ.80 నుంచి రూ.90 వరకు ధర పలుకుతోందని వినియోగదారులు చెబుతున్నారు. సాధారణ బియ్యం ధరలు సైతం పెరిగాయని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. బియ్యం ధరల్లో ఈ మార్పులు నెలవారీ కుటుంబ బడ్జెట్‌పై ప్రభావం చూపుతున్నాయి. నలుగురు సభ్యులున్న కుటుంబం నెలకు అవసరమైన బియ్యం కొనుగోలుకే అదనంగా ఖర్చు చేయాల్సి వస్తే, ఇతర అవసరాలకు కేటాయించే డబ్బును తగ్గించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.

పప్పులు, నూనెలు.. ప్రతిదీ భారమే!

బియ్యంతో పాటు వంటింట్లో నిత్యం ఉపయోగించే కందిపప్పు, ఇతర పప్పులు, వంటనూనెల ధరలు కూడా వినియోగదారులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. కందిపప్పు కిలో ధర రూ.150 నుంచి రూ.160కు పైగా పలుకుతున్నట్లు మార్కెట్ ధరల వివరాలు సూచిస్తున్నాయి. పల్లీ నూనె, సన్‌ఫ్లవర్ నూనె, పామాయిల్ ధరలు బ్రాండ్, నాణ్యతను బట్టి మారుతున్నాయి. ఇక ఉల్లిపాయలు, టమాటాలు, ఇతర కూరగాయల ధరలు ఎప్పుడు పెరుగుతాయో.. ఎప్పుడు తగ్గుతాయో తెలియని పరిస్థితి ఉందని కొనుగోలుదారులు అంటున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఉల్లిపాయల ధర కిలోకు రూ.80 వరకు చేరిందని చెబుతున్నారు. అయితే ప్రాంతాన్ని బట్టి ధరల్లో వ్యత్యాసాలు ఉండటంతో మార్కెట్ వారీగా ధరలను పరిశీలించాల్సిన అవసరం ఉంది. వంటింటికి అవసరమైన ప్రతి వస్తువుపై అదనపు ఖర్చు పడుతుండటంతో కుటుంబాలు కొనుగోళ్ల విషయంలో ఆచితూచి వ్యవహరిస్తున్నాయి. గతంలో ఎంత అవసరమైతే అంత కొనుగోలు చేసే పరిస్థితి ఉండేదని, ఇప్పుడు ధరలను చూసుకుని పరిమితంగా సరుకులు తీసుకోవాల్సి వస్తోందని పలువురు వినియోగదారులు చెబుతున్నారు.

వాతావరణ మార్పుల ప్రభావం ఎంత?

వర్షాభావ పరిస్థితులు, పంటల దిగుబడుల్లో మార్పులు, రవాణా వ్యయాలు, నిల్వలు, మార్కెట్‌లో డిమాండ్--సరఫరా మధ్య వ్యత్యాసాలు వ్యవసాయ ఉత్పత్తుల ధరలపై ప్రభావం చూపే అంశాలు. ఎల్‌నినో వంటి వాతావరణ పరిణామాలు కొన్ని ప్రాంతాల్లో వర్షపాతాన్ని ప్రభావితం చేసే అవకాశం ఉన్నప్పటికీ, ప్రతి వస్తువు ధర పెరుగుదలకు అదే ఒక్క కారణమని చెప్పలేం. వరి, పప్పుధాన్యాలు, నూనెగింజల సాగు పరిస్థితులు, పంట దిగుబడులు, మార్కెట్‌లో అందుబాటులో ఉన్న నిల్వలు వంటి అంశాలపై ధరలు ఆధారపడి ఉంటాయి. అంతర్జాతీయ మార్కెట్లలో మార్పులు, దిగుమతుల వ్యయం, ఇంధన ధరలు కూడా కొన్ని వస్తువుల ధరలపై ప్రభావం చూపవచ్చు. అందువల్ల ధరల పెరుగుదలకు అసలు కారణాలను గుర్తించేందుకు వ్యవసాయ శాఖ, పౌరసరఫరాల శాఖ, మార్కెటింగ్ శాఖలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉంది.

ఉచిత రేషన్ ఉన్నా.. అదనపు ఖర్చులకు పరిష్కారమేదీ?

ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా అర్హులైన రేషన్ కార్డుదారులకు బియ్యం అందుతున్నప్పటికీ, కుటుంబ అవసరాలు బియ్యంతోనే పూర్తికావు. పప్పులు, వంటనూనెలు, కూరగాయలు, పాలు, ఇతర నిత్యావసర వస్తువులను బహిరంగ మార్కెట్‌లోనే కొనుగోలు చేయాల్సి ఉంటుంది. పాఠశాలలకు వెళ్లే పిల్లల ఖర్చులు, ఇంటి అద్దె, విద్యుత్ బిల్లులు, వైద్య అవసరాలు, ప్రయాణ ఖర్చులు కూడా కుటుంబ బడ్జెట్‌లో భాగమే. ఇలాంటి పరిస్థితుల్లో ఆహార వస్తువుల ధరలు పెరిగితే తక్కువ ఆదాయం కలిగిన కుటుంబాలపై ప్రభావం మరింత ఎక్కువగా ఉంటుంది. రేషన్ బియ్యం అందడం ఒకవైపు ఊరటనిచ్చినా, మిగతా నిత్యావసరాల ధరలు అందుబాటులో లేకపోతే కుటుంబాల ఆర్థిక ఇబ్బందులు తగ్గవని వినియోగదారులు అభిప్రాయపడుతున్నారు.

ధరల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి

నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. మార్కెట్‌లో సరుకుల నిల్వలు, సరఫరా పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని సూచిస్తున్నారు. అక్రమ నిల్వలు, కృత్రిమ కొరత సృష్టించే ప్రయత్నాలు ఉన్నాయా అనే అంశాన్ని తనిఖీ చేయాలని అంటున్నారు. అవసరమైన చోట రాయితీ ధరలకు బియ్యం, పప్పులు, వంటనూనెలు వంటి వస్తువులను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా తక్కువ ఆదాయం కలిగిన కుటుంబాలకు ఉపశమనం కలిగించవచ్చు. రైతులకు గిట్టుబాటు ధర లభించేలా చూడటంతో పాటు వినియోగదారులకు సరుకులు సరసమైన ధరలకు అందేలా సరఫరా వ్యవస్థను మెరుగుపరచడం కూడా ముఖ్యమే. ధరల నియంత్రణ పేరుతో రైతులకు నష్టం కలగకుండా, మధ్యవర్తుల ప్రభావం తగ్గేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. మార్కెట్‌లో పోటీ, పారదర్శక ధరల సమాచారం, సకాలంలో సరఫరా వంటి అంశాలు కూడా కీలక పాత్ర పోషిస్తాయి.

పండుగ ఆనందం ఖర్చులకే పరిమితం కావొద్దు!

పండుగ అనేది కేవలం ఆచార వ్యవహారం కాదు.. కుటుంబాలు కలిసే సందర్భం, సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక. కానీ పెరుగుతున్న నిత్యావసర ధరల కారణంగా పండుగ ఖర్చుల కోసం కూడా ముందుగానే లెక్కలు వేసుకోవాల్సి వస్తోందని సామాన్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు పెరుగుతున్న ధరలు.. మరోవైపు పరిమిత ఆదాయం.. ఈ రెండింటి మధ్య కుటుంబాన్ని నడిపించడం గృహిణులకు పెద్ద సవాలుగా మారుతోంది. ముఖ్యంగా రోజువారీ కూలీలు, చిన్న ఉద్యోగులు, చిరు వ్యాపారులు, అసంఘటిత రంగ కార్మికులు ధరల మార్పులను తట్టుకోవడం కష్టంగా భావిస్తున్నారు. ప్రభుత్వం, మార్కెట్ నియంత్రణ సంస్థలు, సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి నిత్యావసరాల ధరలపై వాస్తవ పరిస్థితులను పరిశీలించాలి. అవసరమైన చోట తక్షణ చర్యలు తీసుకోవాలి. ధరల పెరుగుదలపై పారదర్శక సమాచారం అందిస్తూ ప్రజలకు ఉపశమనం కలిగించే మార్గాలను అన్వేషించాలి. సామాన్యుడి ప్రశ్న ఒక్కటే.. ఆదాయం పెరగకపోయినా ఖర్చులు ఎందుకు పెరుగుతున్నాయి? పండుగ పూట కూడా వంటింటి బడ్జెట్ గురించి ఆందోళన చెందాల్సిందేనా? నిత్యావసరాలు అందుబాటు ధరల్లో లభించేలా చర్యలు తీసుకున్నప్పుడే పండుగ ప్రతి ఇంట్లో నిజమైన ఆనందాన్ని నింపుతుంది.

ఉరుములు, మెరుపులతో తెలంగాణలో వర్షాలు..!

తెలంగాణలోని పలు జిల్లాల్లో సోమవారం ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఉమ్మడి వరంగల్, రంగారెడ్డి, నల్గొండ, ఖమ్మం, మహబూబ్‌నగర్, హైదరాబాద్, కరీంనగర్ జిల్లాల్లో అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశం ఉందని స్పష్టం చేసింది. మంగళవారం, బుధవారాల్లో కూడా పలు జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. ఉత్తర తమిళనాడు, దక్షిణ కోస్తాంధ్ర మీదుగా ఏర్పడిన ఉపరితల ఆవర్తనం, దక్షిణ కోస్తాంధ్ర నుంచి వాయువ్య బంగాళాఖాతం వరకు ఏర్పడిన ద్రోణి కారణంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని స్పష్టం చేసింది. ఇంకోవైపు శనివారం భద్రాద్రి కొత్తగూడెం, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, నారాయణపేట తదితర జిల్లాల్లో అక్కడక్కడా మోస్తరు వర్షాలు కురిశాయి.

అకాల వర్షంతో రైతుల హర్షం

ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు లేక అల్లాడుతున్న వేళ నారాయణపేట జిల్లా మాగనూరు మండలంలో శనివారం అకస్మాత్తుగా భారీ వర్షం కురిసింది. సుమారు అర్ధ గంటకు పైగా తీవ్రమైన ఉరుములతో వాన దంచికొట్టింది. చాలా రోజుల తర్వాత కురిసిన వర్షంతో ఒక్కసారిగా వాతావరణం చల్లగా మారగా స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. నీటి ఎద్దడితో సతమతమవుతున్న పంటలకు సైతం ఈ వర్షం ఓ తడిని అందించడంతో వారం పాటు ఇబ్బంది లేదని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

హైదరాబాద్ శివారులో జోరు వాన

హైదరాబాద్ శివారు ప్రాంతమైన హయత్ నగర్, అబ్దుల్లాపూర్ మెట్, ఇబ్రహీంపట్నం ప్రాంతాల్లోనూ జోరువాన పడింది. చాలారోజుల తరువాత కురిసిన వాన స్థానికులకు సంతోషాన్నిచ్చింది. చలికాలం ప్రారంభమైన ఎల్‌నినో ప్రభావంతో ఉదయంతో పాటు రాత్రి వేళ కూడా ఉష్ణోగ్రతలు భారీగానే ఉన్నాయి. కానీ నిన్నటి నుంచి ఉష్ణోగ్రతలు కాస్త తగ్గుముఖం పట్టాయి. రాత్రి టెంపరేచర్ కూడా 4 డిగ్రీల వరకు తగ్గింది. ఇవాళ కూడా ఉదయం నుంచి ఆకాశం మేఘావృతమై ఉంది. వర్షం కురవకపోయినా వాతావరణం చల్లగా ఉండటంతో నగరవాసులకు ఊరట లభిస్తోంది. నేటి నుంచి పలు జిల్లాలకు భారీ వర్షసూచన ఉండటంతో వాతావరణ శాఖ ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది.రి

శబరిమల నూతన ప్రధాన అర్చకుడిగా అరీక్కర సుబ్రహ్మణ్యన్ శంకర నంబూద్రి ఎంపిక..!

శబరిమల అయ్యప్పస్వామి దేవాలయానికి కొత్త ప్రధాన అర్చకుడిని ఎంపిక చేశారు. డ్రా విధానంలో తిరువాంకూర్ దేవస్వం బోర్డు ఈ ఎంపికను నిర్వహించింది. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శబరిమల అయ్యప్పస్వామి దేవాలయం కొత్త ప్రధాన అర్చకుడిగా అరీక్కర సుబ్రహ్మణ్యన్ శంకర నంబూద్రి ఎంపికయ్యారు. మరికొద్ది రోజుల్లో మండల- మకరవిలక్కు యాత్ర సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో అధికారులు ఈ ఎంపిక ప్రక్రియను పూర్తి చేశారు. అలాగే, శబరిమల ఆలయానికి 100 మీటర్ల దూరంలో ఉన్న ప్రసిద్ధ మలికప్పురం దేవి ఆలయ నూతన ప్రధాన అర్చకుడిగా ఎ. దామోదరన్ నంబూద్రి ఎంపికయ్యారు. ఈ ఇద్దరు ప్రధాన అర్చకులను డ్రా విధానంలో ఎంపిక చేశారు. పందళం రాజకుటుంబానికి చెందిన చిన్నారులతో డ్రా తీయించడం సంప్రదాయంగా వస్తోంది. ఈ సారి కూడా ఆలయంలో ఆదివారం తెల్లవారుజామున పూజల అనంతరం డ్రా తీశారు. శబరిమల ప్రధాన అర్చక పదవి కోసం తుది పరిశీలన జాబితాలో మొత్తం ఏడుగురు అర్చకుల పేర్లు పోటీలో నిలిచాయి. వారిలో అరీక్కర సుబ్రహ్మణ్యన్ శంకర నంబూద్రి పేరు డ్రా విధానం ద్వారా ఎంపికైంది. కొత్తగా ఎంపికైన ఇద్దరు ప్రధాన అర్చకులు నవంబరు 16వ తేదీన బాధ్యతలు స్వీకరిస్తారు. మరుసటి రోజు, అంటే నవంబరు 17న మండల-మకరవిలక్కు యాత్ర సీజన్ ప్రారంభం అవుతుంది. ఈ సందర్భంగా ఆలయం తలుపులు తెరుచుకుంటాయి. వీరి ఆధ్వర్యంలోనే స్వామివారి నిత్య పూజలు, ఉత్సవాలను నిర్వహించనున్నారు. ప్రస్తుతం శబరిమల ఆలయ ప్రధాన అర్చకుడిగా త్రిశూర్‌కు చెందిన ప్రసాద్ ఇ.డి., మలికప్పురం ఆలయ మేల్‌శాంతిగా కొల్లామ్‌కు చెందిన మను నంబూద్రి ఎం.జి. బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. నవంబరు 16తో వీరి పదవీకాలం పూర్తికానుంది.

ప్రధాన అర్చకుల నేపథ్యం

తిరువనంతపురానికి చెందిన శంకర నంబూద్రి ప్రస్తుతం ప్రసిద్ధ పజవంగడి గణపతి ఆలయ ప్రధాన అర్చకుడిగా సేవలందిస్తున్నారు. గత 21 సంవత్సరాలుగా ఆయన వివిధ్న దేవాలయాల్లో ప్రధాన అర్చకుడిగా బాధ్యతలు నిర్వర్తించారు. గతంలో తిరువనంతపురంలోని నెడుమంగడ్ భగవతి ఆలయం, కొట్టాయం ఆలయం, దిల్లీలోని ఆర్.కే. పురం అయ్యప్ప ఆలయం, తైకాడ్ శాస్త ఆలయాలలో ఆయన ప్రధాన అర్చకులుగా పనిచేసిన అనుభవం ఉంది. ఇక కోజికోడ్ జిల్లా వడకర ప్రాంతానికి చెందిన ఎ. దామోదరన్ నంబూద్రి, ప్రస్తుతం పయ్యోలి కీళూరులోని మహావిష్ణు ఆలయ ప్రధాన అర్చకుడిగా పనిచేస్తున్నారు.

భగవంతుని కృప వల్లే : శంకర నంబూద్రి

శబరిమల ఆలయ ప్రధాన అర్చకుడిగా తన ఎంపికపై శంకర నంబూద్రి హర్షం వ్యక్తం చేశారు. శబరిమల అయ్యప్పస్వామికి సేవ చేసే భాగ్యం లభించడం తనకు జీవితంలో లభించిన అతిపెద్ద అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. తన పదవీకాలంలో ఎటువంటి పొరపాట్లకు గానీ, ఆర్థికపరమైన ఆశలకు గానీ తావులేకుండా అత్యంత నిబద్ధతతో భగవంతునికి, భక్తులకు సేవ చేస్తానని వివరించారు. తన జీవనానికి కావలసింది దేవుడు ఇప్పటికే పుష్కలంగా ఇచ్చాడని, ఇప్పుడు దైవ సేవ మాత్రమే తన ముందున్న లక్ష్యమన్నారు. 2020కు ముందే తాను శబరిమల ప్రధాన అర్చక పదవికి దరఖాస్తు చేసుకున్నానని, అప్పటి నుంచి పజవంగడి గణపతి ఆలయంలో సేవలు అందిస్తున్నానని తెలిపారు. ఆ ఆలయం భారత సైన్యం యాజమాన్యంలో ఉన్నందున ప్రత్యేక అనుమతులు అవసరమయ్యాయని, ఈసారి ఆర్మీ అధికారుల నుంచి అనుమతి లభించడంతో మళ్లీ దరఖాస్తు చేశానని చెప్పారు. గతంలో దరఖాస్తు చేసిన సమయంలో జాబితాలో పేరు చివర్లో వచ్చేదని, గణపతి భగవానుని అనుగ్రహం వల్ల ఈసారి మొదటి స్థానంలో వచ్చిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ ఏడాది ఎంపిక ప్రక్రియలో కఠినమైన నిబంధనలు చేర్చడం వల్ల కష్టతరంగా మారినప్పటికీ, తాను ఏమాత్రం ఆందోళన చెందలేదని తెలిపారు. తాను 21 సంవత్సరాలుగా ప్రధాన అర్చకుడిగా సేవలందిస్తున్నానని, అందువల్ల ఈ ప్రక్రియ తనకు అంత పెద్ద సమస్యగా అనిపించలేదని, ఎంపికవుతాననే నమ్మకం కచ్చితంగా ఉండేదని, ఇదంతా దేవుడి కృప అని శంకర నంబూద్రి పేర్కొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

-కట్టమైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న
-రాజేంద్రనగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్
-యువనేత పట్లోళ్ల కార్తీక్ రెడ్డి

రాజేంద్రనగర్ ప్రతినిధి అక్టోబర్ 18 తెలంగాణ పత్రిక.

పురాతన రహదారి పునరుద్ధరణతో ఆలయ స్థలానికి ఇబ్బంది కలగకుండా చూడాలి: కమిటీ సభ్యుల వినతి
ఎకరం భూమి కేటాయింపునకు కృషి చేస్తానని కార్తీక్ రెడ్డి హామీ
రాజేంద్రనగర్:శ్రీమహాలక్ష్మి అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో సుభిక్షంగా ఉండాలని బీఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి,యువనేత పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆకాంక్షించారు. బుద్వేల్ టీచర్స్ కాలనీలోని శ్రీశ్రీశ్రీ కట్టమైసమ్మ ఆలయంలో ప్రధాన అర్చకులు తాళ్ళపాక సత్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో వైభవోపేతంగా జరుగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడో రోజు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఆలయ కమిటీ సభ్యులు ఆయనను



శాలువాతో ఘనంగా సత్కరించారు.

ఆలయ అభివృద్ధికి సహకరిస్తా

ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి,భవిష్యత్తులో భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనపై కార్తీక్ రెడ్డి చర్చించారు.ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు.ఆలయాల అభివృద్ధికి మరింత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.

పురాతన రహదారి పనులతో ఆలయ స్థలంపై ఆందోళన

బుద్వేల్ నుంచి రాజేంద్రనగర్ వరకు ఉన్న పురాతన రహదారి పునరుద్ధరణకు అధికారులు చర్యలు చేపడుతున్న నేపథ్యంలో ఆలయ స్థలం అంశం తెరపైకి వచ్చింది.రహదారి పనులు ఆలయ ప్రాంగణం మీదుగా జరిగితే దేవాలయానికి సంబంధించిన స్థలం కోల్పోవాల్సి వస్తుందని ఆలయ కమిటీ సభ్యులు కార్తీక్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.ఆలయానికి నష్టం కలగకుండా చూడటంతో పాటు,వర్సిటీ అధికారులతో మాట్లాడి దేవాలయానికి ఒక ఎకరం భూమి కేటాయించేలా చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.

ఎకరం భూమి కేటాయింపునకు కృషి చేస్తా

కమిటీ సభ్యుల విజ్ఞప్తిపై స్పందించిన కార్తీక్ రెడ్డి. సంబంధిత వర్సిటీ అధికారులతో చర్చించి ఆలయానికి ఒక ఎకరం భూమి కేటాయించేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఆలయ కమిటీ సభ్యులు,బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆత్మకూరులో బతుకమ్మ సంబరాలు.. పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి, డీసీసీ అధ్యక్షుడు ఇనగాల

ఆత్మకూర్, అక్టోబర్18, (తెలంగాణ పత్రిక):

హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలు పండుగ శోభను సంతరించుకున్నాయి. ఈ వేడుకల్లో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి, హనుమకొండ డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రాంరెడ్డి పాల్గొని మహిళలతో కలిసి బతుకమ్మ సంబరాల్లో భాగస్వాములయ్యారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా జరుపుకున్నారు. రంగురంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలను ఏర్పాటు చేసి, సంప్రదాయ పాటలు పాడుతూ సంబరాలు నిర్వహించారు. ఈ వేడుకలతో ఆత్మకూరు మండల కేంద్రంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి





ప్రకాశ్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రాంరెడ్డి ప్రజలకు, మహిళలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ఐక్యతకు, ప్రకృతితో మమేకమైన జీవన విధానానికి బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో ఇలాంటి పండుగలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల అధ్యక్షులు రేవూరి జలంధర్ రెడ్డి ఆత్మకూరు సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజు, ఏరుకొండ రవీందర్ గౌడ్, పరికిరాల వాసు, రేవూరి జయపాల్ రెడ్డి,తాళ్ల కిరణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

సిరిసిల్ల మానేరు తీరాన బతుకమ్మ వేడుకలు అంబరాన్నంటిన సంబరాలు..

బతుకమ్మ ఘాట్ వద్ద భారీ ఏర్పాట్లు

తెలంగాణ పత్రిక ప్రతినిధి సిరిసిల్ల:

సిరిసిల్ల పూలను పూజించే గొప్ప సంస్కృతి, ప్రకృతిని ఆరాధించే అపురూప సంప్రదాయం తెలంగాణ సొంతం. రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, వాటి చుట్టూ పాటలు పాడుతూ, ఆటలాడుతూ జరుపుకునే బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తోంది. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో సద్దుల బతుకమ్మ సంబరాలను ప్రజలు అత్యంత వైభవంగా, ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల కోసం సిరిసిల్ల మానేరు నది బతుకమ్మ ఘాట్ వద్ద జిల్లా యంత్రాంగం, స్థానిక అధికారులు భారీ ఏర్పాట్లు చేశారు. సిరిసిల్ల మానేరు నది బతుకమ్మ ఘాట్ వద్ద మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా ప్రత్యేక వెలుగులు, తాగునీరు, పోలీసు బందోబస్తుతో పాటు అన్ని రకాల సౌకర్యాలను కల్పించారు. ప్రకృతిలో లభించే తంగేడు, గునుగు, బంతి, చామంతి తదితర పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి మహిళలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. సంప్రదాయ దుస్తులు ధరించి,




బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. చేనేతకు ప్రసిద్ధిగాంచిన సిరిసిల్లలో బతుకమ్మ వేడుకలు స్థానిక ప్రజల జీవన సంస్కృతితో పూర్తిగా ముడిపడి ఉన్నాయి. మానేరు నది బతుకమ్మ ఘాట్ వద్ద మున్సిపాలిటీ అధికారులు, ప్రజాప్రతినిధులు చేసిన భారీ ఏర్పాట్లతో వేడుకలు కన్నులపండువగా సాగాయి. మహిళలు సమూహాలుగా చేరి బతుకమ్మలను పేర్చడం, వాటి చుట్టూ వలయంగా నిలబడి పాటలు పాడటం, సంప్రదాయ ఆటలతో సందడి చేయడం పండుగకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారుల నుంచి వృద్ధ మహిళల వరకు అందరూ ఉత్సాహంగా పాల్గొని ఈ సంప్రదాయాన్ని కొనసాగించారు. పండుగ సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు ఒకచోట చేరి ఆనందాన్ని పంచుకున్నారు. సిరిసిల్ల మానేరు నది బతుకమ్మ ఘాట్ వద్ద అధికారులు చేసిన భారీ ఏర్పాట్లతో వేడుకలు విజయవంతంగా ముగిశాయని, మహిళలందరూ ఎంతో సంతోషంగా బతుకమ్మలను నిమజ్జనం చేశారని స్థానికులు తెలిపారు. పూలను పూజించే మన గొప్ప సంప్రదాయాన్ని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. ప్రకృతిని ప్రేమిస్తూ, మన సంస్కృతిని కాపాడుకుంటూ, ఐకమత్యంతో పండుగలను జరుపుకోవడం ముఖ్యం. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మ, పూల పండుగ మన సంస్కృతికి ప్రతిబింబం, తెలంగాణ ఆడపడుచుల ఆనందం అందరికీ గర్వకారణం. సిరిసిల్ల మానేరు నది బతుకమ్మ ఘాట్ వద్ద ఘనంగా జరిగిన సంబరాలతో సిరిసిల్ల ప్రాంతంలో సంస్కృతి మరింత శోభాయమానంగా భాసిల్లింది.

పాపన్నపేట మండల వ్యాప్తంగా ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు..


-అంబరాన్నంటిన సద్దుల బతుకమ్మ సంబరాలు
-ఆడబిడ్డల ఆత్మీయ కలయిక.. పాపన్నపేట మండలంలో సద్దుల పండుగ
-రంగు రంగుల పూల జాతర.. ముగిసిన బతుకమ్మ పండుగ
-పోయిరా బతుకమ్మ.. పోయిరావమ్మ.. భక్తిశ్రద్ధలతో గౌరమ్మ నిమజ్జనం

పాపన్నపేట, అక్టోబర్ 18:(తెలంగాణ పత్రిక)

పాపన్నపేట మండల వ్యాప్తంగా యూసుఫ్ పేట, కుర్తివాడ, పాపన్నపేట, కొత్తపల్లి తదితర గ్రామాల్లో ఆదివారం సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మహిళలు ఉదయం నుంచి గునుక పువ్వు, తంగేడు పువ్వు, రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చారు. అనంతరం గ్రామపంచాయతీ వద్ద,ప్రధాన కూడళ్లలో బతుకమ్మలు పెట్టి చుట్టూ తిరుగుతూ పాట పాడుతూ.. చప్పట్లు కొడుతూ.. కోలాటాలతో బతుకమ్మలాడారు. సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. బతుకమ్మ తెలంగాణ సంస్కృతి



సాంప్రదాయానికి ప్రతీక అన్నారు. ప్రకృతిని పూజించే పూల పండుగ, అని మహిళలకు ప్రత్యేకమైనదన్నారు. తెలంగాణ వ్యాప్తంగా బతుకమ్మ సంబరాలు వైభవంగా జరుగుతున్నాయి. ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా పూలు మాత్రమే పూజించే పండుగ బతుకమ్మ పండుగ ఈ పండుగ అచ్చమైన ఆడబిడ్డల పండుగ తొమ్మిది రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా తీరొక్క బతుకమ్మలను తయారు చేసి రకరకాల నైవేద్యాలు అమ్మవారికి సమర్పిస్తారు. ఆడబిడ్డలందరూ మెట్టినింటి నుంచి పుట్టింటికి వచ్చి సంతోషంగా బతుకమ్మ పండుగ జరుపుకుంటారు. ఆనాటి కాలం నుండి తొమ్మిది రోజుల నాడు సద్దుల



బతుకమ్మ నిర్వహిస్తున్నామన్నారు. తొమ్మిది రోజులపాటు చిన్న పెద్ద అంతా కలిసి గ్రామ కూడలిలో బతుకమ్మలను ఆడిన గ్రామస్తులు తొమ్మిదవ రోజున పెద్ద బతుకమ్మలను చెరువు వద్ద ఒకే దగ్గర పెట్టి బతుకమ్మకు పూజ చేసి. స్థానిక చెరువులో నిమజ్జనం చేసి వెంట తెచ్చుకున్న ప్రసాదాన్ని మీతో పంచుకొని సద్దుల బతుకమ్మకు పోయి రావమ్మ బతుకమ్మ మళ్లీ రావమ్మా బతుకమ్మ అని పలికామన్నారు. స్థానిక చెరువు వద్ద గ్రామపంచాయతీ సిబ్బంది, విద్యుత్ దీపాలతో అలంకరించారు. నిమజ్జనం చేసే చెరువు వద్ద ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ఏర్పాట్లు చేశారు.

సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న కౌన్సిలర్ కొండ అరుణ



జగిత్యాల, అక్టోబర్ 18 (తెలంగాణ పత్రిక):



జగిత్యాల పట్టణంలోని 48 వార్డులో స్థానిక కౌన్సిలర్ కొండా అరుణలక్ష్మణ్ సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొని డాన్సులు నృత్యాలతో సందడి చేశారు. పట్టణంలోని ఆడపడుచులతో కలసి తోటి మహిళలతో సందడి చేసి ఆడి పాడారు. తోటి ఆడపడుచులతో అమ్మవారి పసుపు కుంకుమలతో అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు. భక్తిశ్రద్ధలతో బతుకమ్మను సాగనంపి నిమజ్జనం చేశారు. సత్తు స్వీట్ ప్రసాదాన్ని ఒకరికొకరు స్వీకరించారు.

రికార్డుల్లో తప్పు.. బాధితుడికి శిక్షలా?



-22-ఏ సమస్యకు శాశ్వత పరిష్కారం ఎప్పుడు?
-పారదర్శక పరిశీలనతోనే ప్రజలకు భరోసా..
అధికారుల జవాబుదారీతనం కీలకం
-ప్రత్యేక కథనం -- 3

తెలంగాణ పత్రిక ప్రతినిధి, కుత్బుల్లాపూర్, అక్టోబర్ 18:

చేతిలో పట్టా ఉంది.. కొనుగోలు పత్రాలు ఉన్నాయి.. అయినా రిజిస్ట్రేషన్‌కు అడ్డంకి ఎదురైతే సామాన్యుడు ఎవరిని ఆశ్రయించాలి? 22-ఏ నిషేధిత భూముల సమస్యలో ఇప్పుడు ఇదే కీలక ప్రశ్న. ప్రభుత్వ భూములను కాపాడటం ఎంత ముఖ్యమో, చట్టబద్ధమైన ప్రైవేటు ఆస్తుల యజమానుల హక్కులను పరిరక్షించడం కూడా అంతే ముఖ్యం.

బాధితులు ఏం చేయాలి?

తమ ఆస్తి 22-ఏ జాబితాలో ఉందని గుర్తించిన యజమానులు ముందుగా సంబంధిత రిజిస్ట్రేషన్, రెవెన్యూ కార్యాలయాల్లో నిషేధానికి గల కారణాన్ని తెలుసుకోవాలి. పట్టా, రిజిస్ట్రేషన్ పత్రాలు, లింక్ డాక్యుమెంట్లు, లేఅవుట్ లేదా భవన నిర్మాణ అనుమతులు వంటి అవసరమైన ఆధారాలను సమకూర్చుకోవాలి.ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హత ఉంటే సంబంధిత అధికారికి దరఖాస్తు చేసి రసీదు పొందాలి. పరిష్కారం ఆలస్యమైతే ఉన్నతాధికారులను సంప్రదించాలి. సంక్లిష్టమైన వివాదాల్లో న్యాయ నిపుణుడి సలహా తీసుకోవడం మంచిది.

తప్పులకు బాధ్యత ఎవరిది?

సర్వే నంబరులో కొంత భూమిపై మాత్రమే అభ్యంతరం ఉన్నప్పుడు, అదే నంబరులోని మొత్తం భూమిని ప్రభావితం చేసే పరిస్థితులు ఉన్నాయా అనే అంశాన్ని అధికారులు పరిశీలించాలి. ప్రతి ఆస్తి యాజమాన్య చరిత్రను, ప్రభుత్వ ఉత్తర్వులను, భూమి విస్తీర్ణాన్ని విడివిడిగా నిర్ధారించాలి. నిషేధిత జాబితాలో ఆస్తిని చేర్చడానికి, తొలగించడానికి ఆధారాలు రికార్డుల్లో ఉండాలి. దరఖాస్తుల పరిష్కారానికి గడువులు, తిరస్కరణకు లిఖితపూర్వక కారణాలు, అవసరమైన చోట అప్పీల్ అవకాశం ఉండాలి. జిల్లా వారీగా పెండింగ్, పరిష్కారమైన దరఖాస్తుల వివరాలను వెల్లడిస్తే ప్రభుత్వ చర్యలపై స్పష్టత వస్తుంది.

ప్రజలకు కావాల్సింది న్యాయం

గతంలో తప్పులు జరిగితే సరిచేయాలి. ప్రస్తుతం రికార్డుల్లో లోపాలు ఉంటే వాటిని తొలగించాలి. ప్రభుత్వ భూములపై అక్రమ లావాదేవీలను అడ్డుకుంటూనే, చట్టబద్ధమైన ఆస్తుల యజమానులు అనవసర ఇబ్బందులు ఎదుర్కోకుండా చూడాలి. 22-ఏ సమస్య పరిష్కారం రాజకీయ ఆరోపణలకే పరిమితం కాకూడదు. ప్రభుత్వ హామీలు క్షేత్రస్థాయిలో ఫలితాలివ్వాలి. అర్హులైన వారికి సకాలంలో రిజిస్ట్రేషన్ అవకాశం కల్పించి, నిజంగా ప్రభుత్వానికి చెందిన భూములను కాపాడగలిగినప్పుడే ఈ సమస్యకు సమర్థవంతమైన పరిష్కారం లభిస్తుంది. ఆస్తి కోసం జీవితకాలం కష్టపడిన సామాన్యుడికి తన హక్కును వినియోగించుకునే అవకాశం కల్పించడం ప్రభుత్వ బాధ్యత కాదా? 22-ఏ చిక్కుముడి నుంచి ప్రజలకు పూర్తి విముక్తి కలిగే రోజు ఎప్పుడన్నదే ఇప్పుడు ఎదురుచూడాల్సిన ప్రశ్న.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బలం

ఇప్పలగూడెంలో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు


మన ఊరు -- మన బతుకమ్మ -- మన సంస్కృతి కార్యక్రమంలో భాగంగా వేడుకలు



తెలంగాణ పత్రిక కేతేపల్లి, అక్టోబరు 18:

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను కేతేపల్లి మండలం ఇప్పలగూడెం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. మన ఊరు -- మన బతుకమ్మ -- మన సంస్కృతి కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈ వేడుకలు గ్రామంలో పండుగ వాతావరణాన్ని నింపాయి. పూల పరిమళాల మధ్య ఆడపడుచులు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని ఆటపాటలతో సందడి చేశారు. వివిధ రకాల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మల చుట్టూ చేరి సంప్రదాయ పాటలు పాడుతూ మహిళలు వేడుకల్లో పాల్గొన్నారు. గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే బతుకమ్మ పండుగ మహిళల్లో ఐక్యతను పెంపొందించడంతోపాటు తరతరాలుగా వస్తున్న తెలంగాణ వారసత్వాన్ని భావితరాలకు పరిచయం చేస్తుందని గ్రామస్థులు పేర్కొన్నారు. పూలన్నీ ఒక్కచోట చేరితే బతుకమ్మ అందం పెరిగినట్లే.. గ్రామంలోని ఆడపడుచులందరూ ఒక్కటై పండుగ జరుపుకోవడం గ్రామ ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. సద్దుల బతుకమ్మ పండుగ ప్రతి ఇంటా ఆనందాన్ని నింపాలని, గ్రామ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.తెలంగాణ ఆత్మగౌరవా నికి, ఆడపడుచుల ఆత్మీయతకు ప్రతిరూపమైన బతుకమ్మ సంబరాలు ఇప్పలగూడెం గ్రామంలో సంప్రదాయాల సందడిని చాటిచెప్పాయి. మన తెలంగాణ సంస్కృతికి బతుకమ్మ ప్రతీక కాగా.. గ్రామ ఐక్యతకు సద్దుల బతుకమ్మ నిదర్శనంగా నిలుస్తుందని గ్రామస్థులు తెలిపారు.

మల్లెలమడుగులో సద్దుల బతుకమ్మ వేడుకల్లో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



అక్టోబర్ 18 అశ్వాపురం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

అశ్వాపురం మండలంలోని మల్లెలమడుగు గ్రామంలో నిర్వహించిన సద్దుల బతుకమ్మ సంబరాలకు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామంలో మహిళలు, చిన్నారులు ఎంతో భక్తి శ్రద్ధలతో పేర్చిన బతుకమ్మలతో ఆయన కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి, పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. తొమ్మిది రోజుల పాటు తెలంగాణ ఆడపడుచులు జరుపుకునే ఈ పండుగ రాష్ట్ర గొప్పతనాన్ని ప్రపంచానికి చాటుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం బతుకమ్మ పండుగను రాష్ట్ర పండుగగా అధికారికంగా నిర్వహిస్తూ ఆడపడుచులకు గౌరవం ఇస్తుందన్నారు. గ్రామంలో ఇంత ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్పంచులు ఉప సర్పంచ్ మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కేసీఆర్-కేటీఆర్ పాలనలో కలకలలాడిన మాగాణులు...

నేడు అడుగంటిపోతున్న జలాశయాలు, తల్లడిల్లుతున్న అన్నదాతలు..







తెలంగాణ పత్రిక విశ్లేషణాత్మకమైన స్పెషల్ స్టోరీ

రాష్ట్రవ్యాప్తంగా అడుగంటిన జలాలు తీవ్ర ఇబ్బందుల్లో అన్నదాతలు

కేసీఆర్ మరియు కేటీఆర్ పాలనలో తెలంగాణ నేల పచ్చటి తోరణంలా విరబూసి, గోదావరి కృష్ణా జలాలతో కళకళలాడేది. కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి వంటి సాగునీటి ప్రాజెక్టులతో, సమయానుకూల విద్యుత్ సరఫరాతో పంట కాలువలు విరామం లేకుండా ప్రవహించి ఒకప్పుడు సిరులు పండించాయి. కానీ నేడు అదే తెలంగాణ నేలలో సాగు నీళ్లు ఇంకిపోయి, పచ్చని పొలాలు నెర్రెలు బారిన మట్టి దిబ్బలుగా మారుతున్నాయి. ఊరూవాడా కష్టపడి పండించిన పైరు కళ్లముందే ఎండిపోతుంటే అన్నదాతలు పడుతున్న వేదన వర్ణనాతీతం. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో నేడు నెలకొన్న సాగునీటి కొరత, పడిపోతున్న భూగర్భ జలాలు, విద్యుత్ సరఫరాలో ఏర్పడుతున్న అంతరాయాలు కేవలం ఒక ప్రాంతానికి పరిమితం కాలేదు. ఇది సమస్త తెలంగాణ రైతాంగం ఎదుర్కొంటున్న అతి పెద్ద గడ్డుకాలం. ఒకప్పుడు పచ్చని పంటలతో అలరారిన మాగాణులు నేడు ఎండమావులను తలపిస్తుండటంతో పల్లెల్లో నిరాశ నిస్పృహలు అలుముకున్నాయి. వ్యవసాయం అంటే కేవలం విత్తనాలు వేసి పంట కోయడం మాత్రమే కాదు, అది కోట్ల మంది కుటుంబాల జీవనాధారం. కానీ నేడు ఆ జీవనాధారమే ప్రశ్నార్థకంగా మారింది. వానాకాలం, యాసంగి సీజన్లలో పెట్టుబడి కోసం బ్యాంకుల చుట్టూ తిరగడం, ప్రైవేటు వడ్డీ వ్యాపారుల వద్ద అధిక వడ్డీలకు అప్పులు తేవడం రైతన్నకు పరిపాటిగా మారింది. అలా తెచ్చిన ప్రతి రూపాయిని పొలంలో పెట్టి, కంటికి రెప్పలా కాపాడుకున్న పైరు ఆఖరి దశకు వచ్చేసరికి నీరందక మాడిపోతోంది. గతంలో పంపుసెట్లు నిరంతరం నడిచి చెరువులు కుంటలు జలకళతో ఉండేవి. కానీ నేడు బోర్లు నమ్ముకున్న రైతులకు భూగర్భ జలాలు అడుగంటిపోవడం తీవ్రమైన దెబ్బ కొట్టింది. కాలిబాటలు పట్టిన నేలను తలపిస్తున్న పొలాలను చూసి, తాము చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక రైతులు బిత్తరపోయి చూస్తున్నారు. సాగునీటి రంగానికి సంబంధించి సమర్థవంతమైన నిర్వహణ లేకపోవడం వల్లనే ఈ సంక్షోభం తలెత్తిందన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. ప్రాజెక్టుల వద్ద అందుబాటులో ఉన్న పంపులను సమయానికి వినియోగించకపోవడం, నీటి పంపిణీలో సరైన ప్రణాళికలు లేకపోవడం ప్రధాన సమస్యగా మారుతోంది. కాలువల పూడికతీత పనులు చేపట్టకపోవడం వల్ల ప్రాజెక్టుల నీరు చివరి భూములకు చేరడం లేదు. మొదటి భాగంలో ఉన్న కొద్దిమంది పొలాలు తడిచినా, కాలువ కింద ఉన్న ఆయకట్టు చివరి భాగంలో ఉన్న వేలాది ఎకరాల పంట ఎండిపోతున్న దృశ్యాలు హృదయవిదారకంగా ఉంటున్నాయి. నీరు వస్తుందన్న నమ్మకంతో బోర్లు వేయించి, ప్రైవేటు ట్యాంకర్లతో నీటిని తోడి పోసినా ఆశించిన ఫలితం దక్కక రైతులు మరింత ఆర్థిక భారాన్ని మోయాల్సి వస్తోంది. పంట పొలాలు ఇలా ఎండిపోవడం వల్ల పల్లె ప్రాంతాల ఆర్థిక చక్రం పూర్తిగా స్తంభించిపోయింది. గ్రామీణ ఉపాధి, వ్యాపారాలు, చేతివృత్తులు అన్నీ వ్యవసాయంపైనే ఆధారపడి ఉంటాయి. రైతు చేతికి డబ్బులు వస్తేనే ఆ గ్రామంలో అన్ని రంగాల వారు బతుకగలుగుతారు. కేసీఆర్ గారి హయాంలో రైతుబంధు, ఉచిత విద్యుత్ మరియు సకాలంలో సాగునీరు అందడం వల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కళకళలాడేది. కానీ ప్రస్తుతం పెట్టుబడి కూడా చేతికి రాకపోవడంతో రైతులు తీవ్ర నష్టాల్లో కూరుకుపోయారు. పాత అప్పులు తీరకపోగా, కొత్త అప్పుల కోసం బ్యాంకుల వారు, వడ్డీ వ్యాపారులు ఇంటి చుట్టూ తిరుగుతుండటంతో రైతులు తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. కనీసం పశువులకు కూడా మేత దొరకని పరిస్థితి ఏర్పడటంతో, ఎండిపోయిన చేలను అలాగే వదిలేయాల్సిన దుస్థితి నెలకొంది. పిల్లల చదువులు, ఇళ్ల ఖర్చులు, కుటుంబ పోషణ భారమై రాబోయే తరాలు వ్యవసాయం వైపు రావడానికి భయపడే ప్రమాదం ముంచుకొస్తోంది. ఈ పరిస్థితులు రోజురోజుకూ తీవ్రరూపం దాల్చడంతో రాష్ట్రవ్యాప్తంగా రైతాంగం ఆగ్రహం కట్టలు తెంచుకుంటోంది. స్థానిక విద్యుత్ ఉపకేంద్రాలు, తహసీల్దార్ కార్యాలయాలు, నీటిపారుదల శాఖ అధికారియోం కార్యాలయాల ముందు రైతులు పెద్ద ఎత్తున ధర్నాలు, ఆందోళనలు నిర్వహిస్తున్నారు. విద్యుత్ కోతల వల్లనే తమ మోటార్లు పనిచేయక పంటలు మాడిపోయాయని నిలదీస్తున్నారు. రైతు సంఘాలు, నాయకులు, ప్రతినిధులు సైతం క్షేత్రస్థాయికి చేరుకుని ఎండిపోయిన పొలాలను పరిశీలిస్తూ అన్నదాతల ఆవేదనలో భాగస్వాములవుతున్నారు. రాత్రింబవళ్లు పొలం గట్లపైనే కాపలాగా ఉంటున్న రైతులు, తమ బతుకులను ఆదుకోవాలని గట్టిగా కోరుతున్నారు. కేవలం మాటల ద్వారా లేదా ఆరోపణల ద్వారా ఈ సంక్షోభం నుంచి బయటపడటం సాధ్యం కాదు. పాలకులు తక్షణమే మేల్కొని రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సమగ్ర సర్వే జరపాలి. ఎండిపోయిన ప్రతి ఎకరా పంట నష్టాన్ని అంచనా వేసి, బాధితులకు తక్షణమే ఎకరాకు తగిన నష్టపరిహారాన్ని ప్రకటించాలి. సాగునీటి కాలువలను, ఎత్తిపోతల పంపులను యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించి, చివరి ఆయకట్టు రైతులకు కూడా సాగునీరు అందేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి. వ్యవసాయ రంగానికి ఎలాంటి అంతరాయాలు లేని నాణ్యమైన నిరంతర విద్యుత్‌ను అందించాల్సిన బాధ్యత పూర్తిగా ప్రభుత్వంపై ఉంది. అన్నదాత కడుపు మండి, రైతన్న కంటి నుంచి వచ్చే కన్నీరు సమాజం మొత్తానికి హెచ్చరిక లాంటిది. తెలంగాణకు వెన్నెముకగా ఉన్న వ్యవసాయ రంగాన్ని, రైతాంగాన్ని సకాలంలో ఆదుకోకపోతే రాబోయే రోజుల్లో ఆహార భద్రతకు తీవ్రమైన ముప్పు వాటిల్లుతుంది. ఈ సంక్షోభం మరింత ఉధృతమై పెద్ద ఎత్తున నిరసనలు రాకముందే, పాలకులు స్పందించి ఎండిపోతున్న ప్రతి తెలంగాణ పొలానికి ప్రాణం పోసేలా తక్షణ చర్యలు తీసుకోవాలి...

ఓదెల మండలం కొమిరలో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

-అంబరాన్నంటిన పూల పండుగ వేడుకలు..

ఆటపాటలతో సందడిగా గ్రామం

ఓదెల తెలంగాణ పత్రిక అక్టోబర్ 18





ఓదెల మండలం కొమిర గ్రామంలో సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలు, యువతులు భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా జరుపుకున్నారు. రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ దుస్తుల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బతుకమ్మల చుట్టూ చేరి సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటపాటలతో సందడి చేశారు. దీంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొని సంబరాలు అంబరాన్నంటాయి. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ప్రేమకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను గ్రామస్థులు ఐకమత్యంతో జరుపుకోవడం విశేషం. సంప్రదాయాలు, సంస్కృతిని భావితరాలకు అందించడంలో ఇలాంటి వేడుకలు కీలక పాత్ర పోషిస్తాయని సర్పంచ్ గోలి లింగారెడ్డి పేర్కొన్నారు. ఎలాంటి అసౌకర్యం కలవకుండా అన్ని ఏర్పాట్లు నిర్వహించిన గ్రామ సర్పంచి గోలి లింగారెడ్డి ఉప సర్పంచ్ మూల సంపత్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి రామగిరి శ్రీకాంత్ మరియు పాలకవర్గ సభ్యులు

బతుకమ్మ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవ ప్రతీక

- తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలి

- కుర్తివాడలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి

పాపన్నపేట, అక్టోబర్ 18: (తెలంగాణ పత్రిక)





బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలుస్తుందని మాజీ ఎమ్మెల్యే ఎం. పద్మా దేవేందర్‌రెడ్డి అన్నారు. పాపన్నపేట మండలం కుర్తివాడ గ్రామంలో నిర్వహించిన సద్దుల బతుకమ్మ సంబరాల్లో ఆమె పాల్గొని మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిపాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పూలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధించే బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల జీవన విధానంలో అంతర్భాగమని పేర్కొన్నారు. తరతరాలుగా వస్తున్న సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడంతోపాటు వాటి గొప్పతనాన్ని భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. బతుకమ్మ పండుగ మహిళల మధ్య ఐక్యతను, ఆప్యాయతను పెంపొందిస్తుందని తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలను ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. కుర్తివాడలో మహిళలు తీరొక్క రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి సంప్రదాయ పాటలు పాడుతూ సంబరాలు నిర్వహించారు. పద్మా దేవేందర్‌రెడ్డి మహిళలతో కలిసి బతుకమ్మ ఆడటంతో వేడుకల్లో ఉత్సాహం నెలకొంది. అదేవిధంగా గ్రామంలో ప్రతిష్టించిన దుర్గామాతను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు, స్థానికులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.